Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 79, పేజీలు - 12
ఆదివారం, జూన్ 4, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కాంగ్రెస్‌లో దడ పుట్టిస్తున్న
# స్థానిక నాయకులు

- అతర్గత పోరుతో పార్టీ మనుగడకే ప్రమాధం
- ఒక్క అడుగు ముందుకు పడితే పది అడుగులు వెనక్కు
- సీనియర్లు జూనియర్ల మధ్య కలహాలతో ప్రజల్లో నమ్మకం కోల్పోతున్న రాష్ట్ర కాంగ్రెస్.
- యువతకు పాధాన్యమిస్తామన్నను ఆడుగు ఆ దిశగా పడడం లేదు.
- సీనియర్లకు లొంగిపోయిన కాంగ్రెస్ అధిష్టానం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కలహాలు, అలకలకు మారుపేరు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినను ఆ ఘనతను ప్రజల్లో ప్రచారం చేసుకో లేక దాదాపు పది సంవత్సరాల పాటు అధికారానికి దూరమై నిస్తేజంగా మారింది. ఆయితే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అద్యక్షునిగా రెవంత్ రెడ్డి నియామకంతో పార్టీ క్యాడర్ లో కొత్త ఉత్సహం ఉరకలేసింది. కాని పార్టీ సీనియర్లకు ఇది రుచించడం ఇష్టంలేక అడ్డమైన అడ్డంకులను సృష్టిస్తు ప్రజల్లో పార్టీ మనుగడకే ప్రమాధాలను సృష్టించడం గమనార్హం. రాష్ట్రంలో పార్టీ ఒక్క అడుగు ముందుకేస్తే పది అడుగులు వెనకకు పడుచున్నాయనడంలో ఏమాత్రం అనుమానం లేదు.ఇప్పటికే రాష్ర్ష కాంగ్రెస్ లో సీనియర్లు జూనియర్ల మద్య ప్రచ్చన్న యుద్దం జరుగుచుడగా రెండు గ్రూపులుగా విడిపోయి అంతర్గత పోరుతో సతమతున్న పరిస్థితులు దాపురించాయి. ఇదిలా ఉండగా పూర్తి స్థాయిలో పార్టీని సంస్థాగతంగా ప్రక్షాలన చేసే దశలో భాగంగా యువ నాయకులను ప్రోత్సహిస్తామని ఆధిష్టానం చెప్పుచున్నను ఆ దిశగా అడుగులు పడడం లేదనేది పలు రాష్టాలలో జరిగిన పరిస్థితులను బట్టి సృష్టమవుచుంది. యువకులకు ప్రాధాన్యత వంటి అంశాలను తెరపైకి తెచ్చి తీర ఎన్నికల్లో గెలిచిన పిదప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చే సమయంలో మాత్రం సీనియర్లకే ప్రాధాన్యం ఇస్తోందనే తీవ్ర విమర్శలను మూట కట్టుకుంటుంది. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంలో ఆ పార్టీ అధ్యక్షుడు డి.కె శివకుమార్ కీలక పాత్ర పోషించారు. దీంతో సీఎం పదవి వస్తుందని ఆశించి రెండు మూడు రోజుల పాటు పట్టుబట్టినా కాంగ్రెస్ అధిష్టానం సీనియర్ సిద్ధరామయ్యకే ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది. అలాగే రాజస్థాన్ లో కూడా యువ నాయకుడు సచిన్ పైలెట్ ను కాదని అశోక్ గెహ్లాట్ కు సీఎం పదవి ఇచ్చారు. అయితే యువ నాయకుడు సచిన్ పైలెట్ కు సీఎం పదవి ఇస్తే

మిగతా 8లో

## నోట మాట రావడం లేదు
### - ప్రమాదం తీవ్రంగా కలచివేసింది

- ఒడిశా ప్రమాద ఘటన బాధ్యులపై కఠిన చర్యలు
- బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామన్న ప్రధాని
- ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ వైద్యం అందిస్తామని వెల్లడి
- ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యల్లో పాల్గొన్న వారికి మోదీ థ్యాంక్స్

మిగతా 8లో



# ముగిసిన సీబీఐ విచారణ

- వివేకా హత్య కేసులో సీబీఐ విచారణ ఎదుర్కొంటున్న అవినాశ్ రెడ్డి
- ఇటీవల ముందస్తు బెయిల్ ఇచ్చిన తెలంగాణ హైకోర్టు
- ప్రతి శనివారం సీబీఐ విచారణకు హాజరు కావాలని అవినాశ్ కు ఆదేశాలు
- 10.30 నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు కొనసాగిన విచారణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి శనివారం మరోసారి సీబీఐ విచారణకు హాజరయ్యారు. శనివారం ఉదయం 9.40 నిమిషాలకు తన న్యాయవాదులతో కలిసి అవినాష్ రెడ్డి సీబీఐ కార్యాలయానికి చేరుకున్నారు. 10.30 గంటల సమయంలో సీబీఐ అధికారులు కార్యాలయానికి వచ్చి విచారణ ప్రారంభించారు. దాదాపు 7 గంటలపాటు అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు విచారించారు. జూన్ 30వ తేదీ వరకు ప్రతి శనివారం సీబీఐ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలన్న హైకోర్టు ఆదేశాల మేరకు వైఎస్ అవినాష్ రెడ్డి ఇవాళ విచారణకు హాజరయ్యారు. వైఎస్ వివేకా హత్యకు సంబంధించి ఈ సందర్భంగా పలు ప్రశ్నలు సంధించి వాంగ్మూలం నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది. హత్య జరిగిన రోజు అర్ధరాత్రి

మిగతా 8లో

# పొత్తు కుదురుతుందా.?
### - అమిత్ షా, జేపీ నడ్డాతో ముగిసిన చంద్రబాబు భేటీ

**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు శనివారం ఢిల్లీకి వెళ్లారు. రెండు రోజులపాటు ఏపీ మాజీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన కొనసాగనుందని తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్న చంద్రబాబు.. సాయంత్రం కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాసానికి చేరుకున్నారు. అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో చంద్రబాబు భేటీ అయ్యారు. రాత్రి 8 గంటల సమయంలో మొదలైన ఈ సమావేశం దాదాపు 40 నిమిషాలపాటు కొనసాగింది. ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై బీజేపీ పెద్దలతో చంద్రబాబు చర్చించారు.ఏపీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు కావడంతో పొత్తుల విషయంపై చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలతో భేటీ అయ్యారని ఏపీలో చర్చ జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికలు కూడా వచ్చే ఉండటంతో ఎన్డీఏలోకి కొత్త పార్టీలను ఆహ్వానించడంతో పాటు పాత మిత్రులను తమతో కలిసిరావాలని ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా భావిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు ఏపీ సీఎం వైఎస్ జగన్ పలుమార్లు ఢిల్లీ

మిగతా 8లో



## అవసరమైతే ఎయిర్‌లిఫ్ట్ చేయండి
- ఒడిశా రైలు ప్రమాదంపై సీఎం జగన్ ఆదేశాలు

మిగతా 8లో



# మూడో కూటమికి చాన్స్ లేదు
### - జాతీయ రాజకీయాలపై బీఆర్ఎస్ ఆశలు వదిలేసినట్లేనా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** "దేశంలో మూడో.. నాలుగో ఫ్రంట్‌కు ఉనికి లేదు" అని భారత రాష్ట్ర సమితి తేల్చేసింది. బీజేపీకి ప్రత్యామ్నాయం ఉండాల్సిందేనని ఫెడరల్ ఫ్రంట్ కోసం ప్రయత్నించి నేరుగా జాతీయ పార్టీపెట్టిన కేసీఆర్ మూడో కూటమికి చాన్స్ లేదని ప్రకటించడం ఆశ్చర్యకరమే. జూన్12 వ తేదీన పట్నాలో విపక్షాల సమావేశం జరుగుతోంది. గతంలో కేసీఆర్ కలిసిన కేసీఆర్‌ను కలిసిన వాళ్లంతా హాజరవుతున్నారు. కానీ కేసీఆర్ మాత్రం వెళ్లడం లేదు. వచ్చే ఎన్నికలకు ముందు ఇది అత్యంత కీలకమైన సమావేశంగా విపక్ష కూటమి ఐక్యతను తెలిపే సమావేశం గా చెబుతున్నా కేసీఆర్ మాత్రం సైలెంట్ గా ఉండిపోవాలని నిర్ణయించుకున్నారు. దానికి కారణంగా మూడో కూటమికి ఉనికి లేదనే కారణం చెబుతున్నారు.

**- బీఆర్ఎస్ కూడా బీజేపీకి ప్రత్యామ్నాయం కాదా.?**

వచ్చే ఎన్నికల్లో ఢిల్లీ పీఠం ఎక్కబోతున్నామని కేసీఆర్ చాలా సార్లు ధీమాగా చెప్పారు. భారతీయ జనతా పార్టీని ముఖ్యంగా

మిగతా 8లో



# తెగిపడిన కాళ్లూ.. చేతులు
### - ఘటనా స్థలిలో భీతావాహ పరిస్థితి

- ఒడిశాలో ఒకదానికొకటి ఢీకొట్టి మూడు రైళ్లు
- ప్రమాదంలో 288 మంది మృతి, మరో 56 మంది పరిస్థితి విషమం
- బాధితుల ఆర్తనాదాలతో దద్దరిల్లిన ఘటనా స్థలి



**భుబనేశ్వర్ (ప్రశ్న న్యూస్)** కోరమాండల్, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, ఒక గూడ్సు ఢీకొట్టిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ ప్రమాదంలో 900 మందికిపైగా

మిగతా 8లో

# సంపద వెతికి అమ్ముకోవడమే పని
### - కేసీఆర్ పై షర్మిల ఫైర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పదేండ్లలో సీఎం కేసీఆర్ సాధించింది అప్పులు, ఆత్మహత్యలు, కమీషన్లేనని వైఎస్ఆర్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. కేసీఆర్ ప్రసంగమంతా అబద్ధాలమయం, అరచేతిలో వైకుంఠమని విమర్శించారు. రాష్ట్రాన్ని చూసి దేశం నివ్వెరపోతుందో లేదో తెలియదు కానీ కేసీఆర్ కమీషన్లు, కబ్జాలు, దందాలు చూసి దేశమే నవ్వుకుంటుందని చెప్పారు. రెండు సార్లు ప్రజలకు ఇచ్చిన హామీలను కేసీఆర్ నిలబెట్టుకోలేదన్నారు. సోషల్ మీడియాలో

మిగతా 8లో



# దేశమంతా తెలంగాణ అభివృద్ధిపై చర్చ
### - రైతు దినోత్సవంలో కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సీఎం చంద్రశేఖర్ రావు కృషితో తెలంగాణలో వ్యవసాయం పండగలా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. వ్యవసాయం అంటే దండగ అన్న దగ్గరి నుంచి వ్యవసాయం అంటే పండగ అన్న దగ్గరకు సీఎం చంద్రశేఖర్ రావు కృషి చేసారని కవిత పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా తెలంగాణలో రైతుల అభివృద్ధిపై చర్చ జరుగుతోందని తెలిపారు. గతంలో రైతులంటే చిన్నచూపు ఉండేదని, కానీ ఇప్పుడు రైతులు గల్లా ఎగరేసుకునే పరిస్థితికి సీఎం చంద్రశేఖర్ రావు తీసుకొచ్చారని చెప్పారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివనగర్ మండలం పద్మాజీవాడలో జరిగిన రైతు దినోత్సవ కార్యక్రమంలో కవిత పాల్గొని మాట్లాడారు.

**- సీఎం కేసీఆర్ కృషితో తెలంగాణలో వ్యవసాయం పండుగ**

రైతులు అప్పులు లేకుండా ఎప్పటికీ చేతిలో డబ్బు ఉండేలా, ఎవరినీ చేయిచాచి అడగవద్దన్న లక్ష్యం కోసం సీఎం చంద్రశేఖర్ రావు

మిగతా 8లో



# తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో రైతు దినోత్సవం



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మండలంలోని 6 రైతు వేదికలలో సూరయ్యపల్లి, ఎక్లాస్పూర్, పుట్టపాక, నాగారం, నాగేపల్లి, గుంజపడుగు రైతు వేదికలలో రైతు దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారులతో కలిసి ఎద్దుల బండి పై, ట్రాక్టర్ల ద్వారా సంగీత వాయిద్యాలతో ఊరేగింపుగా రైతు వేదికకు చేరుకోవడం జరిగింది. తర్వాత ఫ్లెక్సీ ఫోటో ఎగ్జిబిషన్ ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం జాతీయ గీతాలాపనతో ప్రారంభించడం జరిగింది. తర్వాత రాష్ట్ర వ్యవసాయ కరపత్రాన్ని తెలంగాణ రాకముందు తెలంగాణ వచ్చిన తర్వాత వ్యవసాయ విద్యుత్తు సాగునీటి వివిధ శాఖలలో చెందిన అభివృద్ధిని వివరించడం జరిగింది. ఆయిల్ పామ్ పంట సాగు పంటకాల పురోగతిని వివరించడం జరిగింది. తెలంగాణ జానపద పాటలు పాడి వినిపించడం జరిగింది. ప్రతి రైతు వేదికలో క్లస్టర్ ప్రగతి నివేదికలు చదివి వినిపించడం జరిగింది. రైతు బీమా లబ్ధి పొందిన నామినీలు మాట్లాడడం జరిగింది. అతిధుల ప్రసంగాలు వినిపించడం జరిగింది. తర్వాత రైతులతో కలిసి భోజనం చేసి ఈ కార్యక్రమాన్ని ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్లాస్పూర్ రైతు వేదికలో తగరం సుమలత జెడ్పిటిసి మంథని, కుమార్ దీపక్ ఐఏఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఎంపీడీవో బి. రమేష్, ఎ ఇ ఓ మురళి సురయ్యపల్లి రైతు వేదికలో పిఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీను ,రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఆకుల కిరణ్ మండల వ్యవసాయ అధికారి పి. అనూష, ఎ ఇ ఓ మాలవిక పుట్టపాక రైతు వేదికలో ఏ డి ఏ పి మురళి, ఎ ఇ ఒ సుధీర్,సి డి పి ఒ నాగారం రైతు వేదికలో ఎంపీపీ కొండా శంకర్, ఎ సి ఎల్ బి, జెడ్పిసిఈఓ శ్రీనివాస్, ఎ ఇ ఓ స్రవంతి, గుంజపడుగు రైతు వేదికలో ఏఎంసీ చైర్మన్ అనంత రెడ్డి రైతుబంధు సమితి జిల్లా సభ్యులు ఏ గోలపు శంకర్ గౌడ్ ఎం పి ఒ,ఆరిఫ్,ఎ ఇ ఒ శివకుమార్నాగేపల్లి రైతు వేదికలో వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్, ఎ ఈ ఒ మధుకర్, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షులు, పంచాయతీ సెక్రటరీలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగింది.

## రైతు దినోత్సవం వేడుకలలో ఎంపిపి కొండ శంకర్



**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని మండలంలోని నాగారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ ప్రజా ప్రతినిధులు , వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ , జడ్పి సీఈవో శ్రీనివాస్,స్థానిక సర్పంచ్ బూడిద మల్లేష్,స్థానిక ఎంపీటీసీ మిర్యాల ప్రసాదరావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి ,పోతారం సర్పంచ్ జాగిరి స్వప్న సదానందం, ఏపిఎం పద్మ , వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు, రైతు నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా తిప్పని సంపత్ జన్మదిన వేడుకలు



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)**రామంతపూర్ డివిజన్ భారాస పార్టీ సీనియర్ నాయకులు తిప్పని సంపత్ జన్మదినం సందర్భంగా రామంతపూర్ డివిజన్ భారాస అధ్యక్షులు ముస్తాక్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కొల్తుడి సాయి, ఇఫ్తిహార్ ,రబ్బాని, సిద్ధిక్, రిజివాన్ ,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించండి

**- పురపాలక చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి.**





**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** సి సి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పురపాలక చైర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి తెలిపారు. శంషాబాద్ పురపాలక పరిధిలోని శనివారం ఎస్ డి ఎఫ్ ఫండ్ ద్వారా 22 లక్షల నిధులతో గొల్లపల్లిలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ చెన్నం అశోక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుష్మా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ , స్థానిక , వర్క్ ఇన్స్పెక్టర్ అబ్బాస్, తదితరులు. పాల్గొన్నారు.

# బోయిన్పల్లి మార్కెట్లో వ్యవసాయ పండుగ వేడుకల్లో తలసాని

- తెలంగాణ రాష్ట్రం లో రైతు కోసమే బిఆరెఎస్ పార్టీ
- నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతోనే తెలంగాణ ఆవిర్భావం
- గతంలో కరెంట్ కోతలు, నేడు 24 గంటలు కరెంటు
- ప్రపంచంలోనే అతి పెద్ద ఇరిగేషన్ లిఫ్ట్ కాళేశ్వరం ప్రాజెక్టు
- జంటనగరాల్లో కోటి యాభై లక్షల మంది సంతోషానికి కారణం రైతన్నలు
- గతంలో 65 వేల క్వింటాళ్ల ధాన్యం దిగుబడి, నేడు 3 కోట్ల
- పైచిలుకు క్వింటాళ్ల దిగుబడి
- రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత మార్కెట్ యార్డులదే
- రైతులకు రవాణా సౌకర్యం పై
- నిరంజన్ రెడ్డి తో మాట్లాడుతా
- పంటను తరలిస్తుంటే ట్రాఫిక్ అధికారులు ఫైన్ వేస్తున్నారు సార్ మా ఇబ్బందులు ట్టవా.?





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రం లో రైతు దినోత్సవం కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బోయిన్ పల్లి మార్కెట్లో ఘనంగా నిర్వహించిన పశుసంవర్ధక,మత్స్య,పాడి పరిశ్రమల అభివృద్ధి,సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్.బోయిన్ పల్లి మార్కెట్ శిక్షణ కేంద్రం లో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవం సభలో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఈ రోజు రైతు దినోత్సవం సందర్భంగా రైతులసాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు.వారి ఇబ్బందులు స్వయంగా తెలుసుకున్న మంత్రి.గుమ్మడిదల మండలం మున్నూపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ అనీష్ 1996 లో కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేసి తల్లిదండ్రుల కోరిక మేరకు వ్యవసాయ వృత్తిని ఎంచుకున్నారు.

అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరెంట్,సాగునీరు లేక చాలా ఇబ్బందులు పడ్డ విషయాన్ని గుర్తు చేశారు, నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత ఇరవై నాలుగు గంటలు విద్యుత్, సాగునీరు తో పాటు పంటలు బాగా పండిస్తున్నాం అని మహ్మద్ అనీష్పేర్కొన్నారు.ఇదంతా కేవలంసిఎం కేసిఆర్ చలువే అన్నారు.తాను పండించే కాయగూరలు(పందిరీ కూరగాయలు, నేలపైకాకుండా పందిరి వేస్తూ కూరగాయలు పండిస్తాం) బీరకాయలు, కాకరకాయలు, దొండకాయ,ఆనపకాయ వీటినిసేంద్రియ పద్ధతుల్లో పండిస్తు అధిక దిగుబడులతో లాభం పోందుతున్నాం.మంత్రి మాట్లాడుతూ 2014 సంవత్సరానికి ముందు రైతులు అనేక సమస్యలతో బాధపడేవారని, పంటలు సరిగ్గా పండక, గిట్టుబాటు ధరలు లభించేది కాదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కేసిఆర్ వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత సిఎం కేసిఆర్ దే.అలాగే రైతన్న సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో అనేక రైతు కారిక్రమాలు చేపట్టడం జరిగింది.ముఖ్యంగా వ్యవసాయానికి కావాల్సింది విద్యుత్,24 గంటలు కరెంటు సరఫరా, నూతన ప్రాజెక్టులను నిర్మించి సాగునీరు కొరత లేకుండా చర్యలు తీసుకోవడంతో ఫలితాలు అద్భుతంగా ఉన్నాయన్నారు.రైతన్న బాధలు వర్ణనాతీతం అని గమనించిన సిఎం కేసిఆర్ పంట పెట్టుబడులు కోసం పది వేల ఆర్ధిక సహాయం అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.తెలంగాణలో ఉన్న ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో దేశంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టు ను నిర్మించడం జరిగిందన్నారు.

స్వయం పాలన వచ్చిన తర్వాత సాగు, త్రాగునీరు సమస్యలను తీరాయి.ఉమ్మడిరాష్ట్రం లో కృష్ణ, గోదావరి జలాల వృధాగా సముద్రంలో కలుస్తున్న గత పాలకులు పట్టించుకోలేదన్నారు.వృధాగాసముద్రం లో కలుస్తున్న నీళ్లనుసద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో నూతన ప్రాజెక్టుల నిర్మాణం చేయడం జరిగిందన్నారు.అదిగాక ఉచిత విద్యుత్ పథకం ద్వారా ఏటా ప్రభుత్వానికి 12 వేల కోట్ల రూపాయలు భారం పడుతుంది.పంట పెట్టుబడి సాయం కోసం 15 వేల కోట్ల రూపాయలను ఖర్చు అవుతుంది.ఉమ్మడి రాష్ట్రం లోవిద్యుత్ ఎప్పుడూ వస్తుందో, ఎప్పుడూ పోతుందో తెలియని పరిస్థితుల్లో రైతన్నలు ఉండేవారన్నారు.రైతులకు తీవ్రంగా నష్టం కల్గించే నకిలీ విత్తనాలను అరికట్టడానికి పీడీ యాక్ట్ ను తీసువచ్చినట్లు, సర్కారు చేపట్టిన అనేక కార్యక్రమాలతో రాష్ట్రం లో సాగుభూమి విస్తీర్ణం పెరిగి పంటల దిగుబడి కూడా గణనీయంగా పెరిగి దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా మన రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు తలసాని శ్రీనివాస్ యాదవ్ గుర్తు చేశారు.రాష్ట్రం ఏర్పాటు కాకముందు కోటి ముప్పై ఒక్క లక్ష ఎకరాల భూమి సాగులో ఉండగా, నేడు రెండు కోట్ల ఇరవై లక్షల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగింది.అదేవిధంగా నాడు 68 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి ఉండగా, నేడు రెండు కోట్ల డెబ్బై లక్షల టన్నులకు ఉత్పత్తి పెరిగిందన్నారు.ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో రైతు భీమా కింద ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న వివిధ మండలాలకు చెందిన రైతన్నలను మంత్రి రాష్ట్రం ఆవిర్భావంకు ముందు, ఇప్పుడు ఉన్న పరిస్థితులని అడిగారు.కరెంటు, నీటి కోరత ఏం లేదన్నారు, చాలా సంతోషంగా ఉన్నామని పలువురు రైతులు వివరించారు.అనంతరం రైతులను, మార్కెట్ యార్డు హమాలీలను సన్మానించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ రాగిరి హారిక, వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, బిఆరెఎస్ సినియర్ నాయకులు ఆనంద్ బాబు, బెవరేజర్స్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్, మార్కెట్ ఉన్నత శ్రేణి అధికారి ఎల్ శ్రీనివాస్, మార్కెటింగ్ జెడి ఇఫ్తాకార్, కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి, దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సాయన్న వారసులు నివేదిత, బోయిన్ పల్లి వెజిటబుల్ కమీషన్ ఏజెంట్లు అసోసియేషన్ అధ్యక్షుడు సోమదేవంధర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ తలసాని శంకర్ యాదవ్, సభ్యులు మాడిశెట్టి గిరిధర్,బత్తుల నారాయణ, రామకృష్ణ, మీణాభాస్కర్,సుశాంక్ రెడ్డి, భాస్కర్ ముదిరాజ్, మహ్మద్ నయిం, దేవులపల్లి శ్రీనివాస్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి , మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్, మాజీ సభ్యులు లోక్ నాథ్ ప్యారసాని శ్యాం కుమార్, పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవ ఉత్సవాలను అడ్డుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** నర్సాపూర్ మండలంలో స్టానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి నిర్వహిస్తున రైతు దినోత్సవ ఉత్సవాలను అడ్డుకున్న టిపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ టీపిసిసి కార్యదర్శి రాజి రెడ్డి . సీఎం కేసీఆర్ డౌన్ డౌన్ అంటు నిరసన తెల్పరు. నిరసన చెస్తునా నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలిస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రైతు వేదికలలో నిర్వహించే రైతు సంబరాలు దేనికోసం నిర్వహిస్తున్నారు? అన్నదాతలకు సమాధానం చెప్పి నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రెండవసారి అధికారంలో వచ్చి నాలుగు సంవత్సరాలు ముగిసిన ఋణ మాఫీ చేయలేదు కాబట్టి సంబరాలు చేస్తున్నారా...? వడ్ల కొన్న వారం రోజులలో రైతుల అకౌంట్లో పైసలు వేసినందుకు సంబరాలు చేస్తు న్నారా....? క్వింటాలుకు 5 నుండి 10 కిలోల వడ్లు కట్టింగ్ చేసినందుకు సంబరాలు చేస్తున్నారా...? పంట నష్టం 10 వేలు పరిహారం ఇంకా రాలేదు కాబట్టి సంబరాలు చేస్తున్నారా...? పంటలకు ఎరువు బస్తాలు పూర్తి ఉచితంగా పంపిణీ చేసిన దానికీ సంబరాలు చేస్తున్నారా....? కేంద్రం ఇచ్చిన నిధులతో రైతు వేదిక నిర్మాణం చేసాము అని చెప్పడం కోసం ఈ సంబరాలు చేస్తున్నారా....? ఈ బి ఆర్ ఎస్పార్టీ ఎన్నికల కోసమే ఈ సంబరాలు చేస్తున్నారని ప్రజలు, రైతులు గమనిస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతును కదిల్చిన కన్నీటి బాధలే తప్ప ఏ ఒక్క రైతు కూడా సుఖంగా లేనందుకా రైతు ఉత్సవాలు.. ? రైతులారా ఇప్పటికైనా గమనించండి రైతుల పేరుతో ఉత్సవాలు చేస్తున్న ప్రభుత్వ నయవంచను గుర్తించండి. అని రాబోవు రోజుల్లో మీ బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు, రైతులు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలోనర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం రస్తుంపేట్ ఎంపీటీసీ అశోక్ హరీష్ కాంగ్రెస్ పార్టీ నాకులు గౌడ సంఘం జిల్లా కార్యదర్శి భరత్ గౌడ్ మద్దూరు గ్రామ సర్పంచ్ శివకుమార్ నర్సాపూర్ మండల్ మైనార్టీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అజ్మత్ బాయ్ మల్లేష్ యాదవ్ శ్రీశైలం యాదవ్ మద్దూర్ శంకర్.



## ఘనంగా మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



**అంబర్ పేట (ప్రశ్న న్యూస్)**అంబర్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా అంబర్ పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ,అంబర్ పేట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ మల్లేష్ యాదవ్ ని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు లవంగం ఆంజనేయులు,సతీష్, మల్లికార్జున్ యాదవ్, దయాకర్ యాదవ్, మహేష్ ముదిరాజ్ ,సతీష్ గౌడ్, జాకీ బాబు, శ్రీనివాస్ గుప్త, జాఫర్ అతిక్, జమీల్, షానూర్ బాబ, మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు

**- మల్కారం గ్రామ సర్పంచి మాధవి యాదగిరి రెడ్డి.**






**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండో రోజు మల్కారం గ్రామంలో రైతు దినోత్సవ వేడుకలు ఎంతో అట్టహాసంగా జరిగాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పురపాలక చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి ఆర్డీవో చంద్రకళ ఎంపీపీ జయమ్మ జెడ్పిటిసి నీరటి తన్వి రాజ్ వైస్ ఎంపీపీ నీలం ఎంపీడీవో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలతో రైతులతో మాట్లాడడం జరిగిందని మల్కారంలో జరిగిన రైతు దినోత్సవ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని గ్రామ సర్పంచ్ మాధవి యాదగిరి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా రైలు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపరచిన మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) ఒడిశాలో శుక్రవారం రాత్రి ఒకే చోట ఏకంగా మూడు రైళ్లు ప్రమాదానికి గురవగా దాదాపుగా వందకు పైగా దుర్మరణం పాలవ్వగా, 350మందికి పైగా గాయపడిన ఘటనపై స్పందించిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

ఈ ఘోర రైలు ప్రమాదం మాటలకందని విషాదమని, మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలుపుతూ,వారికి దేవుడు ఇలాంటి కష్టాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని కోరుకొని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని, ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం కూడా త్వరగానే అందించాలని ఒడిశా ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టాలని కోరిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ .అదేవిధంగా ఈ ప్రమాదంపై పూర్తి స్థాయి దర్యాప్తునకు కేంద్ర ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వం రైల్వే శాఖకు ఆదేశాలు జారీ చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

# సంపాదకీయం

## ఫెడరల్ స్ఫూర్తి దెబ్బతింటోందా

కేంద్రం, రాష్ట్రాల మధ్య టామ్ అండ్ జెర్రీ గేమ్ స్టార్ట్ అయింది. ఒకదాన్ని మరొకటి లెక్కచేయట్లేదు. గతంలో ఎన్నడూ లేనంతటి ఘర్షణ నెలకొన్నది. నీతి ఆయోగ్ సమావేశానికి పదిమంది ముఖ్యమంత్రులు ఆబ్సెంట్ అయ్యారు. పార్లమెంటు కొత్త భవనం ఓపెనింగ్‌కు కూడా ఇరవై పార్టీలు దూరంగానే ఉండిపోయాయి. ప్రధాని మోడీ వైఖరికి నిరసనగానే ఇదంతా జరిగింది. రాష్ట్రాలను కలుపుకుపోవడంలో మోడీ విఫలమయ్యారనేది సుస్పష్టం. కేంద్రానికి సహకరించేది లేదని ప్రాంతీయ పార్టీలూ అంతే స్పష్టమైన మెసేజ్‌ను పంపాయి. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇలాంటి కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.రాజకీయ పార్టీలన్నీ సహకార సమాఖ్య స్ఫూర్తి గురించి నీతులు చెప్పేవే. కానీ ఆచరణలో మాత్రం అవే తూట్లు పొడుస్తున్నాయి. కేంద్రంలో, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు ఒకదానిపై మరొకటి పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేస్తున్నదనేది ప్రాంతీయ పార్టీల బలమైన ఆరోపణ. రాష్ట్రాలకు సహకారం అందించడంలో రాజకీయ పక్షపాతం చూపిస్తున్నారంటూ మోడీపై సూటిగానే విమర్శలు గుప్పిస్తున్నాయి. చాలాకాలంగా ఇలాంటివి వినిపిస్తున్నా ఇప్పుడు పరాకాష్టకు చేరుకున్నాయి. మోడీకి వ్యతిరేకంగా బీజేపీయేతర పార్టీలన్నీ జట్టు కట్టడానికి భూమిక సిద్ధం చేసుకుంటున్నాయి.పార్లమెంటు నూతన భవనం ప్రారంభోత్సవాన్ని బహిష్కరిస్తున్నట్లు ఇరవై విపక్ష పార్టీలూ సంయుక్తంగానే ప్రకటించాయి. రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభం జరగాలని పట్టుబట్టాయి. అంతకుముందు సైతం దర్యాప్తు సంస్థలను మోడీ దుర్వినియోగం చేస్తున్నారంటూ 14 విపక్ష పార్టీలు ఏకమై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుతో యాంటీ మోడీ టీమ్ మరింత బలపడింది. ఈ ఏడాది చివర్లో తెలంగాణ, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత మరికొన్ని కొత్త సమీకరణాలు తెరమీదకు రాక తప్పదు.మోడీ హయాంలో కో ఆపరేటివ్ ఫెడరలిజం మంటగలిసిందనే విమర్శలు కేసీఆర్ సహా చాలామంది నుంచి వినిపించాయి. గవర్నర్ వ్యవస్థను తప్పుపడుతున్నాయి. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న పార్టీల నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ ఉసిగొల్పుతున్నారని, దాడులతో లొంగదీసుకోడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నాయి. అన్ని పార్టీల్లోనూ అవినీతి కామన్ కావడంతో మోడీ ఈ అస్త్రాన్ని ఎంచుకున్నారు. చివరకు విపక్షాలను ఏకం చేసింది కూడా సీబీఐ, ఈడీ దాడులే. దర్యాప్తు సంస్థలను నిలువరించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన 14 పార్టీల్లో బీఆర్ఎస్ కూడా ఒకటి.కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఆ పార్టీ నేత చిదంబరం, డీకే శివకుమార్ మొదలు కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత వరకు అందరూ ఈడీ, సీబీఐ ఎంక్వయిరీలకు హాజరైనవారే. మమతా బెనర్జీ మేనల్లుడు, లాలూ ప్రసాద్ కుమారుడు, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ సమీప బంధువులు, ఉద్ధవ్ థాక్రేకు కుడిభుజంగా ఉన్న నేతలు.. ఇలా పదుల సంఖ్యలో అవినీతి ఆరోపణల్లో పీకల్లోతు కూరుకుపోయినవారే.

కర్ణాటక సీఎంగా ఉన్న బీజేపీ కురువృద్ధుడు ఎడ్యూరప్ప ఈ ఆరోపణలతోనే పదవి పోగొట్టుకున్నారు. తాజాగా ముగిసిన ఎన్నికల్లోనూ కాంగ్రెస్ తెరపైకి తెచ్చిన 40% కమీషన్ స్లోగన్‌తో బీజేపీ అధికారాన్ని కోల్పోయింది.అటు మోడీ, ఇటు కేసీఆర్ సెక్యులర్ అనే చెప్పుకుంటున్నారు. ఎవరు ఎంత ఎక్కువ సెక్యులర్ అనే కొలమానాలు అక్కర్లేదు. పార్లమెంటు ప్రారంభోత్సవం సందర్భంగా సర్వమత ప్రార్థనలు జరిగాయి. కానీ సెక్రటేరియట్ ప్రారంభోత్సవంలో అవి కనిపించలేదు. కేవలం ఒక మతానికి సంబంధించిన యజ్ఞాలు, పూజలకే పరిమితమైంది. బీజేపీకి హిందుత్వ ముద్ర ఉండడంతో ఓటు బ్యాంకు పాలిటిక్స్‌లో భాగంగా కేసీఆర్ పోటీ పడుతున్నారు. గత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా హిందుగాళ్ళు.. అంటూ కేసీఆర్ చేసిన కామెంట్లతో కరీంనగర్ సిట్టింగ్ చేజారిపోయింది.

అంతకుముందు ఒక్క ఎంపీ సీటు ఉంటే ఆ ఎన్నికల్లో బీజేపీ బలం నాలుగు సీట్లకు పెరిగింది.బీఆర్ఎస్ మాత్రమేకాక అనేక ప్రాంతీయ పార్టీలు బీజేపీతో రాజకీయంగా ఢీకొంటున్నాయి. పార్లమెంటు ఎన్నికల వరకూ ఇలాంటి సర్కస్ ఫీట్లు చాలా కనిపిస్తాయి.


ఫలితాల తర్వాత ఆ పార్టీల మధ్య ఐక్యత అలాగే కొనసాగుతుందా మళ్లీ కేంద్రంలో మోడీ అధికారంలోకి వస్తే ఆయనకు వ్యతిరేకంగా ఈ రాజకీయ పోరు కంటిన్యూ అవుతుందా? అధికారం కోల్పోయిన కాంగ్రెస్‌తోనే కలిసి ఉంటాయా? ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆశించిన పదవులు, మంత్రివర్గంలో పోర్టుఫోలియోలు రాలేదనే అసంతృప్తితో బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ మొదలవుతాయా? సంకీర్ణ ప్రభుత్వం స్థిరంగానే ఉంటుందా ఇలాంటి అనేక సందేహాలకు వచ్చే ఏడాది జూన్ తర్వాత సమాధానం లభిస్తుంది.

# గుడిలో దేవుడి దర్శనం తర్వాత కాసేపు కూర్చోవాలని చెప్పటం వెనుక రహస్యమిదేనా



దేవాలయానికి వెళ్లి దేవుని దర్శనం చేసుకున్న తర్వాత గుడి నుంచి బయటకు వచ్చే ముందు కొద్దిసేపు గుడి మండపం లోపల కానీ ప్రాకారం లోపల కానీ కూర్చుని వస్తూ ఉంటారు. అసలు దేవుడి దర్శనం తర్వాత గుళ్లో ఎందుకు కూర్చోవాలి? దాని వల్ల కలిగే ఫలితం ఏమిటి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.సాధారణంగా మనం ఏ దేవాలయానికి వెళ్ళినా దైవదర్శనం అయిన తర్వాత కొద్దిసేపు తప్పక కూర్చుంటాం. అలా ఎందుకు కూర్చుంటామో తెలియనప్పటికీ పెద్దలు చెప్పారు కాబట్టి నేటికీ దానిని ఆనవాయితీగా ఆచరిస్తున్నాం. అయితే కొంతమంది దైవ దర్శనం అయిన వెంటనే హడావుడిగా వెళ్ళి పోతూ ఉంటారు. అలా వెళ్లడం మంచిది కాదని పెద్దలు చెబుతున్నారు. దానికి అనేక కారణాలను కూడా వారు చెబుతున్నారు. దేవుడి దర్శనం అయిన తరువాత గుడిలో కూర్చోవడానికి అనేక శాస్త్రీయమైన కారణాలు ఉన్నాయని చెబుతున్నారు. సాధారణంగా గుడిలో పాజిటివ్ ఎనర్జీ ఉంటుంది. ఈ పాజిటివ్ ఎనర్జీ గుడికి వెళ్లిన వారిని శక్తివంతులుగానూ, మంచి ఆలోచనలు చేసే విధంగానూ తీర్చిదిద్దుతుంది. అంతేకాదు పాజిటివ్ ఎనర్జీ ఆరోగ్యంగా ఉండటానికి కూడా సహాయపడుతుంది.గుడిలో దైవ దర్శనం అయిన తరువాత మనస్సు, శరీరం రెండూ ఉత్తేజితమవుతాయి. గుడిలో విద్యుదయస్కాంత శక్తి క్షేత్రాల తరంగాల పరిధి ఎక్కువగా ఉండడం వల్ల మనకు కావలసినంత పాజిటివ్ ఎనర్జీ గుడిలో లభిస్తుంది. గుడిలో మూలవిరాట్ ను ప్రతిష్ట చేసే మూలస్థానంలో భూమి యొక్క అయస్కాంత తరంగాలు ఎక్కువగా ఉంటాయి.మూల విరాట్ ను ప్రతిష్ట చేసేముందు భూమి లోపల మంత్రాలు రాసిన రాగిరేకులు ఉంచుతారు. ఈ రాగిరేకులు భూమిలో ఉండడం వల్ల మూలస్థానంలో కలిగే అయస్కాంత తరంగాల శక్తి రాగిరేకుల ద్వారా ప్రసారమవుతాయి. గుడికి వచ్చే భక్తులకు ఆ శక్తి లభించి శరీరం ఉత్తేజితమవుతుంది. మనసు ప్రశాంతంగా ఉండటానికి కూడా ఈ శక్తి కారణం అవుతుంది. కాబట్టి దేవాలయంలో దేవుని దర్శనం తర్వాత కాసేపు ఆలయంలో కూర్చుంటే జీవితంలో కావలసిన పాజిటివ్ ఎనర్జీ లభిస్తుంది.

# ముప్పు ముంగిట వన్యప్రాణులు



వన్యప్రాణులు ముప్పు ముంగిట మనుగడ సాగిస్తున్నాయి. వాటికి సహజ ఆవాసాలైన అడవులను స్వార్థపరులైన మనుషులు అక్రమించుకుంటూ ఉండటంతో అవి ఆవాసాన్నే కాదు, అర్ధంతరంగా ఆయువునూ కోల్పోతున్నాయి. గడచిన యాభయ్యేళ్ల కాలంలో భూమ్మీద మనుషుల జనాభా రెట్టింపును మించి పెరిగింది. ఇదే కాలంలో వన్యప్రాణుల జనాభా మూడింట రెండు వంతులకు పైగా తగ్గిపోయింది. కొన్ని జాతుల వన్యప్రాణులు పూర్తిగా కనుమరుగైపోయాయి. ఇంకొన్ని అంతరించిపోయే దశలోకి చేరుకున్నాయి. ఇదే రీతిలో వన్యప్రాణులు మరింతగా కనుమరుగైతే, పర్యావరణ సమతుల్యత దారుణంగా దెబ్బతిని, ఆ పరిస్థితి మనుషుల మనుగడకే ముప్పుగా మారే ప్రమాదం లేకపోలేదు.

వన్యప్రాణుల మనుగడకు సంబంధించి ఇటీవల విడుదలైన 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్' నివేదిక ఆందోళన కలిగించేదిగా ఉంది. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) ఇంటర్నేషనల్, జువాలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ సహకారంతో 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్'%--%2020 తన నివేదికను రూపొందించింది. భూగోళంపై నివసించే సమస్త వన్యప్రాణులనూ ఇందులో లెక్కలోకి తీసుకోకపోయినా, వెన్నెముక గల 4000 వేల వన్యజంతువుల జాతులను పరిగణనలోకి తీసుకుంది. వీటి సంఖ్య 1970 నాటితో పోల్చితే 2016 నాటికి సగటున 68 శాతం మేరకు తగ్గిపోయింది. వ్యవసాయ విస్తరణ, అడవుల నరికివేత పెరగడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తినట్లు 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్' వెల్లడించింది. కోట్లాది సంవత్సరాలుగా భూమిపై మనుగడ సాగిస్తున్న వన్యజీవులు కేవలం అర్ధశతాబ్ది వ్యవధిలోనే ఈ స్థాయిలో తగ్గిపోవడమంటే, ఈ పరిణామాన్ని రెప్పపాటు కాలంలో సంభవించిన మార్పుగా పరిగణించాలని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జనరల్ మార్కో లాంబెర్టిని అభిప్రాయపడ్డారు.

**బార్బరీ లయన్, బాక్ట్రియన్ ఒంటె**

**ఎందుకు ఈ పరిస్థితి..?** గడచిన అర్ధశతాబ్ది కాలం లోనే వన్యప్రాణుల సంఖ్య ఇంత దారుణంగా తగ్గిపోవడానికి కారణాలు చాలానే ఉన్నాయి. ఇదే కాలంలో మనుషుల జనాభా రెట్టింపును మించి పెరిగింది. మనుషుల వినిమయం అంతకు మించి పెరిగింది. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ చెబుతున్న ప్రకారం%--% భూమికి గల తన సహజ వనరుల పునరుత్పాదక శక్తితో పోలిస్తే, 1970 సంవత్సరానికి ముందు వరకు మానవుల పర్యావరణ అడుగుజాడలు తక్కువగానే ఉండేవి. అందువల్ల మనుషులు అటవీ సంపదను వాడుకుంటూ వచ్చినా, అప్పట్లో అంతగా ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడైతే మనుషులు భూమికి గల సహజ వనరుల పునరుత్పాదన సామర్థ్యానికి మించి ఒకటిన్నర రెట్లు ఎక్కువగా సహజ వనరులను ఇష్టానుసారం వాడేసుకుంటున్నారు.

గడచిన యాభై ఏళ్లలో భారీగా పెరిగిన పరిశ్రమలు అడవులను, గడ్డిభూములను వ్యవసాయ క్షేత్రాలుగా మార్చేయడం గణనీయంగా పెరిగింది. దీనికి తోడు పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం, తరచుగా అడవుల్లో చెలరేగుతున్న కార్చిచ్చులు వన్యప్రాణులను వేగంగా హరించేస్తున్నాయి. ప్రస్తుతం భూమిపైనున్న స్థలభాగంలో మూడోవంతు, మంచినీటి వనరుల్లో నాలుగింట మూడువంతులు కేవలం ఆహార ఉత్పాదన కోసమే వినియోగమవుతున్నాయి. మనుషులు మనుగడ సాగిస్తున్న భూమిపై ఈ పరిస్థితి ఉంటే, సముద్రాల పరిస్థితి మరీ దారుణంగా మారింది. సముద్రాల్లోని మత్స్యవనరులను మనుషులు వినియోగించుకోవాల్సిన దాని కంటే 75 శాతం అదనంగా వినియోగించుకుంటున్నారు.

**కరీబియన్ మాంక్ సీల్, టాస్మానియన్ టైగర్**

కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణం భూమిపైనున్న వన్యప్రాణులు కొన్ని ప్రాంతాల్లో మరింత వేగంగా కనుమరుగైపోతున్నాయి. ముఖ్యంగా మధ్య అమెరికా, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. ఈ ప్రాంతాల్లో గడచిన యాభై ఏళ్లలో వన్యప్రాణుల సంఖ్య ఏకంగా 94 శాతం మేరకు తగ్గిపోయింది. ఇలాంటి పరిణామం కచ్చితంగా మన ప్రపంచంపై ప్రభావం చూపుతుందని లాంబెర్టిని హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న నలభై స్వచ్ఛంద సంస్థలు, విద్యా పరిశోధన సంస్థలు వేర్వేరుగా జరిపిన అధ్యయనాల్లోని సమాచారాన్ని క్రోడీకరించుకుని, 'లివింగ్ ప్లానెట్' తన నివేదికలోని సమాచారాన్ని సవరించుకుని, ఇటీవలే దానిని విడుదల చేసింది.ఈ నివేదికను 'ద నేచర్' జర్నల్ ప్రచురించింది. ఇందులో వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రపంచ దేశాలన్నీ తక్షణమే చేపట్టవలసిన చర్యలను కూడా సూచించింది. "ఈ పరిస్థితిపై మనం తక్షణమే స్పందించాలి. జీవ వైవిధ్యం నాశనమవుతున్న వేగంతో పోల్చుకుంటే, ప్రభుత్వాలు చేపడుతున్న చర్యల వల్ల మొదలైన జీవ వైవిధ్య పునరుద్ధరణ వేగం చాలా తక్కువగా ఉంటోంది. ఇక ఏమాత్రం జాప్యం చేసినా మానవాళి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. జీవ వైవిధ్యాన్ని తిరిగి యథాస్థితికి తీసుకురావాలంటే కొన్ని దశాబ్దాల కాలం పట్టవచ్చు" అని 'లివింగ్ ప్లానెట్' అధ్యయనంలో పాల్గొన్న పరిశోధకుడు డేవిడ్ లీక్లీర్ ఆందోళన వ్యక్తం చేశారు.

**వేటాడి చంపేస్తున్నారు** అరుదైన వన్యప్రాణులను సైతం వేటగాళు వేటాడి చంపేస్తున్నారు. ఇదివరకటితో పోలిస్తే, మాంసం కోసం వన్యప్రాణుల వేట గత యాభయ్యేళ్లలో గణనీయంగా పెరిగింది. సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏటా 60 లక్షల టన్నుల వన్యప్రాణుల మాంసం అక్రమ మార్కెట్లకు తరలుతోంది. కేవలం బ్రెజిల్‌లోని అమెజాన్ అడవుల నుంచి 2 వేల కోట్ల డాలర్ల (రూ. 1.47 లక్షల కోట్లు) విలువ చేసే వన్యప్రాణుల మాంసం ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి అవుతోంది. వ్యక్తిగత లగేజీల్లో దాచి ఇలా తరలిస్తుండగా పారిస్ ఎయిర్‌పోర్టులో ఏటా పట్టుబడే వన్యప్రాణుల మాంసం 260 టన్నుల వరకు ఉంటోంది. ఇక మిగిలిన అంతర్జాతీయ విమానాశ్రయాలకు, నౌకాశ్రయాలకు చేరుతున్న మాంసం ఏ పరిమాణంలో ఉంటుందో ఊహించుకోవాల్సిందే!

**ఇవి ఇప్పటికే అంతరించాయి** అడవుల నరికివేత, కార్చిచ్చులు, కాలుష్యం, వేట తదితర కారణాల వల్ల ఇప్పటికే చాలా వన్యప్రాణులు పూర్తిగా కనుమరుగై పోయాయి. గడచిన వందేళ్లలో దాదాపు 500 జాతులకు చెందిన జంతువులు, పక్షులు అంతరించిపోయాయి. గోల్డెన్ టోడ్ (బంగారు వన్నె కప్ప), రామచిలుకల జాతికి చెందిన కరోలినా పారాకీట్, కోడి జాతికి చెందిన హీత్ హెన్, కంగారు తరహా జాతికి చెందిన టాస్మానియన్ టైగర్, పెద్దపులుల్లో ఒక జాతి అయిన కాస్పియన్ టైగర్, కరీబియన్ మాంక్ సీల్, ఖడ్గమృగం జాతికి చెందిన వెస్టర్న్ బ్లాక్ రినో, పింటా ఐలాండ్ తాబేలు, సింహాల జాతిలో అరుదైన బార్బరీ లయన్, షోంబర్క్ జింకలు వంటివి గత వందేళ్లలోనే ఉనికిలో లేకుండా పోయాయి.

**క్లౌడెడ్ చిరుతపులి, పంగోలిన్** భారత్‌లో వన్యప్రాణుల పరిస్థితిగడచిన శతాబ్ద కాలంలో మన భారత్‌లో కూడా కొన్ని జంతువులు పూర్తిగా కనుమరుగైపోయాయి. వాటిలో చిరుత జాతికి చెందిన ఇండియన్ చీతా, అడవి దున్నల జాతికి చెందిన ఇండియన్ అరోక్, సుమత్రా ఖడ్గమృగాలు, శివాతెరియం (దీనిని శివుడి వాహనంగా భావించేవారు) వంటి భారీ జంతువులు సైతం అంతరించిపోయాయి. భారత్‌లో నెలకొన్న పరిస్థితులు వన్యప్రాణుల మనుగడకు నానాటికీ ప్రమాదకరంగా మారుతున్నాయి. వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రభుత్వం 1972లో వన్యప్రాణుల పరిరక్షణ చట్టాన్ని అమలులోకి తెచ్చినా, మాంసం కోసం, జంతు శరీర భాగాల కోసం వన్యప్రాణుల వేట జరుగుతూనే ఉంది.చట్ట ప్రకారం వన్యప్రాణుల వేట, తరలింపు వంటి చర్యలను శిక్షార్హమైన నేరాలుగా పరిగణిస్తున్నా, వేటగాళ్లు వీటిని బేఖాతరు చేస్తూ, యథేచ్ఛగా వన్యప్రాణులకు ముప్పు తెచ్చిపెడుతున్నారు. జీవవైవిధ్యం గల దేశాల్లో భారత్ ఒకటి. ప్రపంచంలోని 6.5 శాతం వన్యప్రాణులు భారత్‌లోనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా గల స్తన్యజీవుల్లో 7.6 శాతం, పక్షిజాతుల్లో 12.6 శాతం భారత్‌లో కనిపిస్తాయి. భారత్‌లో ఎక్కువగా వేటగాళ్ల బారిన పడుతున్న వాటిలో పెద్దపులులు, ఖడ్గమృగాలు, ఏనుగులు, నక్షత్ర తాబేళ్లు వంటివి ఉంటున్నాయి.చర్మం కోసం, పంజా, గోర్లు, ఇతర శరీర భాగాల కోసం వేటగాళ్లు పెద్దపులులను వేటాడుతున్నారు. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పెద్దపులి శరీర భాగాలకు విపరీతమైన గిరాకీ ఉంది. దంతాల కోసం ఏనుగులను, కొమ్ముల కోసం ఖడ్గమృగాలను పొట్టన పెట్టుకుంటున్నారు.

వీటిని గృహాలంకరణలుగా వాడటంపై రకరకాల నమ్మకాలు ప్రచారం ఉండటంతో వీటికీ గిరాకీ ఎక్కువగానే ఉంటోంది. ఫెంగ్‌షుయి నమ్మకాల కారణంగా కొన్ని దేశాల్లో నక్షత్ర తాబేళ్లను పెంచుకుంటున్నారు. సాధారణంగా వీటిని సజీవంగానే విదేశాలకు తరలిస్తుంటారు చైనా, మలేసియా, ఇండోనేసియా వంటి దేశాల్లో పులులు, ఖడ్గమృగాల శరీర భాగాలకు విపరీతమైన గిరాకీ ఉండటంతో అక్రమ మార్గాల గుండా వీటిని తరలిస్తున్నారు. ఇదివరకటి కాలంలో అడవి జంతువుల వేట కోసం వేటగాళ్లు ఉచ్చులు, మామూలు తుపాకులు ఎక్కువగా వాడేవారు. ఇటీవలి కాలంలో భారీ జంతువులను వేటాడటానికి అధునాతనమైన తుపాకులతో పాటు కొందరు పశువైద్యులు జంతువులకు శస్త్రచికిత్సలు చేసేటప్పుడు వాడే మత్తుమందులు, విషం సైతం వినియోగించి, జంతువులను మట్టుబెడుతున్నారని 'ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ ది కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్) వెల్లడించింది. భారతీయ ఖడ్గమృగాలు (ఇండియన్ రినో) ఒకప్పుడు పాకిస్తాన్, భారత్, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ భూభాగాల్లో విరివిగా కనిపించేవి. ప్రస్తుతం వాటి సంఖ్య 2,500 లోపే ఉండటంతో అతి అరుదుగా మాత్రమే కనిపిస్తున్నాయి

విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

# గోల్డ్ స్టోన్ రియల్ ఎస్టేట్ సంస్థ పై చర్యలు తీసుకోవాలి

**- ఘాన్సిమియ గూడ గ్రామస్తుల ఆందోళన**

**- మాభూముల పై అక్రమ పత్రాలు సృష్టించి కేసులు పెడుతున్నారు**

**- కార్పొరేట్ తోకల.శ్రీనివాస్ రెడ్డి కి మొర పెట్టుకున్న గ్రామస్తులు**







**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** గోల్డ్ స్టోన్ రియల్ ఎస్టేట్ సంస్థ పై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని మండల పరిధిలోని గాన్స్ మియాగూడ గ్రామ రైతులు రాజేంద్ర నగర్ డివిజన్ మైలార్దేవులపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి మొరపెట్టుకున్నారు. శంషాబాద్ మండల పరిధిలోని గాన్సీమియాగుడా గ్రామ రైతులు శనివారం మైలార్ దేవులపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి గోల్డ్ స్టోన్ రియల్ ఎస్టేట్ సంస్థ చర్యలు తీసుకోవాలంటూ మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఘాన్సిమియాగూడా గోల్డ్ స్టోన్ రియల్ ఎస్టేట్ బాధితులు మాట్లాడుతూ ఘాన్సి మియా గూడాలో గోల్డ్ స్టోన్ అనే రియల్ ఎస్టేట్ సంస్థ తమ భూముల పై అక్రమ పత్రాలు సృష్టించి, రైతుల మీద కేసులు వెయి స్తూ రైతులను వేది స్తున్నారని . ఈ విషయమై గ్రామ రైతులు అందరం బీజేపీ నాయకులు మైల్లరదేవపల్లి డివిజన్ తోకల శ్రీనివాస్ రెడ్డి నీ సంప్రదించి సమస్య ను కార్పొరేటర్ గారి దృష్టికి తీసుకోని రావడం జరిగింది అన్నారు. దాదాపు రెండేళ్ల నుంచి రైతుల సమస్యల పై స్థానిక ఎమ్మెల్యే కు అన్ని సార్లు తెలియజేసిన పట్టించుకోవడం లేదన్నారు.స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు రిలేటర్ సంస్థత తో కుమ్మకై సమస్య పరిష్కరించట్లేదు అని కార్పొరేటర్ దృష్టికి సమస్యను తీసుకోని రావడంతో గ్రామ రైతుల సమస్యను పరిష్కరించడానికి అన్ని విధాలుగా వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని కార్పొరేటర్ గ్రామ రైతుల కు హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు.రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడుతాంకార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.రాజేంద్ర నగర్ నియోజకర్గంలో ను ఘాన్సిమీయా గూడా రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు.గోల్డ్ స్టోన్ రియల్ ఎస్టేట్ గత కొంత కాలంగా అక్రమ పత్రాలు సృష్టించి రైతుల భూములు ఆక్రమించి మరల రైతుల పై కేసులు బనాయించి గత రెండేళ్లుగా ఇబ్బందుల గురి చేస్తున్నారని తెలిసిందని ఈ విషయంపై రైతుల పక్షాన న్యాయం జరిగే వరకూ అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ జరిగినా చూస్తూ ఊరుకోం అన్నారు.ఈ కార్యక్రమంలో పాముల జంగయ్య,.రవీందర్ గౌడ్,. మల్లేష్ యాదవ్, దరమోని బాబు, పాముల రాజు, పాముల చంద్రయ్య, మల్లేష్ గౌడ్, అనుపురం బాల్ రాజ్, తోక మల్లేష్ గౌడ్, నిరటి శ్రీకాంత్, సిద్దెంతి దివాకర్ గౌడ్, పోతన పల్లి లాలయ్య,జిల్లా సురేష్, పాముల సిద్దయ్య, బండర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రైలాపూర్ రైతు వేదికలో రైతు దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు

**- తెలంగాణ ఏర్పడిన తర్వాత రైతన్నకి వ్యవసాయానికి**

**- కేసీఆర్ సర్కారు ఎంతో ప్రోత్సాహం అందిస్తుంది**

**- :తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి**





**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మండల పరిధిలోని రైలాపూర్ రైతు వేదిక ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను మేడ్చల్ వ్యవసాయ శాఖ ఘనంగా నిర్వహించింది రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు దినోత్సవాల్లో కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రైతాంగానికి, వ్యవసాయానికి కేసీఆర్ సర్కారు ఎంతో ప్రోత్సాహమిచ్చిందని . రైతు రుణమాఫీ, 24 గంటల విద్యుత్ సరఫరా, రైతు బంధు, రైతు బీమా వంటివి అమలు చేశారని. రైతు వేదికల నిర్మాణం, పంట కల్లాల నిర్మాణం, రైతు బంధు సమితుల ఏర్పాటు, నీటి తీరువాల రద్దుతో తెలంగాణలో వ్యవసాయం పండగలా మారింది. అన్నారు తెలంగాణలో రైతులకు అమలవుతున్న పథకాలకోసం ఇతర రాష్ట్రాల్లో రైతులు అక్కడి స్థానిక ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చుఅన్ని . అందుకే దశాబ్ది ఉత్సవాల్లో రైతు దినోత్సవం ఎంతో ప్రత్యేకంగా నిలుస్తున్నట్లు మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డబిల్ పుర్ పీఏసీఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి. మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం కోసం చేపట్టిన కార్యక్రమాలు, వాటి విజయాలను మరోసారి రైతులకు వివరించారు. చెరువుల అభివృద్ధి పంటల సాగు , దిగుబడులు ఎలా ఉన్నాయి అనే అంశాలను వివరించారు. వ్యవసాయం విషయంలో తెలంగాణకు ఇతర రాష్ట్రాలకు ఉన్న తేడాలను కూడా విశదీకరించారు. మేడ్చల్ మండల్ అగ్రికల్చర్ ఏఈఓ సుమీత ఆసియా చేతుల మీదుగా ఆదర్శ రైతులకు ప్రశంస పత్రాలు అందజేస్తూ శాలువాతో సత్కారం చేశారు.కార్యక్రమం అనంతరం కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులందరితో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి, డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ మధుకర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా రైతుబంధు అధ్యక్షులు నందా రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్.పి.టి.సి శైలజ విజయనంద రెడ్డి, ఎంపీపీ.రజిత రాజామల్లారెడ్డి,పి.ఎ.సి.ఎస్ చైర్మన్లు సద్ది సురేష్ రెడ్డి, రణదీప్ రెడ్డి,మండల రైతుబంధు అధ్యక్షులు సద్ది బాలరాంరెడ్డి,మాజీ జెడ్.పి.టి.సి శైలజ హరినాథ్,మండల్ కోఆప్షన్ రుక్సానా యూనిస్,రైలాపూర్ సర్పంచ్.నార్మధ గోపాల్ రెడ్డి,ఎంపీటీసీ.అనుపమ శ్రీకాంత్ రెడ్డి ,ఉపసర్పంచ్.శివలక్ష్మి,ఎంపిడీఓ.పద్మావతి,ఏ.ఇ.ఓ సుమిత,బిఆర్ఎస్ పార్టీ మండల.అధ్యక్షులు దయానంద్ యాదవ్,బి.ఆర్.ఎస్.పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు సద్ది రమాదేవి,రైలాపూర్ క్లస్టర్ పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు,ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు,రైతులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు, .

# రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వమే
# రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకం

**- ముఖ్యమంత్రి దార్శనికత వల్లే రాష్టం సస్య శ్యామలం గా మారింది.**

**- దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణ రాష్టంగా మార్చిన ఘనత కేసీఅర్ ది**

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**










**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వమే అని రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకంగా మారాయని ముఖ్యమంత్రి దూరదృష్టితోటే ఈరోజు రాష్ట్రం సస్యశ్యామలంగా మారి దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణ రాష్ట్రంగా ఆవిర్భవించిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం గ్రామంలో రెండవ రోజు రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆర్డీవో చంద్రకళ పురపాలక చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి ఇతర నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామం లో గ్రామ సర్పంచి మాధవి యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో అతిధులను డాక్టర్లపై ఊరేగించారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని ముఖ్యంగా రైతులకు రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి తీసుకున్నటువంటి నిర్ణయాలు చారిత్రాత్మకమని కనీవిని ఎరగని రీతిలో రైతు సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో రాష్ట్ర వ్యవసాయ రంగంలో అభివృద్ధి పథంలో ముందంజలో ఉందన్నారు. గతంలో రైతులు విద్యుత్ సరిగా లేక నీటి వసతి లేక పండిన పంటకు గిట్టుబాటు ధర లేక నానా ఇబ్బందులు పడ్డారని నేడు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత రైతు కోసం రైతు అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి తీసుకున్నటువంటి నిర్ణయాలు సాహసోపేతమైనటువంటి చారిత్రాత్మకమని ఆయన అన్నారు ఎక్కడ దేశంలో లేని విధంగా రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్తు పథకాలు రైతు సంక్షేమానికి పెద్ద పీట వేశాయన్నారు. నాడు తెలంగాణలో బీడు భూముల అన్నవారే నేడు తెలంగాణ రాష్ట్రంలో పాడిపంటలతో బీడు భూములు సైతం వ్యవసాయ భూములుగా మారి ఎక్కడ చూసినా దాన్ని రాశులతో సిరిసంపదలతో రైతు ఇంట సంతోషం నిలిపిందనిఅన్నారు. ఒకప్పుడు తిండికి దొరకని పరిస్థితుల్లో రాష్ట్రం ఉం దేదని నేడు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత దేశంలో అన్నం పెట్టే అన్నపూర్ణ రాష్ట్రంగా సిరి సంపదలతో తులతూగే రాష్ట్రంగా ఆవిర్భవించిందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమం ప్రజలకు అందుతుందని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని వారు అన్నారు. శంషాబాద్ మండలం ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ జెడ్పిటిసి నీరటి తన్విరాజ్ వైస్ ఎంపీపీ నీలం మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రికి రెండు కళ్ళు లాగా మారాయని వారు అన్నారు. అభివృద్ధి సంక్షేమంతో రాష్ట్రం దేశంలో ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతు బీమా బాధితులు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చలవ వల్లే రైతు బీమా ఐదు లక్షలు మాకు అందిందని బీదరికంగా ఉన్న మాకు ఈ ఐదు లక్షల రూపాయలు ఎంతో ఆసరాగా ఉందని వారన్నారు. గ్రామ సర్పంచ్ మాధవి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయని వారు అన్నారు, మాల్కా ర %శీ% పి ఎస్ సి ఎస్ చైర్మన్ భూర్కుం ట సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల కోసం రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చేపట్టిన ప్రతీ కార్యక్రమం ఎంతో విజయవంతమైందని రైతులకు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ రైతును ఉన్నత స్థానంలో నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడెం వెంకటేష్ మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్తు రైతు బంధు రైతు బీమా లాంటి పథకాలు ప్రవేశపెట్టి రైతును ఉన్నత స్థానంలో నిలిపిన ఘనత కేసిఆర్ ది అన్నారు.ఈ కార్యక్రమం లోవైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ , నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ , శంషాబాద్ మండల్ జడ్పీటీసీ నీరటి తన్వీ రాజు ముదిరాజ్ , ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, వైస్ ఎంపిపి నీల మోహన్ , మండల్ పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి , మరియు పి.ఎ.సి.ఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, మున్సిపల్ మరియు మండల్ సీనియర్ నాయకులు, యువనాయకులు, కార్యకర్తలు, తదితరులు.

# దేశానికి వెన్నుముక రైతు..!

**- మండల వ్యాప్తంగా రైతు వేదికలో సంబరాలు..**

**- బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి గిరిబాబు అధ్వర్యంలో భారీ ర్యాలీ**



**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలలో బాగంగా శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లకావత గిరిబాబు అధ్వర్యంలో రైతులతో మాచినేనిపేట తండా నుండి పడమట నర్సాపురం రైతు వేదిక వరకు



రైతులతో కలిసి ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, డప్పు వాయిద్యాలతో సందడి చేస్తూ భారీ ర్యాలీతో చేరుకొన్నారు.మండల పరిధిలోని జూలూరుపాడు, పాపకొల్లు, నర్సాపురం, కాకర్ల గ్రామాలలోని రైతు వేదికలలో రైతు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైతు వేదికల క్లస్టర్ పరిధి గ్రామాలలోని రైతులంతా ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, డప్పు వాయిద్యాలతో సందడి చేస్తూ, ర్యాలీలు నిర్వహించారు. సభ వేదికల ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతి నివేదికలను అధికారులు రైతులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామాలలో వ్యవసాయ రంగంలో సత్ఫలితాలు సాధించిన ఉత్తమ రైతులను ఎంపిక చేసి వారిని సగౌరవంగా సన్మానించారు. అనంతరం రైతులంతా కలసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులతో పాటు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమే

**- ఆకర్షణీయ పథకాలతో రైతును అగ్రభాగాన్ని నిలిపింది ముఖ్యమంత్రి కేసీఆర్**

**- నేడు తెలంగాణ రాష్టం ధాన్యరాశులతో సిరిసంపదలతో తులతూగుతుంది**

**- హామీదుల్లా నగర్ గ్రామ సర్పంచ్ వట్టెల సతీష్ కుమార్ యాదవ్.**



**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని ఆకర్షణీ పథకాలతో రైతును అగ్రభాగాన నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని నేడు తెలంగాణ రాష్ట్రం ధాన్యరాశులతో సిరిసంపదలతో తొలగుతుందంటే అది కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ చలవే అని హమిదుల్ల నగర్ గ్రామ సర్పంచ్ వట్టెల సతీష్ కుమార్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శంషాబాద్ మండల పరిధిలోని హామీదుల్లా నగర్ లో రైతు వేదిక వద్ద రైతు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులు తెరాస నాయకులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రైతుబంధు రైతు బీమా లబ్ధిదారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం గ్రామ సర్పంచ్ సతీష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్నటువంటి నిర్ణయాలు రైతులను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకుపోతున్నాయని ఆయన అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎంతో బాగా నడుస్తున్నాయని మరోసారి కూడా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు పట్టం కట్టి నాలుగో సారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో కోట్లాది నిధులు వెచ్చించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రగతి పథంలో నియోజకవర్గాన్ని నిలిపిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మండల స్థాయి అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేమూరి సరస్వతి మరణం బాధాకరం..!!

**- సరస్వతి మృతదేహానికి నివాళులర్పించిన యల్లంకి..**



**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** భద్రాద్రిజిల్లా జూలూరుపాడు మండలపరిధిలోని న్యూ కాలనీ కి చెందిన. ప్రయివేటు కళాశాల అధ్యాపకులు వేమూరి కనకయ్య సతీమణి వేమూరి సరస్వతి. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించినారు వారి ఆత్మకు శాంతి కలగాలని బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు పెద్దలు యల్లంకి సత్యనారాయణ మరియు మండల నాయకులు ఇల్లంగి తిరపతి , బుడిపుడి ప్రభాకర్ పనితి వెంకటేశ్వర్లు, ఇల్లంగి జేమ్స్ తదితరులు సరస్వతి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపినారు.

# దళితుల మీద జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకోవాలి

**- ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కనుమరుగు**

**- రాష్ట్రంలో దళితుల పరిస్థితిలు అధోగతిగా మారాయి**

**- లోక్సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ ను కలిసిన దళిత నేత జెల్ పల్లి నరేందర్.**



**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** దళితుల మీద అన్యాయాలు అక్రమాలు దౌర్జన్యాలు అత్యాచారాలు ఎక్కువయ్యాయని ఈ విషయాలపై వెంటనే చర్యలు చేపట్టాలని లోక్సభ మాజీ స్పీకర్ మీరా కుమార్



ని కలిసి దళితుల మీద జరుగుతున్న అన్యాయాలని వివరించారు. హైదరాబాదులోని ఓ కార్యక్రమానికి విచ్చేసిన లోక్సభ మాజీ స్పీకర్ ను రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా దళితుల మీద అన్యాయాలు అక్రమాలు అత్యాచారాలు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని దళితుల మీద ఈ సంఘటనలకు ఎవరు కూడా పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ గా ఇంతవరకు నియమించడం లేదని కేటాయించాల్సిన నిధులు ఇవ్వక ఈ ప్రభుత్వాలు సత్సారం చేస్తున్నాయని తెలిపారు. గతంలో ఎస్సీ కమిషన్ చైర్మన్ ల నియమించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పేదలకు లోన్లు నిధులు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం మాత్రం దళితులను వారికి రావలసిన నిధుల కేటాయింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నరేందర్ తెలిపారు. ఇప్పటికైనా దళితుల మీద జరుగుతున్న నిర్లక్ష్య వైఖరిని వీడి దళితులకు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా నిధులు కేటాయించాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లపై నిరంతర నిఘా -డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి




**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)**రౌడీషీటర్లు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని సమాజంలో జీవించాలని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం గూడూరులోని టూ టౌన్ పోలీసుస్టేషన్లో ఆయన రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లుగా ఉన్న వారి పట్ల నిరంతరం పోలీసు నిఘ ఉంటుందన్నారు. మద్యం సేవించి ఆగడాలు చేయడం, ఎక్కడైనా మితిమీరి ప్రవర్తించినా కఠిన చర్యలు తప్పవన్నారు.

ఏదైనా ఆపద ఎదురైనప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేయడానికి భయపడాల్సిన అవసరం లేదని తెలియజేశారు. పోలీసు వారు ఎల్లప్పుడు తమ రక్షణ కోసమే పాటుపడుతూ ఉంటారని



అన్నారు. ఆకతాయిల వలన గాని, మరే ఇతర వ్యక్తుల వలన గాని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసు వారి సహాయం కోసం 100 కు ఫోన్ చేయాలని కోరారు. మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ స్కూళ్ల వద్ద,కాలేజీలు, రైల్వే స్టేషన్, బస్టాండ్ల వద్ద నిరంతరం మఫ్టీ దుస్తులలో సంచరిస్తూ ఉంటారని తెలిపారు. అదే విధంగా విద్యార్థులు అందరూ కూడా శ్రద్ధగా చదువు కొని ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో చేరి ప్రజలకు సేవ చేస్తూ తమ తల్లిదండ్రులకు మరియు తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

రౌడీషీటర్లు గా నమోదైన వారు చట్టాన్ని చేతిలోకి తీసుకొని తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గూడూరు సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు శనివారం ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు.రౌడీషీటర్ల పై నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు. భూకబ్జాలు సెటిల్మెంట్లు లలో తల దూర్చిన, మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన, చెడు ప్రవర్తనతో, బెదిరింపులకు, ఇతర నేరాలకు పాల్పడే వారిపై చట్ట పరమైన కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని బైన్డోవర్ చేయడం వల్ల వారిపై పోలీస్ నిఘా ఉంటుందని, కాబట్టి వారి కదలికలు, ప్రవర్తన గురించిన విషయాలు తెలుసుకుంటామని ఆయన తెలిపారు. గూడూరు సబ్ డివిజన్ పరిధి లోని ప్రజల శాంతి భద్రతలు కాపాడటం సబ్ డివిజన్ పోలీస్ ముఖ్య ఉద్దేశ్యం అని ప్రజలు ప్రశాంత వాతావరణం లో జీవించే విధముగా పోలీసులు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.చెడు వ్యసనాలకు అలవాటుపడి భవిష్యత్తు నాశనం. చేసుకోవద్దని ప్రవర్తనలను మార్చుకొని ప్రశాంత జీవతం గడపాలని ఆయన సూచించారు. ప్రశాంతంగా ఉండే ఏలాంటి అల్లర్లు లేకుండా బతికే వారిని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీ షీట్ తొలగించేందుకు ప్రయత్నిస్తామన్నారు.ఈ సందర్భంగా రౌడీషీటర్ల జీవన విధానం, వారి చిరునామాల పై ఆరా తీసి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఐ వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.

# నకిలీ విలేఖరులకు కొమ్ము కాస్తే సహించం

**-జర్నలిస్ట్ కాలనీ లో అక్రమాలను ప్రోత్సాహిస్తే ఉద్యమిస్తాం**

**-గూడూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట జర్నలిస్ట్ ల నిరసన**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)**గూడూరు జర్నలిస్ట్ కాలనీలో అక్రమాలను ప్రోత్సాహించేలా కొందరు అధికారులు, నాయకులు వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు జర్నలిస్ట్ లు పెద్ద సంఖ్య లో శాంతి యుతం గా ధర్నా కార్యక్రమం నిర్వహించారు."జర్నలిస్ట్ ల ఐక్యత వర్థిల్లాలి అంటూ"నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గూడూరు జర్నలిస్ట్ హౌసింగ్ %డ%వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ గూడూరు లో కొందరు ముఠా గా ఏర్పడి జర్నలిస్ట్ కాలనీ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడడమే కాకుండా కొన్ని స్థలాలను కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జర్నలిజం తో ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులను నకిలీ ఐడీ కార్డులు సృష్టించి నిజమైన జర్నలిస్ట్ లను వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రద్దు చేసిన ఎన్ ఓ సీ లను చూపి తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు.అటువంటి నకిలీ విలేకరులకు మున్సిపల్ కమీషనర్,ఓ రాజకీయ నాయకుడు కొమ్ము కాయడం సిగ్గుచేటు అన్నారు. నకిలీ విలేఖరులను ప్రోత్సహించి జర్నలిస్ట్ కాలనీ లో వివాదాలు సృష్టించి అక్రమాలకు పాల్పడాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. దశల వారీ ఉద్యమాలతో నకిలీ విలేఖరులకు సహకరిస్తున్న అదృశ్య శక్తులకు గుణపాఠం చెబుతామన్నారు. లిఅనంతరం గూడూరు డీ ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి, సీఐ వెంకటేశ్వరరావు లను కలసి నకిలీ విలేకరుల పై ఫిర్యాదు చేశారు.ఈకార్యక్రమంలో గూడూరు జర్నలిస్ట్ హౌసింగ్ అండ్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ నాయకులు చిరువెళ్ల సునీల్ కుమార్, షేక్ జమాలుల్లా,ఇసకపల్లి శివ ప్రసాద్, గుంటమడుగు సుబ్బారామ రాజు, మల్లవరపు మనోహర్ రెడ్డి, శ్రీపతి రమేష్, ఉడతా శరత్ యాదవ్,మీజూరు మల్లిఖార్జున రావు,ఆత్మకూరు సురేష్,లేబాక సతీష్, మందా ప్రభుదాస్, ప్రసాద్,రఘు,రసూల్, భవాని శంకర్,సయ్యద్ సలీం, సుబ్రహ్మణ్యం,రమేష్, మంగళపూరు శ్రీనివాసులు,కిషోర్ నాయుడు, నిరంజన్,చేగు ప్రసాద్,సిరాజ్, నాగరాజు, లక్ష్మణ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**-అంబరానంటిన సంబరాలు**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్ )**గూడూరు మాజీ శాసన సభ్యులు,పాశిం సునీల్ కుమార్ జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం గూడూరు పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాస రావు అధ్యక్షతన నాయకులు కార్యకర్తలు కలసి భారి కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ...మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయం నందు వారి జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాల ఆనందంగా ఉందని అన్నారు.శాసన సభ్యులుగా ఉన్నపుడు నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంతో కష్టపడ్డారు.ఇపుడు ప్రతిపక్ష నేతగా ఉంటూ ప్రజలకు, కార్యకర్తలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి సహాయం చేసే గొప్ప వ్యక్తి సునీల్ కుమార్ అని అన్నారు.రాబోయే ఎలక్షన్లలో సునీల్ కుమార్ ని గెలిపించుకుని , గూడూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని , వారికి వారి కుటుంబసభ్యులకు ఆ భగవంతుడు అష్టైశ్వర్యాలను , ఆయురారోగ్యాలను అందించాలని మనస్ఫూర్తిగా నాయకులు కార్యకర్తలు అభిమానులు కోరుకుంటున్నాం అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా నియోజవర్గం లోని ప్రతి పంచాయతి లో నాయకులు, కార్యకర్తలు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు అని అన్నారు.

గూడూరు పట్టణంలో టవర్ క్లాక్ సెంటర్ నందు భారి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.గమళ్ళ పాలెం నందమూరి తారక రామారావువిగ్రహం వద్ద యువత అధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మై ఫ్రెండ్ అసోసియేషన్ ఆశ్రమం నందున్న పేదలకు దుప్పట్లు మరియు అన్నదాన కార్యక్రామం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు తాతపూడి ఇస్రాయెల్ కుమార్, మహిళలు గుండాల లీలావతి, మట్టంశ్రావని రెడ్డి,గుండాల శ్రీదేవి,పట్టణ ప్రధానకార్యదర్శి నిమ్మకాయల నరసింహులు, చంద్ర మౌళి, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎసుపాక పెంచలయ్య, పట్టణ బిసి ఎస్సి సెల్ అధ్యక్షులు శివ ప్రసాద్ గౌడ్, పల్లి కోటేశ్వర రావు, యువత వేముల సునీల్, గుండాల సందీప్, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు, అభాగ్యులకు జిల్లా పోలీస్ చేయూత: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పునస్కరించుకొని రోజు వారి కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరాశ్రయులను గుర్తించి వారితో మాట్లాడి వారికి నూతన దుస్తులు అందించి వారికి హెయిర్ కటింగ్ చేపించి జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో మాట్లాడి అనాధాశ్రమంలో చేర్పించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారు హాజరై 10 మంది నిరాశ్రయులకు నూతన దుస్తులు అందజేసి వారితో మాట్లాడి మేము అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు.అదేవిధంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలలో నిరాశ్రయులకు చేయూత అనే కార్యక్రమాన్ని నిర్వహించి వారితో మాట్లాడి సుమారు 40 మంది నిరాశ్రయులకు నిత్యావసర సరుకులు, పండ్లు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పునస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని, స్నేహపూర్వక విధానాన్ని, సమర్థవంతమైన సేవలను వివరించే విధంగా కార్యక్రమాలు నిరహిస్తున్నామని ఈ రోజు నుండి 22 తేదీ వరకు ప్రతి రోజు ఒక కార్యక్రమం నిరహిస్తున్నామని అందులో భాగంగా ఈ రోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల లో సుమారు 40 మంది నిరాశ్రయులను, నిరుపేదలను గుర్తించి వారికి దుస్తులు, పండ్లు అందించి వారి కోరిక మేరకు వారిని అనాధాశ్రమంలో చేర్పించేలా జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో మాట్లాడి చర్యాలు తీసుకోవడం జరిగిందన్నారు.రేపు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పునస్కరించుకొని రేపు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పోలీస్ భారీ ర్యాలీలో, వివిధ కార్యక్రమాలలో ప్రజలు, యువకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు..ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్ర చారి, రవికుమార్, సి.ఐ లు అనిల్ కుమార్, కరుణాకర్, ఆర్.ఐ రజినీకాంత్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రగతి" ప్రతిబింబించే అంశంతో కూడిన ఉర్దూ, తెలుగు కవితలకు ఆహ్వానం

**- కనిష్టంగా 20 పంక్తులు, గరిష్ఠంగా 26 పంక్తులకు మించకుండా కవితలు పంపాలి**

**- జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం**




**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)**తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సాహిత్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో ఈ నెల 11వ తేదీన కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి దశరథం తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సిరిసిల్ల పట్టణంలోనీ జిల్లా గ్రంథాలయంలో నిర్వహించే ఈ కవి సమ్మేళనం ఈ నెల 11 వ తేదీన ఉదయం 10.00 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు.కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. కవులు తమ తెలుగు, ఉర్దూ కవితలు కనిష్టంగా 20 పంక్తులు , గరిష్ఠంగా 26 పంక్తులు మించకుండా ఉండాలన్నారు. కవితాంశం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించే సాహిత్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రగతి పూరితమైన కవితాంశంతో ఉండాలన్నారు. పంపించే కవితలు ఇంతకు ముందు దినపత్రికలో, వారపత్రికలో, పుస్తకాలలో ప్రచురించబడి ఉండకూడదన్నారు.

ఆసక్తి గల కవులు తమ కవితలను ఈ నెల 7 వ తేదీ సాయంత్రం 4.00 గంటల్లోగా డి పి ఆర్ ఓ కార్యాలయం టైపిస్ట్ కె. కవిత వాట్సాప్ నంబర్ 9908922301 కు తమ పేరు, చిరునామా, మొబైల్ నెంబర్ తో సహా పంపాలని కోరారు.

కవులు తమ కవితలను పంపించేటప్పుడు వాట్సప్ లో టైప్ చేసి పంపాలి లేదా రాత స్పష్టంగా అర్థం అయ్యేలా ఉండాలన్నారు. కవితల ఎంపికలో నిర్వాహకులదే తుది నిర్ణయమని అన్నారు.

ఈ విషయంలో ఏలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావుండదన్నారు. ఎంపిక కాబడిన కవులకు వాట్సాప్ ద్వారా గాని ఫోన్ ద్వారా గాని సమాచారం తెలియజేయబడుతుందనీ తెలిపారు.

నిర్వాహకులు ఎంపిక చేసిన కవులకు మాత్రమే తమ కవితలను చదివే అవకాశం ఉంటుందని జిల్లా పౌర సంబంధాల అధికారి దశరథం పేర్కొన్నారు. కవి సమ్మేళనంలో కవితలు చదివేందుకు ఎంపిక కాబడిన కవులు సిరిసిల్ల పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించే కవి సమ్మేళనంకు నిర్దేశిత సమయాకంటే అరగంట ముందు రావాలని డిపిఆర్ఓ విజ్ఞప్తి చేశారు.

సాధించిన ప్రగతి స్ఫూర్తిగా మరిన్ని గొప్ప విజయాలు సాధిద్దాం

ముందస్తు నాట్లే మేలు

## ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలి

**- ధాన్యం కొనుగోలు కు స్పెషల్ డ్రైవ్**



**సిరిసిల్ల ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం వ్యవసాయ రంగంలో సాధించిన స్ఫూర్తితో మనందరం సమిష్టిగారానున్న రోజుల్లో మరిన్ని గొప్ప విజయాలు సాధిద్దామని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగంలో చేసిన అభివృద్ధిని, రైతు సంక్షేమ పథకాలను ఆయా గ్రామాల్లోని రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ ముద్రించిన మన "తెలంగాణ దేశానికి అన్నపూర్ణ", " పంటలను నెల ముందస్తుగా సాగు చేద్దాం" అనే ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. రైతులకు పంపిణీ చేశారు. తంగళ్ళపల్లి మండలం తంగళ్ళపల్లి బద్దెనపల్లి క్లస్టర్ రైతు వేదిక , ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి క్లస్టర్ రైతు వేదికలో జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి పాల్గొని జిల్లా రైతులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చింది అన్నారు. దశాబ్ది వేడుకల్లో రైతు దినోత్సవం జరపడం వ్యవసాయం కు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనం అన్నారు.సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, సాగుకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ తో పాటు రైతుల సంక్షేమ, అభివృద్ధిని కాంక్షించి దేశంలోనే ఎక్కడా లేని విధంగా రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతులు మోడల్, శాస్త్రీయ విధానంలో సాగును చేపట్టేందుకు వీలుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో సలహాలు సూచనలు ఇప్పించేందుకు, రైతులు వ్యవసాయ అభివృద్ధి పై సమాలోచనలు జరిపేందుకు రైతు వేదికలను నిర్మించింది అన్నారు. జిల్లాలో మొత్తం 57 క్లస్టర్ రైతు వేదికలను నిర్మించి 57 మంది యువ వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించింది అన్నారు.సిఎం కేసిఆర్ ప్రత్యేక చొరవతో కరువునేలగా అల్లాడిన తెలంగాణ ఇవాళ దేశానికి బువ్వపెట్టే అన్నపూర్ణగా మారిందన్నారు. రైతన్నకు అందిస్తున్న ప్రభుత్వ పథకాల వల్లనే రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండు పంటలు పండి ధాన్యం ఉత్పత్తి అనేక రెట్లు పెరిగి సేకరించడం, నిల్వల కోసం స్థలాలను వెతుక్కునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రతి సీజన్లో ఒక రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఒక లక్ష 80 వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారని, రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యంకు పైగా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.ముందస్తు నాట్లే మేలుయాసంగి సీజన్లో బ్రోకెన్ రైస్ లేకుండా చూడడం, వడగండ్ల వల్ల కలిగే నష్టాన్ని తప్పించాలనే ఉద్దేశంతో ప్ర భుత్వం సీజన్లను ముందుకు జరపాలని నిర్ణయించిందన్నారు.

ప్రస్తుతం రెండు సీజన్ లలో పంటను రైతులు ఒక నెల ముందుకు జరిపితే రైతులకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలి సాగునీటి సౌకర్యం మెరుగుపడటం వల్ల రైతులందరూ వారొక్కటే సాగుకు చేయడం కాకుండా పంట మార్పిడిలను చేపట్టడం వల్ల రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారుతుంది అన్నారు సుస్థిర ఆదాయం చేకూరుతుందన్నారు. ముఖ్యంగా అత్యధిక డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్ పంటను రైతులు సాగు చేయాలన్నారు. రైతులకు కావాల్సిన మొక్కలను, డ్రిప్ కు రాయితీ తో పాటు మార్కెటింగ్ కు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయంగా ఉంటుందన్నారు. ధాన్యం కొనుగోలు కు స్పెషల్ డ్రైవ్రాజన్న సిరిసిల్ల జిల్లాలో దాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వచ్చే రెండు ,మూడు రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో క్లోజ్ చేస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ రైతులను, ఆయిల్ ఫాం సాగు కు ముందుకు వచ్చిన రైతులను శాలువాతో సన్మానించారు.కార్యక్రమాలలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, స్థానిక మండల ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కలిసి వచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

### – తెలుగురాష్ట్రాల ఎన్నికల్లో కీలక హామీగా ఫ్రీ బస్ జర్నీ



**హైదరాబాద్ :** కర్ణాటక ఎన్నికల్లో సంచలన విజయాన్ని సాధించిన కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చిన ఎన్నికల హామీల్లో ఒకటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఈ నినాదం మహిళల్ని పెద్ద ఎత్తున ఆకర్షించటమే కాదు.. దీనికి అయ్యే ఖర్చుతో పోలిస్తే.. మిగిలిన సంక్షేమ కార్యక్రమాలకు భారీగా ఖర్చు పెట్టాల్సి వస్తుందన్న మాట వినిపిస్తోంది. ఖర్చు తక్కువ.. ప్రచారం ఎక్కువ. దీనికి తోడు మహిళల మనసుల్ని దోచుకోవటం ద్వారా.. వారి ఓట్లను ఖాయంగా పొందొచ్చన్న భావన ఇప్పుడు ఏపీలోని రాజకీయ పార్టీల ఆలోచనగా చెబుతున్నారు.దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలు చేసే సంక్షేమ పథకాలు భారీగా ఉంటాయన్న సంగతి తెలిసిందే. వినూత్నంగా.. ఒక సెక్షన్ ఓటర్ల మనసుల్ని దోచేందుకు ఉచిత బస్సు ప్రయాణం హామీ పనికి వస్తుందన్న భావన ఎక్కువ అవుతోంది. కర్నాటకల ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఈ హామీ ఎన్నికల విజయంలో కీలకంగా మారిన నేపథ్యంలో.. రానున్న ఏడాది వ్యవధిలో జరిగే తెలంగాణ.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ హామీ కీలకంగా మారుతుందని చెబుతున్నారు.ఫ్రీ అన్న ఉద్దేశంతో మహిళలు అదే పనిగా బస్సుల్లో ప్రయాణించే వీలు ఉండదని.. మిగిలిన సంక్షేమ పథకాలు కొన్ని వర్గాలకు.. కొందరికి మాత్రమే పరిమితం కావటం.. అందుకు భిన్నంగా మహిళలు మొత్తానికి ఈ పథకం అమలు కావటం.. ఆ వర్గం వారి ఓట్లను ఆకర్షించే వీలుందని చెబుతున్నారు. మొత్తం ఓట్లలో యాభైశాతానికి కాస్త అటు ఇటుగా ఉండే నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ హామీ ఖాయమని చెబుతున్నారు. కర్ణాటకలో ఇచ్చిన హామీకి కాస్తంత అప్ గ్రేడ్ చేసి.. పెద్ద వయస్కులకు (60 ఏళ్లు దాటిన వారికి) ఉచిత ప్రయాణం అని పేర్కొంటే.. మరింత త్వరగా ఆకర్షించే వీలు ఉంటుందంటున్నారు.స్లీపర్.. ఏసీ బస్సుల్లోనూ ఈ వర్గాల వారికి యాభై శాతం రాయితీ ఇస్తామని చెబితే.. పెద్ద ఎత్తున ఓట్లు పడేందుకు వీలు ఉంటుందన్న మాట వినిపిస్తోంది. రోడ్డు రవాణా సంస్థను సమర్థంగా నడపాలే కానీ ఈ ఉచిత హామీతో ప్రభుత్వం మీద పడే భారం తక్కువే అన్న మాట వినిపిస్తోంది. మొత్తంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉచిత బస్సు ప్రయాణ హామీని రాజకీయ పార్టీలు ప్రకటించేందుకు వీలుగా చర్చలు జరుగుతున్నట్లుగా చెబుతు?న్నారు. ఇప్పటికే ఏపీ విపక్ష నేత.. టీడీపీ అధినేత చంద్రబాబు మహానాడు సందర్భంగా ప్రకటించిన ఉచితాల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రకటించటం తెలిసిందే.

# రైలు ప్రమాదం దురదృష్టకరం

**విశాఖపట్నం** ఒడిస్సాలో జరిగిన రైలు ప్రమాదం దురదృ ష్టకరమని వాల్తేర్ డివిజన్ డీఆర్ఎం అనూప్ కుమార్ సత్పతి అన్నారు. ఒడిశా ఘోర రైలు ప్రమాదంలో ఎలాంటి మానవ తప్పిదం ఉండే అవకాశం లేదని, సాంకేతిక సమస్య ఉండే అవకాశం ఉందని చెప్పుకొ చ్చారు. భారతీయ రైల్వేలో ఇది అతి పెద్ద ప్రమాదమ న్నారు. పూర్తిస్థాయిలో రి స్టోర్ కావటానికి మరొక 24 గంటలు సమయం పడుతుందని తెలిపారు. కోరమం డల్ ఎక్స్‌ప్రెస్లో గాయాలు కాకుండా ఉన్నటువంటి మిగతా వారిని, స్వల్ప గాయాలైన వారిని మరో ట్రైన్లో తీసు కువస్తున్నట్లు చెప్పారు. సాయంత్రానికి వారు విశాఖ చేరుకుంటారని, చివరి డెస్టినేషన్ వరకు ట్రైన్ వెళు తుందని డీఆర్ఎం అనూప్ కుమార్ సత్పతి వెల్లడిం చారు.బాలాసోర్ రైల్ దుర్ఘటనలో 110 మంది విశాఖ వాసులున్నారని,వారిని సురక్షితంగా తీసుకు వచ్చేందు కు ప్రత్యేక ట్రైన్ ని వైజాగ్ నుంచి పంపుతు న్నామని చెప్పారు. 18 ట్రైన్లు రద్దు చేసామని,18 ట్రైన్ ల రూట్ మార్చామని వాల్తేర్ డి ఆర్ ఎమ్ అనూప్ కుమార్ తెలిపారు.

# గోదావరి హారతి యాత్రను విజయవంతం చేయండి

### – జూన్ 3 నుండి 8 వరకు యాత్ర గోదావరి హారతి
### – రాష్ట్ర కో-కన్వీనర్, రూట్ ఇన్చార్జ్ వెంకటరమణ

**జగిత్యాల :** గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జూన్ 3 నుండి 8వ తేదీ వరకు గోదావరి హారతి యాత్రను విజయవంతం చేయాలని గోదావరి హారతి రాష్ట్ర కో-కన్వీనర్, రాష్ట్ర రూట్ ఇన్చార్జ్ క్యాతం వెంకటరమణ కోరారు. శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో క్యాతం వెంకటరమణ మాట్లాడారు. గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జూన్ 3న నిజామాబాద్ జిల్లా కందకుర్తి నుండి ప్రారంభమై జూన్ 8 వరకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం చేరుకుంటుందని వెంకటరమణ తెలిపారు. బిజెపి జాతీయ నాయకులు గోదావరి హారతి వ్యవస్థాపక చైర్మన్ పి.మురళీధర్ రావు నేతృత్వంలో ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. జల వనరుల పరిరక్షణ దిశలో ప్రజలను సమాయత్తం చేయడంతో పాటు నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరాన్ని ఈ యాత్ర సందర్భంగా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. మన రాష్ట్రంలో ఐదు జిల్లాల గుండా ప్రవహిస్తున్న గోదావరి జల వనరులను కలుషితం కాకుండా చేపట్టవలసిన చర్యలను వివరిస్తూ యాత్ర కొనసాగుతుందన్నారు. 6 రోజులపాటు సుమారు 800 కిలోమీటర్ల వరకు గోదావరి తీర ప్రాంతాలలోని 285 గ్రామాల గుండా యాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. జగిత్యాల జిల్లాలో జూన్ 5 సోమవారం ఇబ్రహీంపట్నం మండలం కొండాపూర్ లో ప్రవేశించి ధర్మపురిలోని రాయపట్నం వద్ద ముగుస్తుందని, అనంతరం మంచిర్యాల జిల్లాలో ప్రవేశిస్తుందన్నారు. జూన్ 5న సాయంత్రం ధర్మపురి లోని గోదావరి నదీమ తల్లికి హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని ప్రాంత సంపర్క్ కో కన్వీనర్ వేముల సంతోష్, విశ్వహిందూ పరిషత్ నగర ఉపాధ్యక్షుడు తౌటు రామచంద్రం, కందుకూరి నారాయణ, నెల్లి చందు తదితరులు ఉన్నారు

# బ్యాటరీ వాహనాలను ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి, కార్యనిర్వహణాధికారి



**శ్రీశైలం** భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం ఉచితంగా బ్యాటరీ వాహన సదుపాయాన్ని కల్పిస్తోంది.కాగా శనివారం రోజు జూన్ 3వ తేదీ ఉదయం గౌరవ ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయశాఖామాత్యులు కొట్టు సత్యనారాయణ ఆలయ పశ్చిమమాడవీధిలో అమ్మవారి ఆలయం వెనుకభాగంలో ఈ ఉచిత సదుపాయాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ ఉచిత సదుపాయానికి అయిదు వాహనాలను వినియోగించబడుతున్నాయి. వీటిలో మూడు వాహనాలు పంచమఠాల సందర్శనకు వినియోగించబడుతుండగా, మరో రెండు వాహనాలను ఆర్టీసి బస్టాండ్ నుంచి క్షేత్రపరిధిలోని పలు ముఖ్య ప్రాంతాలకు నడుపబడుతున్నాయి.సామాన్య భక్తుల కోసం ఏర్పాటు చేయబడిన పంచమఠాల సందర్శనలో ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం, మహిషాసురమర్ధని ఆలయం, హేమారెడ్డి మల్లమ్మ మందిరం, దేవస్థానం గోశాల, బయలు వీరభద్రస్వామి ఆలయం, అంకాళమ్మ ఆలయాలనుసందర్శించవచ్చు.అదేవిధంగా వృద్ధులకు మరియు దివ్యాంగుల కోసమై ఆర్టీసీ బస్టాండ్ నుంచి సిఆర్ఓ ఆఫీస్, గంగా- గౌరీ సదన్, మల్లికార్జునసదన్, క్యూకాంప్లెక్స్ వరకు ఈ వాహన సదుపాయం కల్పించబడింది. కాగా శనివారం రోజు జరిగిన ఈ బ్యాటరీ వాహనాల కార్యక్రమములో ముందుగా బ్యాటరీ వాహనాలకు గౌరవ ఉపముఖ్యమంత్రివర్యుల చేతుల మీదుగా పూజాధికాలు జరిపించబడ్డాయి. అనంతరం ఉపముఖ్యమంత్రివర్యులు జెండాను ఊపి ఈ వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి ఎస్. లవన్న, శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు హెచ్ వీరయ్యస్వామి, శ్రీ అమ్మవారి ప్రధానార్చకులు పి.మార్కండేయశాస్త్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వి.రామకృష్ణ, ఎం.నరసింహారెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు (ఇ/సి) పి. చంద్రశేఖరశాస్త్రి, అసిస్టెంట్ ఇంజనీర్లు ప్రణయ్, సంబంధిత గుమాస్తా పి. దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికను వేధించిన
# యువకుడికి పోలీసుల కౌన్సిలింగ్



**అనకాపల్లి** అనకాపల్లి జిల్లా కోటవురుట్ల లో ఒక యువకుడు మైనర్ అమ్మాయి వెంటపడి వేధించాడు. దాంతో బాలిక తల్లిదండ్రులు గుర్తుతెలియని వ్యక్తి తమ కూతురును వేదిస్తున్నాడని దిశ సెల్ కు కాల్ చేసి పిర్యాదు చేసారు.

మైనర్ అమ్మాయికి తరచూ ఫోన్ చేసి వేదిస్తున్న యువకుడు ప్రసాద్ గా పోలీసులు గుర్తించారు. నిందితుడు ప్రసాద్ కోటవురుట్ల గ్రామంలోనే ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. పోలీసుల సమక్షంలో ప్రసాద్ ను అమ్మాయి తల్లిదండ్రులు, బంధువులు నిలదీసారు. తానే ఫోన్ చేసి వేదించినట్లు పోలీసులు, పెద్దల సమక్షంలో ప్రసాద్ ఒప్పుకున్నాడు. అమ్మాయి తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రసాద్ కు దిశ పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మరొకసారి అమ్మాయిని వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రసాద్ ను హెచ్చరించారుర.

# శ్రీవారి ఆలయం తరహాలో స్థానికాలయాల్లో పరిశుభ్రత

### – అధికారులకు జేఈవో వీరబ్రహ్మం ఆదేశం



**తిరుపతి** తిరుమల ఆలయం తరహాలో ఇతర టీటీడీ ఆలయాలు, సమాచార కేంద్రాల్లోని ఆలయాల్లో పారిశుధ్య నిర్వహణ ఉండాలని జేఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఆలయాల నిర్వహణ,అభివృద్ధి అంశాలపై శనివారం అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మం మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ళు, ఇతర వ్యర్థాలను ఎప్పటి కప్పుడు తొలగించి ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భక్తులు సైతం పారిశుధ్య నిర్వహణను అభినందించేలా ఉండాలని చెప్పారు. ఇందుకు సంబంధించి శ్రీవారి సేవకుల ద్వారా ఫీడ్ బ్యాక్ తెప్పించుకోవాలని ఆయన సూచించారు. సమాచార కేంద్రాల్లోని ఆలయాల అధికారులు ప్రతి వారం సమీక్ష జరపాలన్నారు. పూలు, పండ్లు, ఇతర దినుసులు సమీకరించుకోవడం, ప్రసాదాల వితరణ, సేవలు, దర్శన వేళల గురించి ఇందులో చర్చించి ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఆలయాల ఆవరణంలో ఉన్న పురాతన చెట్లలో పడిపోయే వాటిని గుర్తించి డి ఎఫ్వో కు తెలియజేయాలని చెప్పారు. శిథిలా వస్థకు చేరిన భవనాలు ఉంటే వాటిని తొలగించడానికి ప్రతిపాదనలు పంపాలని జేఈవో చెప్పారు. విద్యుత్ లైన్ల ద్వారా కూడా ప్రమాదాలు జరక్కుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జనవరి నుండి సమాచార కేంద్రాల ఆలయాలకు ధన, వస్తు రూపంలో వచ్చిన విరాళాల రికార్డులు అధికారులకు పంపాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి ఆలయాలకు వచ్చే భక్తులు సులువుగా చేరుకునేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను జేఈవో ఆదేశించారు. ఆలయాల ప్రహరీ గోడ చుట్టూ పూలకుండీలు ఏర్పాటు చేయాలని, పుష్కరిణి పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఉభయ దారులతో చర్చించి ఆలయాల్లో అన్నదానం చేసేలా వారిని ప్రోత్సహించాలని శ్రీవీరబ్రహ్మం సూచించారు. ఆలయాల ప్రత్యేకాధికారులు, డెప్యూటీ ఈవోలు సమావేశంలో పాల్గొన్నారు.

# కమలాపురంలో టీడీపీ నేతపై హత్యాయత్నం



**కడప** కమలాపురంలో టీడీపీ నేతపై దాడి జరిగింది. టీడీపీ నాయకుడు కాశీభట్ల సాయినాథ్ శర్మ అనుచరుడు జనార్దన్ రెడ్డి పై హత్యాయత్నం జరిగింది. జంగంపల్లె కు చెందిన జనార్ధన్ రెడ్డిని హత్య చేసేందుకు వైసీపీ నేత పుత్తా నిత్యానందరెడ్డి ప్రయత్నించినట్లు ఆరోపణ. దాడిలో జనార్ధన్ రెడ్డి తృటిలో తప్పించుకున్నారు. కమలాపురం పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేసాడు. హత్యయత్నానికి పాల్పడిన నిత్యానందరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలంటూ కమలాపురంలో టీడీపీ నేతలు నిరసనకు దిగారు.

# గుడి గోడను ఢీకొన్న బస్సు.. ప్రయాణికులు సురక్షితం

**పల్నాడు** పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లిలో శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. చీరాల నుంచి హైదరాబాద్ వెళ్తుండగా మార్గమధ్యలో బస్సు అదుపుతప్పి వేణుగోపాలస్వామి దేవాలయం గోడను ఢీకొట్టింది. సెంటర్‌లోని మలుపు దగ్గర లారీని తప్పించబోయి బస్సు దేవాలయంలోకి దూసుకెళ్లింది. అర్ధరాత్రి సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 49మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే వారంతా ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ నుంచి సురక్షితంగా బయటపడ్డారు. బస్సులోని ప్రయాణికులు అంతా సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# మావోయిస్టు కొరియర్లు అరెస్టు

**ములుగు** పేలుడు పదార్థాలతో పాటు ఇద్దరు మావోయిస్టు కొరియర్లను పోలీసులు అరెస్టు చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఎస్పీ గౌస్ ఆలం వివరాలను వెల్లడించారు. మావోయిస్టు పార్టీతో సంబంధం కలిగిన వ్యక్తులు వెంకటాపురం(నూగూరు) మండలం చెలిమలలో పేలుడు పదార్థాలను అమర్చుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పేరూరు ఎస్సై సిబ్బందితో అక్కడికి వెళ్లారు.పోలీసులను చూసిన మావోయిస్టు కొరియర్లు తప్పించుకునే ప్రయత్నించగా, వారిలో ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం పూజారి కాంకేర్ గ్రామం ఊసూరు బ్లాక్‌కు చెందిన మడివి దేవ దేవయ్య, కిక్కిడి హు అలియాస్ రా అలియాస్ ఊరడు అలియాస్ మండకం ఉన్నారు. వీరిద్దరు పోలీస్‌లను హతమార్చాలనే ఉద్దేశంతో పేలుడు పదార్థాలను అమర్చారన్నారు. వీరి నుంచి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. సమావేశంలో ఓఎస్డీ అశోక్‌కుమార్, సీపీఎస్ సీఐ శివప్రసాద్, వెంకటాపురం ఎస్సై తిరుపతిరావు, పేరూరు హరీశ్ పాల్గొన్నారు.

# చెట్లు ప్రగతికి మెట్లు...



**నంద్యాల** స్థానిక నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్లో నంద్యాల స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ లో వందల సంవత్సరాలనుండి వున్నా ఒక మహా వృక్ష రాజుని బ్యాంక్ అధికారులు నేల కూల్చారు.... ప్రభుత్వాలు మొక్కలను పెంచండి... చెట్లను కాపాడండి అని చెప్తుంటే ప్రభుత్వ అధికారులే ఇలా ప్రకృతిని నాశనం చేస్తుంటే ప్రజలు ఇలాంటి వాటిని ఏ విదంగా అర్థం చేసుకోవాలి.... ఇలా మహా వృక్షలు నేల కూలుతుంటే ఫారెస్ట్ అధికారులు చోద్యం చూస్తున్నారా... కొన్ని సంవత్సరాల క్రితం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు బ్యాంక్ ముందు వున్నా ఇలాంటి మహా వృక్షన్ని నేల కూల్చారు..... అదే మన పక్క రాష్ట్రం కర్ణాటకలోని బెంగళూరుల నగరంలో అయితే చెట్లు నరికితే శిక్ష వేస్తారు మన ఇంటి దగ్గరలోని చెట్టు నరకడానికి కూడా గవర్నమెంట్ పర్మిషన్ తీసుకున్న తర్వాతనే చెట్టు నరకాలి ఎందుకంటే చెట్లు మన ప్రగతికి మెట్లు, ఎండలో సేద తీరడానికి, బొగ్గు మంటున్న భానుడి వేడిని తగ్గించడానికి, చల్లదనాన్ని ఇవ్వడానికి, వర్షాలు సమృద్ధిగా పడాలంటే చెట్లు మనకెంతో ఉపయోగపడతాయి. అందుకే బెంగళూరు మహానగరం లాంటి పట్టణాలలో ఎంత ఎండాకాలమైనా చల్లటి వాతావరణాన్ని మనకు అందిస్తుంది వర్షాలు పుష్కలంగా కురుస్తున్నాయి. అలాంటిది మన నంద్యాల జిల్లాలో ఎండలు విపరీతంగా పెరిగిపోయిన కారణంగా భానుడి వేడికి తట్టుకోలేని పరిస్థితి వచ్చిందంటే ఇలా ఉన్న చెట్లని నరికి వేస్తే మనకు మన భావితరాలకు మనం ఏం సందేశం ఇస్తాం అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఒక్కసారి ఆలోచించండి. కావున ఇలాంటి అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరడమైనది.

# సర్వజన వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసినజిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్




**నంద్యాల** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం నంద్యాల పట్టణంలోని సర్వజన వైద్యశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియ తిరిగి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు సంరక్షణ వార్డును పరిశీలించి అక్కడ తల్లి బిడ్డలకు అందుతున్న సేవల గురించి ఆరా తీస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆపరేషన్ థియేటర్ లో అందుతున్న సేవలగురించి తెలుసుకుంటూ పేషెంట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆర్థో వార్డు, ఆరోగ్య శ్రీ వార్డు, జనరల్ వార్డులను తనిఖీ చేస్తూ రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రికి కేటాయించిన సోలార్ సిస్టంను కలెక్టర్ తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే డయోగ్నస్టిక్, ఫార్మసీ కేంద్రాలను పరిశీలిస్తూ అత్యవసరైన మందులను ఏపిఎంఎస్ఐడిసి నుంచి తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమములో సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ వరప్రసాద్, డా. మహబూబ్ బాష, ఆర్ యంఓ హరి, డీఎంహెచ్వో డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా. జఫ్రుల్లా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేసి తదితరులు పాల్గొన్నారు.

# డోన్ డిప్యూటీ డి ఈ ఓ గా సుధాకర్ రెడ్డి

**డోన్** డోన్ డిప్యూటీ డి ఈ ఓ గా కె సుధాకర్ రెడ్డి శనివారం భాద్యతలు చేపట్టారు, స్థానిక డిప్యూటీ డి ఈ ఓ కార్యాలయం లో శనివారం మధ్యాహ్నం చేపట్టారు, అనంతరం డోన్ డివిజనల్ స్థాయి యం ఈ ఓ లతో సమావేశం ఏర్పాటు చేశారు

ఈ సందర్భంగా అయన మాట్లాడతూ డివిజనల్ స్థాయి వివిధ పాఠశాలలో సబ్జెక్ట్ ఉపాధ్యాయుల వేకెన్సీ విషయం తెలుసుకొన్నారు, పాఠశాల లో నాడు నేడు పనుల గురించి అడిగి తొందరగా పనులను పూర్తి చేయించాలని సూచించారు,ఈ కార్యక్రమం లో డోన్ యం ఈ ఓ ప్రభాకర్, ప్యాపిలీ యం ఈ ఓ శ్రీనివాసులు, బేతంచెర్ల యం ఈ ఓ సోమశేఖర్, బనిగానపల్లి యం ఈ ఓ స్వరూప,ఔక్ యం ఈ ఓ శ్రీధర్ రావ్, కొలిమిగుండ్ల ఖాన్, కోయిలకుంట్ల యం ఈ ఓ తిమ్మారెడ్డి, సంజామల యం ఈ ఓ సుక్క నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దిగుబడి పెరిగింది

### – మంత్రి ఎర్రబెల్లి



**వరంగల్** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ రోజు రైతు దినోత్సవం సందర్భంగా ఎనుమాముల మార్కెట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, ఆరూరి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, సీపీ రంగనాథ్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గోన్నారు.మంత్రి మాట్లాడుతూ గతంలో నిత్యం కరెంటు కోతలతో మోటర్లు కాలిపోయేవి, ఐదు గంటల కరెంటు కూడా సక్రమంగా ఇవ్వలేని పరిస్థితి. గతంలో బోర్లు కూడా పడని నేలలో కాలేశ్వరం ప్రాజెక్టు వల్ల భూగర్భ జలాల పెరిగాయి. దేశం లో 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. ఒకప్పుడు రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తే... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జిల్లాలో మూడు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి పెరిగింది. 57,801 కోట్ల రూపాయల రైతుబంధు ఇప్పటివరకు ఇచ్చాం. 4,339 కోట్ల రూపాయలు రైతు బీమా ఇచ్చాం. రైతులందరూ తెలంగాణ రాకముందు ఎలా ఉంది? తెలంగాణ వచ్చిన తర్వాత పరిస్థితి ఎలా ఉందో మీరే బేరీజు వేసుకోవాలి. రైతు లు పండించిన ప్రతీ గింజ కొంటున్నాము.జూన్ 15 లోపు అలాగే నవంబర్ 10 లోపు నాట్లు వేసుకుంటే... అకాల వర్షం వల్ల పంట నష్టం అవ్వదు. రైతులు ఈ దిశగా ఆలోచించాలి. ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు.

## కాంగ్రెస్‌లో దడ పుట్టిస్తున్న స్థానిక నాయకులు

అశోక్ గెహ్లాట్ పార్టీని చీల్చి పదవిలోకి రావడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీంతో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఇద్దరు కలిసి అశోక్ గెహ్లాట్ ను బుజ్జగించి ఆఖరికి ఆయననే సీఎం పదవిలో కూర్చోబెట్టారు. తిరగబడిన సచిన్ పైలెట్ కు కాంగ్రెస్ అధిష్టానం కలిసి పని చేయాలని సూచించింది. మరో వైపు మధ్య ప్రదేశ్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కమలనాథ్ వైపు పార్టీ మొగ్గు చూపడంతో యువ నాయకుడు జ్యోతిరాదిత్య సింధియా బీజేపీలో చేరి కేంద్ర మంత్రి అయ్యారు. అనంతరం మధ్య ప్రదేశ్ లో కాంగ్రెస్ అధికారం కోల్పోయింది. బీజేపీ అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ లో ఉన్న సీనియర్లు తమ మాట వినని అధిష్టానంతో బెదిరింపులకు దిగి ముఖ్యమంత్రి పీఠమెక్కి పెత్తనం చెలాయిస్తున్నారు. వారు చెప్పింది వినకపోతే కాంగ్రెస్ కు ఎక్కడ వ్యతిరేకంగా మారుతారోనని అధిష్టానమే భయపడే పరిస్థితి దాపురించిందని ఆ పార్టీ నాయకులే గుసగుసలాడు కుంటున్నారు. అయితే రాహుల్ ప్రధానమంత్రి అయితేనే వారిని కంట్రోల్ చేసే సత్తా వస్తుందని కాంగ్రెస్ లో వినిపిస్తున్నా మాటలు. లేకపోతే సీనియర్ నాయకులు మరో శరద్ పవార్, మమత బెనర్జీలా మారి సంస్థాగతంగా లోకల్ లో బలమైన నాయకులుగా ఎదిగే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. అంతర్గత పోరును అపి సీనియర్లు జూనియర్లంతా కలహాలు మాని ఒక్కతాటిపై నిలిచి పోరాడితే అధికారాన్ని అందుకోవడం ఏమంత కష్టం కాదని, మరీ కాంగ్రెస్ ఎన్నికల ముందు కలహాలు జోరందుకుంటాయో లేక కలిసి పనిచేస్తారో వేచిచూడాల్సిందే.

## నోట మాట రావడం లేదు

భుబనేశ్వర్ (ప్రశ్న న్యూస్) ఒడిశాలోని బాలాసోర్ లో శుక్రవారం రాత్రి జరిగిన రైలు ప్రమాదం ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంత మంది చనిపోవడం కలచివేసిందన్నారు. బాలాసోర్ మెడికల్ కాలేజీకి వెళ్లిన ప్రధాని మోదీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారికి అందుకున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డవారికి మెరుగైన చికిత్స అందిస్తాం, ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపడతాం అన్నారు. ఈ ఘటనకు బాధ్యులుగా తేలిన వారిని కఠినంగా శిక్షిస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. రైలు పట్టాలను మరమ్మతులు చేపట్టి, రైలు సర్వీసులను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించాలని రైల్వే శాఖ ప్రయత్నిస్తోందన్నారు. రైలు ప్రమాదంలో గాయపడ్డ వారిని, బాధితులను కలిశాను ప్రమాదంపై మాట్లాడేందుకు తనకు నోట మాట రావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు ప్రధాని మోదీ. పలు రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులు ఈ ఘటనలో చనిపోయారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందిస్తున్నాం. కానీ ఈ ఘటన ఎంతగానో కలచివేసింది. ఇలాంటి ఘటనలు రిపీట్ కాకుండా చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం పోయిన ప్రాణాల్ని తీసుకురాలేం. ఈ ప్రమాదానికి బాధ్యులను కఠినంగా శిక్షిస్తాం అన్నారు ప్రధాని మోదీ. ఒడిశా ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు వైద్య చికిత్స అందించింది. కొందరు రాత్రివేళ కూడా రక్తదానం చేసేందుకు హాస్పిటల్ కు వచ్చారు. రైల్వే శాఖ రైల్వే లైన్ ను త్వరలోనే అందుబాటులోకి తెస్తుందన్నారు.అంతకుముందు బాలాసోర్ లో రైలు ప్రమాదం జరిగిన స్థలానికి ప్రధాని నరేంద్ర మోదీ చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరుపై అధికారులను ఆరా తీస్తున్నారు. ప్రమాదానికి సంబంధించి రైల్వే అధికారులు విడుదల చేసిన ప్రాథమిక రిపోర్టును ప్రధానికి వివరిస్తున్నారు. అధికారులతో కలిసి ఘటనా స్థలాన్ని ప్రధాని మోదీ పరిశీలిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన అనంతరం ప్రమాదంలో గాయపడిన వారికి చికిత్స అందిస్తున్న కటక్‌లోని ఆసుపత్రిని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించనున్నారు. బాలాసోర్‌లో మూడు రైళ్లు ఢీకొని మృతి చెందిన ఘటనా స్థలాన్ని ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ శనివారం సందర్శించారు.రి

## ముగిసిన సీబీఐ విచారణ

ఎవరెవరితో అవినాష్ రెడ్డి మాట్లాడారనే విషయాలను అధికారులు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. సాయంత్రం 5 గంటల సమయంలో విచారణ ముగియడంతో వైఎస్ అవినాష్ రెడ్డి తిరిగి కార్యాలయం నుంచి ఇంటికి వెళ్లిపోయారు.వివేకా హత్య జరిగిన రోజున అర్ధరాత్రి టైంలో అవినాష్ రెడ్డి వాట్సాప్ యాక్టివ్‌గా ఉందన్న అంశాన్ని కౌంటర్ అఫిడవిట్‌లో సీబీఐ అధికారులు ప్రస్తావించారు. దీనిపై అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. ఉదయం 10 గంటలకు విచారణ ప్రారంభం కాగానే అవినాష్ రెడ్డి వ్యక్తిగత మొబైల్‌ను సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివేకా హత్య జరిగిన రోజు వాట్సాప్ కాల్స్, వాట్సాప్ చాట్ సంబంధించిన అంశాలపైన సీబీఐ అధికారులు విచారణ చేపట్టారు. ఇక, మరో ఆరు అంశాలపై ఎంపీ అవినాష్ రెడ్డి స్పష్టత ఇవ్వాల్సి ఉందని గతంలో సీబీఐ తెలిపింది. వీటి ఆధారంగా సీబీఐ విచారణ సాగుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే శనివారం కూడా ఇదే స్థాయిలోనే విచారణ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అధికారులు విచారణ చేసి, వాంగ్మూలాన్ని రికార్డు చేస్తున్నారు. వివేకా హత్య సమయంలో వాడిన ఆయుధాన్ని సునీల్ యాదవ్ దాటిపెట్టాడన్న అభియోగాలు ఉన్నాయని సీబీఐ తెలిపింది. అయితే, ఆ ఆయుధం ఎక్కడ దాచిపెట్టారన్న అంశం అవినాష్ రెడ్డికి తెలుసని సీబీఐ భావిస్తోంది. ఆ ఆయుధానికి సంబంధించి గతంలో కూడా సీబీఐ విచారణ చేసింది. ఇప్పుడు మరోసారి ఆయుధం గురించి అవినాష్ రెడ్డి నుంచి సమాచారాన్ని రాబట్టేందుకు సీబీఐ ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

## పొత్తు కుదురుతుందా.?

పర్యటనలో భాగంగా కేంద్రం పెద్దలను కలుస్తుంటారు. రాష్ట్రానికి సంబంధించిన నిధులు, విభజన సమస్యలు, రాజధాని, పోలవరం లాంటి అంశాలపై కేంద్ర మంత్రులతో పలుమార్లు ఢిల్లీలో భేటీ అయి జగన్ చర్చించారు. కానీ అధికారంలో లేని చంద్రబాబు ఢిల్లీ పర్యటన పొలిటికల్ అజెండా కోసమేనని ప్రచారం జరుగుతోంది.జనసేన పార్టీ ఆవిర్భావ వైఎస్సార్ సీపీ వ్యతిరేక ఓట్లను చీల్చవద్దని చెబుతోంది. బీజేపీతో కలిసి ఉంటామని పవన్ కళ్యాణ్ ప్రకటనలు సైతం చేశారు. అయితే వీరికి మరింత బలం చేకూరాలంటే టీడీపీతో కలిసి రాజకీయ పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళితే ప్రయోజనం ఉంటుందని ఢిల్లీ పర్యటనలో భాగంగా అమిత్ షా, నడ్డాతో చంద్రబాబు చర్చించే అవకాశం ఉంది. ఎన్డీఏలో చేరకపోయినా వైఎస్ జగన్ కేంద్రం నిర్ణయానికి మద్దతు తెలుపుతుంటారు. అవసరమైతే వైఎస్సార్ సీపీ ఎన్డీఏ కూటమిలోకి వస్తుందని, టీడీపీకి మాత్రం ఛాన్స్ ఇవ్వవద్దని సీఎం జగన్ ఢిల్లీ పర్యటనలో బీజేపీ పెద్దలను కోరినట్లు వార్తలు సైతం వినిపిస్తోంది. చంద్రబాబు ఢిల్లీ పర్యటన సక్సెస్ అయితే 2014 కూటమి పదేళ్ల తరువాత మరోసారి ఏపీలో రిపీట్ కానుంది.ఆజాది కా అమృత్ మహోత్సవ్ సమయంలో 2019 ఎన్నికల తర్వాత ప్రధాని మోదీని చంద్రబాబు ఒకసారి కలిశారు. జీ20 సన్నాహక సదస్సు సందర్భంగానూ మరోసారి మోదీతో చంద్రబాబు భేటీ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని అమిత్ షా, నడ్డాతో చంద్రబాబు చర్చించే అవకాశాలున్నాయి. గతంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలయికగా ఏర్పడి ఎన్నికల్లో విజయం సాధించిన విషయాలను బీజేపీ పెద్దలతో చంద్రబాబు ప్రస్తావించనున్నారు. రేపు ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ అయ్యే అవకాశం ఉంది. తన అనుభవం ఏపీలో ప్రభావం చూపుతుందని ప్రధానితో సైతం చంద్రబాబు ప్రస్తావించనున్నారు. వచ్చే ఎన్నికల్లో పొత్తుపై జనసేన, బీజేపీ ప్రకటనలు చేస్తున్న క్రమంలో చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది.

**ఎన్డీఏ నుంచి వైదొలగిన సమయంలో చంద్రబాబుకు అమిత్ షా లే ఖ** గతంలో ఎన్డీఏ నుంచి టీడీపీ వైదొలగిన సమయంలో చంద్రబాబుకు అమిత్ షా లేఖ రాశారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయం దురదృష్టకరం, ఏకపక్ష నిర్ణయం అన్నారు. అభివృద్ధికి బదులుగా రాజకీయ అంశాలతో టీడీపీ ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చునని చంద్రబాబు రాసిన లేఖలో షా పేర్కొన్నారు.

## సంపద వెతికి అమ్ముకోవడమే పని

సుదర్శమైన పోస్ట్ పెట్టారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3.17 లక్షలకు పెరిగితే ఒక్కొక్కరి మీద రూ.1.50లక్షల అప్పు ఎందుకు ఉన్నట్టని షర్మిల ప్రశ్నించారు. 2014లో రూ.16వేల కోట్ల మిగులు బడ్జెట్ రాష్ట్రం 2023 నాటికి 5 లక్షల కోట్ల అప్పులకు ఎందుకు చేరుకున్నట్లని నిలదీశారు. జలయజ్ఞం ప్రాజెక్టులను సొంత ప్రాజెక్టులుగా చెప్పుకోడానికి కేసీఆర్ కు సిగ్గుండాల్నా. డిజైన్ మార్చి లక్ష కోట్లకు పెంచి లక్ష ఎకరాలకు నీళ్ళు ఇవ్వలేని కాళేశ్వరం కట్టి మోసం చేసిన చరిత్ర కేసీఆర్ దని విమర్శించారు. 10 ఏళ్లుగా కేసీఆర్ చేసింది లేదన్న షర్మిల ఎన్నికల్లో ఓట్ల కోసం పోడు పట్టాలంటూ డ్రామాలాడుతున్నాడని ఆరోపించారు. గృహలక్ష్మి, లక్ష రుణం, గొర్రెలు, బర్రెలు, పనిముట్లు అంటూ కొత్త నాటకాలకు కేసీఆర్ తెరలేపాడని షర్మిల చెప్పారు. సంపద పెంచడం, ప్రజలకు పంచడం కాదు.. సంపద వెతకడం అమ్మడమే కేసీఆర్ సిద్ధాంతమని వెల్లడించారు.రెప్పపాటు కరెంట్ కోతలు లేవని చెప్పి డిస్కంలను రూ. 26వేల కోట్ల అప్పుల్లోకి ఎందుకు నెట్టేసినట్టు.? 24 గంటల ఉచిత విద్యుత్ అని చెప్పి 9గంటలు కూడా ఇవ్వకపోవడం విద్యుత్ విజయమా! ఉమ్మడి రాష్ట్రంలోనే 18 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేసీఆర్ పడితే.. కొత్తగా మీరు సాధించింది ఏంటి? భూపాలపల్లి ప్లాంట్ వైఎస్ఆర్ ప్రారంభించినదే కదా.? జైపూర్, భద్రాద్రి ప్లాంట్లకు బీజం వేసింది కూడా మహానేతనే కదా? అని ప్రశ్నించారు. ఐదేండ్లలోనే మహానేత వైఎస్ఆర్ 40 లక్షల పక్కా ఇండ్లు కట్టిస్తే.. తొమ్మిదేండ్లలో లక్ష ఇండ్లు కట్టలేని నువ్వు ఇండ్లు లేని 36లక్షల మంది ఆత్మగౌరవాన్ని కాపాడినట్లా. 1.30 లక్షల మందికే ఈ దఫా దళితబంధు ఇస్తే మిగతా 18 లక్షల కుటుంబాల ఆత్మగౌరవం ఎక్కడ పోయినట్లు..? జలయజ్ఞం ప్రాజెక్టులను సొంత ప్రాజెక్టులుగా చెప్పుకోడానికి కేసీఆర్ కి సిగ్గుందా. ఆనాడే 30 లక్షల ఎకరాలకు నీళ్ళు ఇచ్చిన ఘనత వైఎస్ఆర్ ది అయితే.. డిజైన్ మార్చి లక్ష కోట్లకు పెంచి లక్ష ఎకరాలకు నీళ్ళు ఇవ్వలేని కాళేశ్వరం కట్టి మోసం చేసిన చరిత్ర కేసీఆర్ దన్నారు. 10 ఏళ్లుగా చేసింది లేదు కానీ ఎన్నికల్లో ఓట్ల కోసం పోడు పట్టాలు, గృహలక్ష్మి, లక్ష రుణం, గొర్రెలు, బర్రెలు, పనిముట్లు అంటూ కొత్త నాటకాలకు తెరలేపాడు దొర. సంపద పెంచడం - ప్రజలకు పంచడం కాదు.. సంపద వెతకడం – అమ్మడం, దొర ఖజానాకు చేర్చడం, దోచుకున్న డబ్బుతో దేశ రాజకీయాలు చేయడం ఇదే నవ తెలంగాణ, ఇదే తెలంగాణ మోడల్. ఉద్యమ తెలంగాణ–ఉజ్వల తెలంగాణ కాలేదు.. ఉద్యమ తెలంగాణ మళ్లీ ఉద్యమాల తెలంగాణగానే మారిందన్నారు.

# తెగిపడిన కాళ్లూ.. చేతులు

గాయపడగా.. వీరిలో 400 మంది తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తోంది. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిరగబడ్డ కోచ్‌ల కింద చిక్కుకుపోయి ఇరుక్కుపోయి కాళ్లు, చేతులు తెగి.. కాపాడాలంటూ హృదయవిదారకంగా వారు చేస్తున్న ఆర్తనాదాలు చెల్లాచెదురుగా పడిన బోగీలతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది.వారిని ఆ బోగీల నుంచి తీసి ఆస్పత్రికి తరలించడం కష్టంగా మారింది. ఫలితంగా ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య ఇంకా పెరిగే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన బాధితులు మాట్లాడుతూ ఇది ఘోరమైన ప్రమాదమని, ఎస్ 3 బోగీలో మేము ప్రయాణిస్తున్నామని చెప్పారు. బోగి నుంచి బయటకు వచ్చి చూస్తే ముందున్న స్లీపర్, జనరల్ బోగీలు నుజ్జునుజ్జయ్యాయి. ఎక్కువ సంఖ్యలో మృతదేహాలు చెల్లాచెదురుగా పడివున్నాయి. అక్కడి వాతావరణం చూస్తే భయానకంగా ఉందని చెప్పారు. ఎటుచూసినా కాళ్లూ చేతులు విరిగిపోయిన వాళ్లే కనిపిస్తున్నారు చుట్టూ చెల్లాచెదురుగా ఉన్న అవయవాలు ఇక్కడ ఒక కాలు, అక్కడ ఒక చేయి. ఒకరి ముఖం వికృతంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.
కోరమాండల్ రైలులో వస్తోన్న ఏలూరుకు చెందిన ఓ ప్రయాణికుడు మాట్లాడుతూ షాలిమార్ నుంచి వస్తున్నామని, బీ8 కోచ్‌లో ఉన్నామని తెలిపారు. '30 సెకండ్ల పాటు బోగీలు కుదుపులకు లోనయ్యాయి. మేమంతా తీవ్ర ఆందోళన చెంది కిందికి దిగి చూస్తే మూడు బోగీలు నుజ్జునుజ్జయ్యాయి. ప్రమాదం జరిగిన 15 నిమిషాల్లో అంబులెన్సులు వచ్చాయి. మేం ప్రమాద స్థలం నుంచి కిలోమీటరు దూరం నడుచుకుంటూ వెళ్లి.. అక్కడ నుంచి బస్సులో భువనేశ్వర్‌కు చేరుకున్నామని తెలిపారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, బెంగళూరు-హౌరా రైలు ఏది తొలుత పట్టాలు తప్పి ప్రమాదానికి గురైందనే విషయంపై రెండు రకాల కథనాలు వినిపించాయి. తొలుత కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్స్‌ను ఢీకొన్నట్టు వార్తలు వచ్చాయి. కానీ.. తొలుత పట్టాలు తప్పింది బెంగళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్సేనంటూ స్థానిక అధికారులు తెలిపారు. కానీ, మొదట పట్టాలు తప్పింది కోరమాండలేనని రైల్వే అధికార ప్రతినిధి అమితాభ్ శర్మ స్పష్టం చేశారు.

# మూడో కూటమికి చాన్స్ లేదు

నరేంద్రమోదీని మరోసారి ప్రధాని కాకుండా అడ్డుకోవాలన్న లక్ష్యంతో పట్నాలో పన్నెండో తేదీన సమావేశం అవుతున్నాయి. విపక్షాల ఐక్యను దేశ ప్రజల ముందు ఉంచడానికి ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉంటామనుకున్న ప్రతి పార్టీ ఈ సమావేశానికి వెళ్తోంది. కానీ బీజేపీపై భీకర యుద్ధం ప్రకటించిన బీఆర్ఎస్ మాత్రం వెళ్లడం లేదు. దేశంలో మూడో ప్రత్యామ్నాయం అవసరం ఉందని ఫెడరల్ ఫ్రంట్ పెడతానని దేశవ్యాప్తంగా తిరిగిన నేత కేసీఆర్. వర్కవుట్ కాకపోవడంతో కాంగ్రెస్, బీజేపీకు ప్రత్యామ్నాయంగా మరో వేదిక ఉండాలని తన పార్టీ పేరుతో భారత రాష్ట్ర సమితిగా మార్చేశారు. కానీ ఇప్పుడు కేటీఆర్ అనూహ్యంగా మూడో ప్రత్యామ్నాయం లేదన్నట్లుగా ప్రకటనలు చేస్తున్నారు.
బీజేపీని గద్దె దించాలన్సిందేనన్న లక్ష్యంతో కేసీఆర్ తన పార్టీని భ్రీఆర్ఎస్ గా మార్చారు. తర్వాత రాష్ట్రపతి ఎన్నికల్లో భారీ ట్విస్ట్ ఇవ్వడానికి చేయాల్సినదంతా చేశారు. బీజేపీ నిలబెట్టిన అభ్యర్థి సునాయసంగా గెలుస్తారని తెలిసినా మద్దతు ఇవ్వలేదు. విపక్ష కూటమి అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. అప్పట్నుంచి నెల రోజుల కిందటి వరకూ కేసీఆర్ యుద్ధం చేసినట్లుగానే కనిపించారు. ఇతర పార్టీల నాయకులకూ అదే భావన కల్పించారు. తాను జాతీయ పార్టీ పెట్టేశానని ఇక విస్తృతంగా ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా తిరిగి పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. కానీ ఏపీలో పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవానికి వెళ్లలేదు. ఢిల్లీలో పార్టీ ఆఫీస్ ప్రారంభించిన విషయం కూడా ఎవరికీ తెలియదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బీజేపీతో ఏ మాత్రం లడాయి పెట్టుకోవాలన్న ఆలోచన కేసీఆర్ కు లేదని అంటున్నారు. ఇటీవల కేజ్రీవాల్ తెలంగాణకు వచ్చినప్పుడు బీజేపీ విమర్శించారు.. కానీ అందులోనూ ఎన్నో పరిమితులు పెట్టుకున్నారు. బీజేపీ వైపు నుంచి ఏమైనా రాజీ సంకేతాలు వచ్చాయా లేకపోతే అసలు బీజేపీని రెచ్చగొట్టడం ఎందుకన్న ఉద్దేశంతో ఆయన సైలెంట్ అయ్యారని చెబుతున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత పేరు ఉంది. ఫామ్ హౌస్ కేసులో సీబీఐ విచారణ అంటూ జరిగితే సాక్ష్యాలు బయట పెట్టిన కేసీఆర్ ను విచారణ జరపాల్సి ఉంటుంది. ఇదే కాకుండా ఆర్థికపరమన ఎన్నో అవకతవకల విషయంలో కేసీఆర్ కంగారు పడుతున్నారని.. ఇలాంటి సమయంలో బీజేపీతో పెట్టుకోవడం కన్నా సొంత రాష్ట్రంలో కుర్చీ కాపాడుకోవడం మంచిదన్న అభిప్రాయంలో ఉన్నారని అంటున్నారు. కారణం ఏదైనా కేసీఆర్ జాతీయ పార్టీ పెట్టిన లక్ష్యానికి చాలా దూరంగా వెళ్తున్నారు. తమ పార్టీని బీఆర్ఎస్ గా మార్చామనే సంగతిని కూడా క్యాడర్ మర్చిపోతున్నారు. తర్వాత జాతీయ రాజకీయాల్లోకి వెళ్లినా ఆయనను ఇతర పార్టీలు నమ్మే అవకాశాలు తక్కువ.

# అవసరమైతే ఎయిర్‌లిఫ్ట్ చేయండి

అమరావతి (ప్రశ్న న్యూస్) ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాద దుర్ఘటన స్థలానికి ముగ్గురు ఐఏఎస్, ముగ్గురు ఐపీఎస్ అధికారుల బృందంతో కలిసి రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అవసరమైతే ఎయిర్ లిఫ్ట్ చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. రాష్ట్రానికి చెందిన వైద్యుల బృందాన్ని క్షతగాత్రులకు చికిత్స అందించడానికి పంపించామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. మొబైల్ ఫోన్లకు రెస్పాండ్ కాని ప్రయాణికులను గుర్తించే పనిలో ఉన్నామని, శ్రీకాకుళం పరిసర జిల్లాలో ఉన్న ఆస్పత్రి సిబ్బంది, వైద్యులు, అంబులెన్స్‌లను సంఘటనా స్థలానికి పంపించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని వెల్లడించారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించేందుకు ఎంత ఖర్చయినా వెనకాడబోమని సీఎం చెప్పారన్నారు. శ్రీకాకుళం జిల్లా నుంచి 104, 108 వాహనాలతో పాటు డాక్టర్లను కూడా తరలిస్తున్నామని తెలిపారు. ఈ రైలు ప్రమాదంలో 178 మంది తెలుగు వారు ఉన్నారని మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. మృతులు, గాయపడ్డవారు, మిస్సింగ్ వివరాల సమాచారం అధికారులు సేకరిస్తున్నారని చెప్పారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు, కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లలో కంట్రోల్ రూమ్‌లు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. విజయవాడలో దిగాల్సిన 39 మందిలో 23 మంది కాంటాక్ట్‌లోకి వచ్చారని వెల్లడించారు. ఐదుగురి ఫోన్లు స్విచ్చాఫ్‌లో ఉన్నాయని.. మరో ఇద్దరి ఫోన్లు నాట్ రిచబుల్ అని వస్తున్నాయన్నారు. ఐదుగురు ఫోన్లు లిఫ్ట్ చేయడం లేదని మంత్రి వివరించారు.

# దేశమంతా తెలంగాణ అభివృద్ధిపై చర్చ

ముందుకెళ్తున్నారని తెలిపారు. వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్న సీఎం చంద్రశేఖర్ రావు పట్ల రైతుల ఆధరణ ఎప్పటికీ ఇలానే ఉండాలని కోరారు. "తెలంగాణ మోడల్ అంటే ఏంటి అని ఇతర ప్రాంతం నుంచి వచ్చిన మిత్రులు అడిగారు. నదీ జలాలను 610 మీటర్ల పైకి ఎత్తిపోసి పొలాలకు నీళ్లు ఇవ్వడమే తెలంగాణ మోడల్ అని చెప్పాను. ఐదేళ్లలో 65 లక్షల మంది రైతులకు రూ. 65 వేల కోట్లు ఇవ్వడమే తెలంగాణ మోడల్. ప్రతీ రైతుకు రైతు బీమా, ప్రతీ ఎకరాకు నీళ్లు అందించడమే తెలంగాణ మోడల్ అని చెప్పారు. ఆదే తెలంగాణ మోడల్ దేశమంతా విస్తరిస్తుంది" అని కల్వకుంట్ల వ్యాఖ్యానించారు.

అంతే కాకుండా దేశంలో సైనికుల గురించి గొప్పగా మాట్లాడుకుంటామని, ఎండకు వానకు బెదరకుండా దేశానికి రక్షణగా సైనికులు కాపలా ఉంటారని, అదే తరహాలో రైతులు పోలంలో పనిచేస్తూ చెమటచుక్కలు చిందిస్తారు కాబట్టి ప్రతీ ఒక్కరు కడుపు నిండా అన్నం తినగలుగుతున్నామని అన్నారు. అన్నదాతలకు శిరస్సు వంచి కవిత నమస్కరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు పురుగుల మందు తాగి రైతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు చూసి ఏడ్చామని, అనేక కష్టాలు చూసామని, అవన్నీ మరచిపోలేమని వివరించారు. అప్పట్లో రైతులు ఎన్ని కష్టాలు పడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదని, రైతుల కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని గుర్తు చేశారు. రైతు బంధు ఇవ్వగానే అయిపోయిందా అని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తుంటారని, ఆ విషయం సీఎం చంద్రశేఖర్ రావుకు తెలుసు కాబట్టే ఉచిత విద్యుత్తుతో పాటు అనేక రైతు అనుకూల కార్యక్రమాల కోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకుల కళ్లకు కనిపించేలా, చెవులకు వినిపించేలా మనం విషయాలను తెలియజేయాలని సూచించారు. రైతులు సంఘాలుగా ఏర్పడి బలంగా ఉండాలన్న ఉద్దేశంతో రైతు బంధు సమితిలను సీఎం చంద్రశేఖర్ రావు ఏర్పాటు చేయించారని గుర్తు చేశారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2600 రైతు వేదికలను నిర్మించారని కవిత తెలిపారు. రైతులు అందరూ వరి, పత్తి వంటి పంటలకు మాత్రమే పరిమితం కాకుంటా మరింత లాభదాయకమైన పంటల వైపు మళ్లాలని విజ్ఞప్తి చేశారు. మన దేశం ఇప్పటికీ ఏటా దాదాపు లక్ష టన్నుల పామ్ ఆయిల్ ను దిగుమతి చేసుకుంటున్నదని, కాబట్టి పామ్ ఆయిల్ వంటి పంటలు సాగు చేసే దిశగా ఆలోచన చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖను పటిష్టం చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణయేనని అన్నారు. రైతులకు ఏ ఇబ్బంది జరిగినా, పంట నష్టం జరిగినా, రైతు బీమా వంటివి అందకపోయినా ప్రభుత్వానికి వెంటనే తెలియజేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులకు కవిత సూచించారు.

## విమ్స్‌లో తొలిసారి అవయవ మార్పిడి

**విశాఖపట్నం** విశాఖ విమ్స్ మరో మైలురాయిని చేరుకుంది. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి అవయవాలు సేకరించి రాష్ట్రంలోనే తొలి ప్రభుత్వ ఆస్పత్రిగా రికార్డు నమోదు చేసింది. సాధారణంగా బ్రెయిన్ డెడ్ కేసులకు సంబంధించి కార్పొరేట్ ఆస్పత్రుల్లో మాత్రమే అవయవాలు సేకరిస్తుంటారు. మొదటిసారి విమ్సా బ్రెయిన్ డెడ్ మహిళ నుంచి అవయవాలు సేకరించి నలుగురి జీవితాల్లో వెలుగులు నింపారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన పి చంద్రకళ గత నెల 31న తీవ్ర తల నొప్పితో అపస్మారక స్థితిలోకి చేరుకున్నారు. వైద్యం నిమిత్తం ఆమెను విమ్స్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. న్యూరో సర్జరీ వైద్యుల ఆధ్వర్యంలో ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి తలలో తీవ్ర రక్తస్రావం జరిగినట్టు గుర్తించారు. నివారణకు వైద్య బృందం తీవ్రంగా శ్రమించినప్పటికీ నియంత్రణలోకి రాకపోగా శరీరంలో ఒక్కొక్క అవయవం పనిచేయడం మానేశాయి.

దీంతో వైద్యులు చంద్రకళను బ్రెయిన్ డెడ్గా ధ్రువీకరించారు. ఈ విషయం తెలుసుకున్న విమ్స్ డైరెక్టర్, జీవన్దాన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ కె రాంబాబు మహిళ కుటుంబ సభ్యులతో మాట్లాడి అవయవదానానికి ముందుకు వచ్చేలా ప్రోత్సహించారు. కుటుంబ సభ్యుల పూర్తి అనుమతితో ఆమె నుంచి రెండు కిడ్నీలు, రెండు కళ్లను సేకరించారు. రెండు కిడీ?లను విశాఖ నగరంలోని అపోలో, కేర్ ఆస్పత్రులకు, రెండు కళ్లను ఎల్వి ప్రసాద్ కంటి ఆస్పత్రికి కేటాయించారు. జీవన్దాన్ ప్రొటోకాల్ ప్రకారం ఆ అవయవాలను అవసరమైన రోగులకు అందించారు.చంద్రకళ మృతదేహానికి విమ్స్ ఆసుపత్రి సిబ్బంది ఘన వీడ్కోలు పలికారు. ఆమె భౌతికకాయం వద్ద సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం చేశారు. అనంతరం డైరెక్టర్ డాక్టర్ రాంబాబు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు అవయవదానం చేసినందుకు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2900 మంది రోగులు అవయవాల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. బ్రెయిన్ డెడ్ అయిన వారి కుటుంబ సభ్యులు ఎవరైనా అవయవాలు దానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. మూఢనమ్మకాలు వీడాలని విజ్ఞప్తి చేశారు.

## రామపురం గ్రామ రైతువేదికలో రైతు దినోత్సవం

**కొల్లాపూర్** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు భాగంగా కొల్లాపూర్ మండలం రామపురం గ్రామ రైతువేదికలో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ రైతు దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ హాజరయ్యారు.గ్రామ పంచాయతీ నుండి రైతు వేదిక వరకు ఏడ్ల బండి ఎక్కి ర్యాలీగా వచ్చిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతులకు రైతు బంధు,24గంటల కరెంట్,రైతు బీమా,కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి మూడు పంటలకు నీళ్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ,ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.2018 నుంచి 2022 వరకు రామపురం క్లస్టర్ లో 1495 మంది రైతులకు 11.34 కోట్ల రూపాయలు రైతుబంధు డబ్బులు జమ చేయడం జరిగిందని తెలిపారు.క్లస్టర్ పరిధిలో చనిపోయిన 22 మంది రైతులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున మొత్తం ఒక కోటి పది లక్షల రూపాయలు రైతు బీమా చెల్లించామని అన్నారు.రైతులను కంటికి రెప్పలా కాపాడుతూ రైతన్నలకు అండగా నిలబడి నేడు తెలంగాణను అన్నపూర్ణగా మార్చారన్నారు.దేశానికి అన్నం పెట్టే రైతన్న బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని కేసీఆర్ ది రైతు ప్రభుత్వమని పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదం నుండి ప్రారంభమై నేడు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని కార్యక్రమాలలో అగ్ర భావన ఉందని అన్నారు.నేడు తెలంగాణ ఆచరిస్తున్న ప్రతి పథకాన్ని దేశం అనుసరిస్తుందని దేశానికి మార్గదర్శకంగా తెలంగాణ నిలిచిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశంలో అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని అబ్ కి బార్ కిసాన్ సర్కార్ నినాదంతో ఢిల్లీ రాజకీయాలలో కేసీఆర్ గారు అడుగుపెట్టారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో రైతుల జీవన విధానంలో మార్పు వచ్చిందని అన్నారు.9 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో రైతుల అభివృద్ధి సంక్షేమానికి చేసిన కృషిని వివరించే ఉద్దేశంతోనే రైతు దినోత్సవం ప్రతి రైతువేదికలలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి గారు కృషి చేస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో భూముల ధరలు పెరిగాయని రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు.

కరెంటు, తదితర మౌలిక వసతులు కల్పన ద్వారానే భూముల ధరలు పెరిగాయని ముఖ్యమంత్రి కృషి వల్లనే అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం రాకముందు వరి ధాన్యం సాగులో తెలంగాణ దేశంలో 13వ స్థానంలో ఉండేదని నేడు రెండవ స్థానంలో ఉందని అన్నారు.రైతు బాగుంటేనే కూలీలు వ్యాపారులు రాష్ట్రం దేశం బాగుంటుంది అని రైతు పక్షపాతి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు.ధరణి,కొత్త పాస్ పుస్తకాల ఆవిష్కరణ ద్వారా రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరికిందని కొన్ని సమస్యలు ఉండడం సహజమని కానీ ఊహించనంత పనులు తెలంగాణ రాష్ట్రంలో జరిగాయని ఆలోచన చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు,రైతులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు జగనన్న ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**– సిఐటియు డిమాండ్**

**నంద్యాల** రాష్ట్రవ్యాప్తంగా పట్టణ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యాలను కల్పించాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని వీటితో పాటు ఈ క్రింది సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేయాలని కోరుతూమున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, రాష్ట్ర కార్యదర్శి తిరుమలరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కె మహమ్మద్ గౌస్ డిమాండ్ చేశారు. ఈ జీపు జాత శ్రీనిధి సెంటర్ నుండి శ్రీనివాస సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి సభ నిర్వహించడం జరిగింది.

ఈ సభకు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ యూనియన్ కార్యదర్శి భాస్కరాచారి అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతూ రాష్ట్ర జిపు జాత నంద్యాల పట్టణానికి చేరుకుంది.మున్సిపాలిటీలలో పనిచేసే కార్మికులకు జి.ఓ.నెం:7 ప్రకారం స్కిల్డ్ , సెమీ స్కిల్డ్ వేతనాలను అమలు చేయాలని,ప్రతి కార్మికునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని,అర్హులైన వారందరికీ ఇల్లు స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని,అన్యాయంగా అక్రమంగా నంద్యాల మున్సిపాలిటీ నుండి తొలగించిన 44 మంది కార్మికులకు హైకోర్టు తీర్పు ప్రకారం 18 నెలల వేతనాలు చెల్లించాలని,మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ హెల్త్ అలవెన్సులు, రిస్కు అలవెన్సులు వర్తింప చేయాలని,పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని,రాజకీయ,అధికారుల వేధింపులను ఆపాలని,మున్సిపల్ స్కూల్ లలో పనిచేసే స్వీపర్లను పర్మినెంట్ చేయాలని,రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే చలో విజయవాడ కు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు కృష్ణయ్య రామకృష్ణ సిద్దయ్య లతోపాటు 100 మంది కార్మికుల కు పైగా పాల్గొనడం జరిగింది

## చొల్లంగిలే అవుట్లను పరిశీలించిన అదనపు కమిషనర్

**కాకినాడ** కాకినాడ నగరపాలక సంస్థకు సంబంధించి 14 నుండి 26 డివిజన్లకు సంబంధించిన గృహ లబ్ధిదారులకు చొల్లంగి , పటవల ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించి అక్కడ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని కాకినాడ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు తెలియజేశారు . ఈరోజు పటవల, చొల్లంగి లేఔట్లలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఈ లేఔట్ల లో లెవెలింగ్, రోడ్ల నిర్మాణం, మొదలైన పనులు చేపట్టామని రోవర్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్టోన్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఇక్కడ చేపట్టామని తెలియజేశారు. ప్రతి లేఔట్ లో సంబంధిత సర్వే రాళ్లపై తప్పనిసరిగా సంబంధిత ప్లాట్ నెంబర్ స్పష్టంగా కనబడే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు
అదే విధంగా ఇక్కడ పనిచేసే సిబ్బందికి మంచినీటి సౌకర్యం మరియు తాత్కాలిక షెడ్ల నిర్మాణం చేపట్టాలని తెలియచేస్తూ త్వరలో ఈ లేఔట్లకు సంబంధించి లబ్ధిదారులకు వారికి కేటాయించిన స్థలాలను అప్పగిస్తామని అందుకు గాను ఒక ప్రత్యేకమైన కార్య చరణ ప్రణాళికను రూపొందించామని తెలియజేశారు .

# 6 గంటలు కలెక్టరేట్ కోసం పడిగాపులు

- మా ఊరి చెరువును కాపాడండి అంటూ వినతి - రైతు దినోత్సవంలో కలెక్టర్, - కలెక్టరేట్ లో రైతులు
- చెరువు కబ్జాపై స్పందించని కలెక్టర్, జిల్లా మంత్రి - బీఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువులు, గుట్టలు, ప్రభుత్వ స్థలాలు అన్నిస్వాహా



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** రంగ చెరువులో జరుగుతున్న అక్రమాలు అడ్డుకోవడానికి ఊరు అంతా కదిలి కలెక్టరేట్ బాట పట్టారు. చెరువును కాపాడాలంటూ కలెక్టర్ వినతిపత్రం ఇచ్చి ఊరంతా తమ బాధని చెప్పుకుందామని కలెక్టరేట్ దారి పడితే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలో కలెక్టర్ ఉండడంతో కలెక్టర్ కోసం కలెక్టర్ కార్యాలయంలో 6 గంటలు పడిగాపులు కాశారు అల్మాస్ పూర్ రైతులు. అల్మాస్ పూర్ రైతులకు సంఘీభావం తెలిపారు. ఉదయం తరలివచ్చిన అల్మాస్ పూర్ గ్రామ రైతులకు భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి మధ్యాహ్నం సమయంలో భోజనాలు ఏర్పాటు చేశారు. సాయంకాలం వరకు పడిగాపులు కలిసిన రైతులకు నిరాశ ఎదురయింది. కలెక్టర్ రాకపోవడంతో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో అల్మాస్ పూర్ గ్రామస్తులు, రైతులు, మత్స్యకారులు, ఎల్లారెడ్డిపేట మండల భాజపా అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి, కొంపెల్లి రాజేందర్, సందేవేణి రాజు, సిరిసిల్ల వంశీ భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీకి వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తే దూరమైనట్లే

## - సీనియర్ నేతలకు చంద్రబాబు హెచ్చరికలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీలో టిక్కెట్ల కసరత్తు జరుగుతూండటంతో అసంతృప్తులు బయటకు వస్తున్నారు. దీనిపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రియాక్టయ్యారు. పార్టీకి వ్యతిరేకంగా మీడియాలో పలువురు నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయాలను ధిక్కరించి నేతలు మీడియాలో చేసిన వ్యాఖ్యలపై అధిష్టానం సీరియస్ అయ్యింది. గుంటూరు జిల్లాలో నేతలు చేసిన వ్యాఖ్యలను శనివారం ఉదయం జరిగిన టెలికాన్ఫరెన్స్‌లో అధినేత చంద్రబాబు దృష్టికి పార్టీ వర్గాలు తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చంద్రబాబు పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా, పార్టీకి నష్టం చేసే వారి విషయంలో ఉపేక్షించాల్సిన అవసరం లేదని అన్నారు.

### - పార్టీ నిర్ణయాలపై వ్యతిరేక వ్యాఖ్యలు చేసే వారికి హెచ్చరిక


పార్టీ నిర్ణయాలను తప్పు పడుతూ.. మీడియాలో వ్యాఖ్యలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని అధినేత స్పష్టం చేశారు. పార్టీ నేతలు ఆయా అంశాలపై తమ అభిప్రాయాలు అధిష్టానానికి చెప్పాలి తప్ప. బహిరంగ చర్చ పెట్టడం మంచిది కాదన్నారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఏ స్థాయి నేతలైనా సహించేది లేదని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లికి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణను ఇంచార్జ్ గా నియమించారు. దీంతో అక్కడ టిక్కెట్ ఆశిస్తున్న కోడెల శివప్రసాదరావు తనయుడు శివరాం మీడియాను పిలిచి పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబునాయుడు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదన్నారు.

### - కోడెల శివరాం, పుల్లారావు వ్యతిరేక వ్యాఖ్యలు

తర్వాత మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కూడా అలాంటి వ్యాఖ్యలే చేశారు. చిలుకలూరిపేట మాజీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు ఈ సారి టిక్కెట్ లేదనే ప్రచారం జరుగుతోందరి. భాష్యం ప్రవీణ్ అనే నేతకు కు చిలుకలూరిపేట టిక్కెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని టీడీపీలో ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయనెరని..ఆయనకు చిలుకలూరిపేటలో ఓటులేదని మీడియాతో చెప్పుకొచ్చారు. కొన్ని ఘాటు వ్యాఖ్యలు చేయడంతో మీడియాలో హైలెట్ అయింది. దీంతో టీడీపీ అధినేత సీరియస్ అయినట్లుగా తెలుస్తోంది. పార్టీ ఓడిపోయిన తర్వాత చాలా మంది సీనియర్ నేతలు ప్రజల్లోకి రాలేదు. కేసుల భయంతో రోడ్ల మీదకు రాలేదు. అలాంటి నేతలపై క్యాడర్‌లో వ్యతిరేకత ఉందని.. పార్టీ కోసం కష్టపడిన వారికే టిక్కెట్లు ఇస్తామని చంద్రబాబు చెబుతున్నారు. ఇప్పటికే పార్టీలో చాలా మంది సీనియర్లకు ఇప్పటికే సంకేతాలు పంపారని అంటున్నారు .

### - టిక్కెట్లు ఖరారు చేస్తూండటంతో పెరుగుతున్న అసంతృప్తి స్వరాలు

ఇప్పుడు టిక్కెట్లు ఖరారు చేసే సమయం దగ్గర పడటంతో సీనియర్ నేతలు మళ్లీ పోటీకి సిద్ధమని చెప్పి తెర ముందుకు వస్తున్నారు. చంద్రబాబునాయుడు కొంత మందికి టిక్కెట్ లేదనే సంకేతాలు ఇస్తూండటంతో వారు విమర్శలకు సిద్ధమవుతున్నారు. ముందు ముందు ఇలాంటి సీనియర్లు ఎక్కువగా ఉంటారనే ఉద్దేశంతో పార్టీ నిర్ణయాలపై ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే.. వారిని పట్టించుకోననే సంకేతాలను చంద్రబాబు పంపారని అంటున్నారు.



# మెదక్‌లో కిలేడీ లేడీ

**మెదక్ :** డబ్బుంటేనే కిక్.. అందునా అధిక వడ్డీ వస్తుందంటే, ఎవరు టెంప్ట్ అవ్వకుండా ఉంటారు చెప్పండి? నాలుగు రాళ్లు వెనకేసుకోవచ్చని భావించి, వెంటనే ముందుకొస్తున్నారు. అలాగే ఒక మహిళ అధిక వడ్డీ వస్తుందని, తనకు తెలిసిన ఓ మహిళకు అప్పుగా భారీ డబ్బులు ఇచ్చింది. తీరా వడ్డీ అడిగే సమయానికి ఆమె ప్లేటు ఫిరాయించడంతో.. లబోదిబోమంటోంది. ఆ కిలాడీ లేడీ పన్నిన పన్నాగానికి.. పాపం ఆ మహిళ రూ.41 లక్షలకు పైగా డబ్బులు పోగొట్టుకోవలసి వచ్చింది. ఆ వివరాల్లోకి వెళ్తే..మెదక్‌లోని జేఎన్‌రోడ్డులో కృష్ణవేణి, హన్మంత్ అనే దంపతులు నివాసముంటున్నారు. వీళ్లు పాపన్నపేట మండలం పొడ్చన్‌పల్లిలో ఉన్న తమ నాలుగు ఎకరాల్లో రెండు ఎకరాల భూమిని కొంతకాలం క్రితం రూ.60 లక్షలకు అమ్మారు. అప్పటి నుంచి తెలిసిన వారికి వడ్డీకి డబ్బులు ఇస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా.. కృష్ణవేణికి కొన్ని రోజుల క్రితం గజ్వేల్‌కు చెందిన వడ్డీవ్యాపారం చేసే ఓ మహిళతో పరిచయం ఏర్పడింది. నీ దగ్గరున్న డబ్బిస్తే.. అధిక వడ్డీ ఇప్పిస్తానని కృష్ణవేణిని నమ్మించింది. తనకు ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో.. కృష్ణవేణి తన భర్తకు తెలియకుండా ఆ మహిళకు మూడేళ్ల వ్యవధిలో రూ.32 లక్షలు ఇచ్చింది. డబ్బు ఎప్పుడు ఇస్తావని అడిగిన ప్రతీసారి.. వడ్డీతో సహా ఇస్తానని చెప్తూ వచ్చింది. మూడేళ్లు గడిచినా నయా పైసా ఇవ్వకపోవడంతో.. కృష్ణవేణికి అనుమానం వచ్చి, విషయాన్ని తన భర్త హన్మంత్‌తో సహా కుటుంబసభ్యులకు తెలియజేసింది.అప్పుడు హన్మంత్ సదరు మహిళతో మాట్లాడగా.. ఆమె మరో ప్లాన్ వేసింది. తనకు మరో 9.40 లక్షలు ఇస్తే మొత్తం 41.40 లక్షలు అవుతుందని.. అందుకు తాను వడ్డీతో కలిపి మొత్తం రూ.57 లక్షలు ఇస్తానని నమ్మబలికింది. దాంతో హన్మంత్, అతని కొడుకు కలిసి ఆమె అకౌంట్‌కి డబ్బులు పంపించారు. అయితే.. అనుకున్న సమయానికి డబ్బులు ఇవ్వకపోవడంతో, వాళ్లు సదరు మహిళను నిలదీశారు. అప్పుడు ఆ మహిళ, అసలు మీరు నాకు డబ్బులే ఇవ్వలేదంటూ ప్లేటు ఫిరాయించారు. దీంతో వాళ్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమెని పోలీస్ స్టేషన్‌కి పిలిపించి విచారించగా.. వాళ్లు తనకు డబ్బులు ఇవ్వలేదని, వారివద్ద సాక్ష్యం ఉంటే కోర్టుకు వెళ్లమని చెప్పింది. ఈ దెబ్బకు బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# బీజేపీ ఎంపిని అరెస్టు చేయాలి

**హైదరాబాద్** ఉప్పల్ రింగు రోడ్డులో నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో మానవహారంతో నిరసనక దిగారు. రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపి బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్ ను తక్షణమే అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బొంతు శ్రీదేవి , బన్నాల గీతా ప్రవీణ్ లతో పాటు పెద్దఎత్తున మానవహారం లో పాల్గొన్నారు.బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రెజ్లర్ల పై లైంగిక వేధింపుల కేసులో తన ఎంపిని కాపాడుకోవటానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తామని తెల్లారి లేస్తే ఉపన్యాసాలు ఇచ్చేవారు దేశం కోసం పతకాలు తెచ్చిన వారిని అన్యాయం చేస్తే ఊరుకునేది లేదన్నారు. మహిళా రెజ్లర్లకు న్యాయం చేసే వరకూ తమ ఉద్యమం కొనసాగిస్తామని బొంతు రామ్మోహన్ స్పష్టం చేశారు ...

# ఆదివారం మండనున్నఎండ

**విజయవాడ** ఆదివారం రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో 44ీఅ - 45ీఅ ల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల సంస్థ హెచ్చరించింది. ముఖ్యంగా వృద్దులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలి. ప్రయాణాల్లో ఉన్నవారు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

# ఇంధన పొదుపు రాష్ట్రంగా ఏపీ

**విజయవాడ :** ఇంధన పొదుపు ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా అవతరించింది. ఇంధన సంరక్షణ, సామర్థ్య చర్యలు అమలు చేయడం ద్వారా రూ. 4 వేల కోట్లకు పైగా ఆదా చేసింది. గత నాలుగు నుండి ఐదేళ్లలో ఇంధన శాఖ పొదుపు చర్యల ద్వారా రూ.4,088 కోట్ల విలువైన సుమారు 5600 మిలియన్ యూనిట్ల(ఓఐ) విద్యుత్ ను ఆదా చేసింది. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ అంచనా ప్రకారం ఆంధ్రప్రదేశ్ మొత్తం డిమాండ్ 66 వేల మిలియన యూనిట్లలో 25 శాతం ఆదా చేయగలదు. రాష్ట్ర ఇంధన శాఖ 2030 నాటికి 11 వేల మిలియన్ యూనిట్లు ఆదా చేయడానికి ఎనర్జీ ఎఫిషియన్సీ చర్యలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని యోచిస్తోంది. అంటే సంవత్సరానికి 1700 మిలియన్ యూనిట్లను ఆదా చేయాలన్నది లక్ష్యంగా పెట్టుకుంది.ఇంధన పొదుపు సామర్థ్యాన్ని వెలికి తీసే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్కారు అన్ని ప్రభుత్వ శాఖల్లో ప్రత్యేకంగా ఎనర్జీ కన్జర్వేషన్(ఇఅ) సెల్ లను రూపొందించినట్లు ఏపీ ఇంధన పరిరక్షణ మిషన్ సీఈవో ఎ. చంద్రశేఖర రెడ్డి తెలిపారు.'విద్యుత్ ను సమర్థవంతంగా వాడటాన్ని ప్రోత్సహించడం, విద్యుత్ వాడకాన్ని, బిల్లులను వీలైనంత వరకు తగ్గించడమే ఎనర్జీ ఎఫిషీయన్సీ సెల్స్ ప్రధాన ఉద్దేశం. దీని వల్ల అన్ని శాఖలపై ఆర్థిక భారం తగ్గుతుంది. నివాస సముదాయాల్లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

ఇందుకోసం ఎకో నివాస్ సంహిత కోడ్ ను తీసుకువచ్చేందుకు యోచిస్తోంది. ఇంధన సామర్థ్య నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు గాను, ఖయి పథకం కింద కొత్త పరిశ్రమల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది' అని ఏపీఎస్ఈసీఎం మాజీ సీఈవో చంద్రశేఖర రెడ్డి తెలిపారు.దేశంలోనే అత్యుత్తమ ఎనర్జీ ఎఫిషీయంట్ రాష్ట్రాల్లో ఏపీ ఒకటని, సమీప భవిష్యత్తులో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఏపీఎస్ఈసీఎం మాజీ సీఈవో చంద్రశేఖర రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలు పెరుగుతుండటం వల్ల వచ్చే ఏడేళ్లు అత్యంత వేడిగా ఉంటాయని నివేదికలు చెబుతున్నట్లు చంద్రశేఖర రెడ్డి గుర్తు చేశారు. ఈ పరిస్థితిని ఎదుర్కోవడంలో ఎనర్జీ ఎఫిషీయంట్ 50 శాతం దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎకాలజీ, ఎకానమీ, జీవన నాణ్యతకు ప్రయోజనం చేకూర్చడంలో ఎనర్జీ ఎఫిషియన్సీది ప్రధాన పాత్ర అని తెలిపారు. 2011-12 లో విద్యుత్ కోసం వేగంగా పెరిగిన డిమాండ్, డిమాండ్, సప్లై మధ్య అసమతుల్యత వల్ల రాష్ట్ర సర్కారు పొదుపు చర్యలు తక్షణ ప్రాతిపదికన అమలు చేసినట్లు తెలిపారు. 2011లో ఎనర్జీ కో-ఆర్డినేషన్ సెల్ మెంబర్ సెక్రటరీగా చంద్రశేఖర రెడ్డి నియమితులయయ్యారు.

ఆ తర్వాత ఏపీఎస్ఈసీఎం సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. తన నాయకత్వంలో ఇంధన పొదుపును సాధించడంలో ఉత్తమ పనితీరు కనబరిచారు. అలా భారత రాష్ట్రపతి నుంచి నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2022 తో సహా రాష్ట్రానికి ఐదు జాతీయ అవార్డులు రావడంలో కీలక భూమిక పోషించారు. జాతీయ ఇంధన సంరక్షణ అవార్డులను చంద్రశేఖర రెడ్డి మూడుసార్లు అందుకున్నారు. రాష్ట్రంలో రూ. 412 కోట్ల విలువైన 30కి పైగా ఎనర్జీ ఇన్వెస్ట్‌మెంట్ ప్రాజెక్టులను గుర్తించడంలో చంద్రశేఖర రెడ్డి కీలక పాత్ర పోషించారు.

# మంత్రి జోగి రమేష్ అనుచరులమంటూ.... టూరిస్ట్ బస్సులపై దాష్టీకం

విజయవాడ : పెనుగంచిప్రోలు విజయవాడ రహదారి పై మంత్రి జోగి రమేష్ ఎమ్మెల్యే స్టిక్కర్లు ఉన్న రెండు కార్లలో వచ్చిన వ్యక్తులు, ఆయన అనుచరులం అంటూ బీభత్సం సృష్టించారు. బస్సుల్ని ఆపుతూ ... నిలదీసిన వారిపై దాడులకి దిగారు. విషయం లిసిన స్థానికులు వారిని చితక్కొట్టి పోలీసులకి అప్పగించారు...

# ఏపీలో పెరిగిన అండర్ గ్రౌండ్ వాటర్

**విజయవాడ,** ప్రస్తుత నీటి సంవత్సరంలో రాష్ట్రంలో భూగర్భజలాల్లో 650.22 టీఎంసీలు మిగిలాయి. నీటి సంవత్సరం జూన్ 1తో ప్రారంభమై మరుసటి ఏడాది మే 31తో ముగుస్తుంది. ప్రస్తుత అంటే 2022?23 నీటి సంవత్సరం మరో మూడురోజుల్లో ముగియనుంది. రాష్ట్రంలో ప్రస్తుత నీటి సంవత్సరంలో నైరుతి, ఈశాన్య రుతుపవనాల ప్రభావం వల్ల సగటున 967 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 1,046.9 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.వర్షాలు సమృద్ధిగా కురవడం.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలసంరక్షణ చర్యల వల్ల రికార్డు స్థాయిలో వర్షపు నీరు భూగర్భంలోకి ఇంకింది. భూగర్భజలాలు 961.42 టీఎంసీలయ్యాయి. ఇందులో సాగు, తాగు, గృహ తదితర అవసరాలకు 913.35 టీఎంసీలు వినియోగించుకోవడానికి వీలుందని భూగర్భజలవనరుల అధికారులు లెక్కగట్టారు.కానీ నీటి సంవత్సరం ముగింపు దశకు చేరుకునేటప్పటికి అంటే ఆదివారానికి కేవలం 263.13 టీఎంసీల భూగర్భజలాలను మాత్రమే ప్రజలు వినియోగించుకున్నారు. దీంతో భూగర్భజలాల్లో 650.22 టీఎంసీలు మిగిలాయి. జలసంరక్షణ చర్యల ద్వారా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భంలోకి ఇంకేలా చేసి, భూగర్భజలాలను పెంచడంతోపాటు వాటిని పొదుపుగా వినియోగించుకోవడం ద్వారా భూగర్భజలాల పరిరక్షణలో మన రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని అధికారవర్గాలు తెలిపాయి. అక్టోబర్ ఆఖరుకు వర్షాకాలం ముగిసిన తరువాత నవంబర్‌లో రాష్ట్రంలో భూగర్భజలాలు సగటున 6.13 మీటర్లలో లభ్యమయ్యేవి. రాష్ట్రంలో 15 లక్షల వ్యవసాయ బోరుబావులను భూగర్భజలవనరుల శాఖ జియోట్యాగింగ్ చేసింది.వాటికి అదనంగా మరో లక్షకుపైగా వ్యవసాయ బోరుబావులు ఉంటాయని అంచనా. భూగర్భజలమట్టాన్ని 1,806 పిజియోమీటర్ల ద్వారా భూగర్భజలవనరుల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు లెక్కిస్తూ పర్యవేక్షిస్తున్నారు. రబీలో, వేసవిలో సాగు, తాగు, గృహ అవసరాల కోసం బోరుబావుల నుంచి భారీ ఎత్తున ప్రజలు నీటిని తోడేశారు.తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికంగా 3.95 మీటర్ల మేర భూగర్భజలాలను తోడేయగా, నెల్లూరు జిల్లాలో అత్యల్పంగా 0.37 మీటర్ల మేర భూగర్భజలాలను వినియోగించుకున్నారు. వర్షాభావ ప్రాంతాలైన అనంతపురం జిల్లాలో 2.79, శ్రీసత్యసాయి జిల్లాలో 3.29 మీటర్ల మేర రబీలో భూగర్భజలాలను వినియోగించుకున్నారు. నవంబర్ నుంచి మే వరకు సగటున 2.54 మీటర్ల మేర భూగర్భజలాలను వాడుకోవడంతో భూగర్భజలమట్టం 8.67 మీటర్లకు పడిపోయింది. నీటి సంవత్సరం ముగిసేటప్పటికి రాష్ట్రంలో సగటున 8.67 మీటర్లలో భూగర్భజలాలు లభ్యమవుతున్నాయి. బాపట్ల జిల్లాలో కనిష్ఠంగా 3.59 మీటర్లలోనే భూగర్భజలాలు లభ్యమవుతుండగా.. ఏలూరు జిల్లాలో గరిష్ఠంగా 20.95 మీటర్ల లోతుకు వెళ్తేగానీ భూగర్భజలాలు దొరకని పరిస్థితి.వర్షాభావ ప్రాంతాలైన అనంతపురం జిల్లాలో 7.84, శ్రీసత్యసాయి జిల్లాలో 8.35 మీటర్లలోనే భూగర్భజలాలు లభ్యమవుతుండటం గమనార్హం. జూన్ 1 నుంచి కొత్త నీటి సంవత్సరం 2023?24 ప్రారంభమవుతుంది. గతేడాదిలానే ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్న వాతావరణశాఖ అంచనాల నేపథ్యంలో.. భూగర్భజలాలు పుష్కలంగా పెరిగే అవకాశం ఉందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి.

# పండుగ వాతావరణంలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు




ఎలిగేడు మండలంలోని ధూళికట్ట క్లస్టర్ పరిధిలో రైతు దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)** రైతు సంక్షేమం దిశగా పటిష్ట చర్యలు తీసుకొని, ప్రతి దశలో రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ తెలిపారు.శనివారం ఎలిగేడు మండలంలోని ధూళికట్ట క్లస్టర్ పరిధిలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలో భాగంగా రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ పాల్గొన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని వివరిస్తూ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రభుత్వం అందించిన సందేశాన్ని రైతులకు చదివి వినిపించారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకున్న రైతులు వారి అనుభవాలను తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గత 9 సంవత్సరాలుగా రైతుల అభ్యున్నతి కోసం చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలు, దాని వల్ల కలిగిన లబ్ధిని రైతులకు గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ప్రకృతి వైపరీత్యాల నుంచి సంరక్షణ కోసం పంట కాలం ఒక నెల ముందు వేయడం, ఆయిల్ పామ్ సాగు కోసం ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వివరించేందుకు రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. గతంలో ఉన్న కరెంట్ కష్టాలను పరిష్కరిస్తూ క్లస్టర్ పరిధిలో 872 వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు సరఫరా చేస్తున్నామని , ఈ క్లస్టర్ పరిధిలో 159 మంది రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ క్రింద 11 లక్షల 91 వేల సబ్సిడీ అందించామని, ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా దూళికట్ట క్లస్టర్ పరిధిలో సాగు విస్తీర్ణం 2014 లో ఉన్న 6226 ఎకరాల నుంచి నేడు 40 శాతం పెరిగి 8227 ఎకరాలకు చేరుకుందని కలెక్టర్ తెలిపారు.

ముందస్తు సాగుపై రైతులు చర్చించాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు తో సందేహాలను నివృత్తి చేసుకుంటూ లాభదాయకంగా సాగు చేయాలని కలెక్టర్ కోరారు. మార్చి చివరి నాటికి యాసంగి కోతలు జరిపేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ యాసంగి కాలంలో అకాల వర్షాల కారణంగా ఎలిగేడు ప్రాంతంలో రైతులు నష్టపోయారని, దీని నివారణకు ప్రస్తుతం పుష్కలంగా నీరు అందుబాటులో ఉన్నందున వానాకాలం ముందస్తుగా సాగు చేసుకోవాలని, దీర్ఘకాలిక వరి రకాలను జూన్ 5లోపు, మధ్యకాలిక రకాలను జూన్ 15 లోపు, స్వల్పకాలిక రకాలను జూన్ 25 లోపు నార్లు పోసుకోవాలని, దీనివల్ల యాసంగి ముందు ప్రారంభించి అకాల వర్షాల వల్ల కలిగే నష్టాలు నివారించడం అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

వరి కాకుండా ఇతర పంటలు సాగు చేసి సంవత్సరానికి ఎకరానికి 30 వేల వరకు లాభం పొందవచ్చని అన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఎకరానికి 4 వేల 200 చొప్పున 4 సంవత్సరాలకు 16 వేల 800 రూపాయలు, ఆయిల్ పామ్ మొక్కలకు ఎకరానికి 11 వేల 600, డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు 22 వేల 518 రూపాయలు, మొత్తం ఎకరానికి ప్రభుత్వం 50 వేల 918 సబ్సిడీ అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులను క్షేత్రస్థాయిలో కలిసి అనుభవాలు తెలుసుకోవాలని, ప్రత్యామ్నాయ సాగు దిశగా ఆయిల్ పామ్ ను రైతులు ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ కోరారు. పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతు ఆయిల్ పామ్ సాగు చేసి ప్రభుత్వం అందించే సబ్సిడీ పొందవచ్చని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు, మండల వ్యవసాయ అధికారి ఎం. ఉమాపతి, ధూళికట్ట గ్రామ సర్పంచ్ కావేరి, ఉప్పిరితోట సర్పంచ్ ఐలయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి పి. పద్మ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# వైసీపీ గూటికి కేశినేని...

**విజయవాడ :** బెజవాడ తెలుగు దేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడు కేశినేని శ్రీనివాస్ (నాని) వ్యవహారం తీవ్ర స్థాయిలో చర్చనీయాశంగా మారింది. వరుసగా ఆయన చేస్తున్న కామెంట్స్‌తో ఆయన పార్టీ మారతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. కేశినేని నాని బెజవాడ నుంచి వరుసగా రెండు సార్లు తెలుగు దేశం పార్టీ తరఫున పార్లమెంట్ సభ్యుడిగా విజయం సాధించారు. ఆయన వ్యవహారం ఆది నుంచి రాజకీయాల్లో చర్చకు దారితీస్తోంది. తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును ఉద్దేశించి గతంలో ఆయన హాట్ కామెంట్స్ చేశారు. అవి కూడా వైరల్ అయ్యాయి. అంతే కాదు ఢిల్లీ వెళ్ళిన చంద్రబాబుకు స్వాగతం చెప్పే క్రమంలో కూడా ఆయన అనుచితంగా ప్రవర్తించారు. టీడీపీ పార్లమెంట్ సభ్యులంతా చంద్రబాబును కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం చెప్తే కేశినేని నాని మాత్రం తిప్పి కొట్టారు. అప్పట్లో అదో సంచలనంగా మారింది. అధినేత ముందే అసహనం వ్యక్తం చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో నాని చుట్టూ ప్రచారాలు కమ్ముకున్నాయి. అధినేత అంటే లెక్కలేకుండాపోయిందంటూ, నానిని కేంద్రంగా చేసుకొని సొంత పార్టీకి చెందిన నాయకులే పోస్టులు పెట్టారు. అప్పుడే పార్టీని వీడుతున్నారంటూ ప్రచారం జరిగింది. అయితే ఆ తరువాత చంద్రబాబు కేశినేని నాని కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొనటంతో అంతా సైలెంట్ ఐపోయింది.కేశినేని నాని ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసన సభ్యులతో టచ్‌లోకి వెళుతున్నారు. సాధారణంగా రాజకీయాల్లో ప్రజాప్రతినిదులు ఎదురు పడినప్పుడు పలకరించుకోవటం సహజం. అయితే అధికారిక కార్యక్రమాల్లో మాత్రం అధికార పార్టీ, ప్రతిపక్ష నేతలు దూరంగా ఉంటారు.

# తెలంగాణ జాతిపిత కేసీఆర్

**నిజామాబాద్** బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామంలో లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం లో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. రైతు వేదిక లో వ్యవసాయ ప్రగతి నివేదిక కరపత్రాలను ఆవిష్కరించిన మంత్రి వేముల తరువాత రైతులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు. మంత్రి వేముల మట్లాడుతూ కేసీఆర్ ఒక పార్టీ నాయకుడు కాదు ,యావత్ తెలంగాణ కు ఆయన జాతి పిత. కేసీఆర్ అనే వ్యక్తి లేకుంటే తెలంగాణ కు 9 ఏళ్ల కిందటి పరిస్థితే మళ్లీ వస్తది. తెలంగాణ పథం వాడితే అసెంబ్లీ రికార్డు నుండి తొలగించిన పరిస్థితి అనాడు ఎదుర్కున్నము. కాల్వల్లో ,బోర్లలో నీళ్లు లేని పరిస్థితి. కరెంట్ కోసం అరిగొస పడ్డ పరిస్థితి. రాష్ట్ర ఏర్పాటుకు ముందు తెలంగాణ రైతుకు ఎప్పుడు కష్టాలే ఉండేవి. ఏనాడు కూడా రైతు సుఖంగా లేకుండే . ఆంధ్ర పాలకుల బాధలు పడలేక. మన రాష్ట్రం మనకు కావాలని పోరాట జెండాను ఎత్తుకొని ముందుకు అడుగు వేసిన గొప్ప వ్యక్తి కేసీఆర్. మన నీళ్ళు ,మన నిధులు ,మన ఉద్యోగాలు మనకు కావాలని యావత్ ప్రజలను ఏకం చేసిన వ్యక్తి కేసీఆర్. పదవులను తృణ ప్రాయంగా వదిలేసి తెలంగాణ కోసం 2001 లో జండా పట్టిన వ్యక్తి కేసీఆర్. సమైక్య పాలన లో తెలంగాణ అనే పదం వాడేందుకు కూడా బయపడ్డాయి రాజకీయ పార్టీలు. కేసీఆర్ గులాబీ జెండా తో బయల్దేరిన నాడే ప్రజలకు బరోసా ఇచ్చారు. ఉద్యమం నుండి వెనుదిరిగితే రాళ్లతో కొట్టి చంపండి అని ఆనాడే చెప్పి,పోరాడి తెలంగాణను సాధించారు కేసీఆర్. సాధించుకున్న తెలంగాణ ను అన్ని రంగాల్లో ప్రగతి పథం లో నడిపిస్తున్నారు సీఎం కేసీఆర్ .. తెలంగాణ వచ్చినాక నీళ్ళు ,కరెంట్,ఉద్యోగాలు అన్ని వచ్చినాయి. కేసీఆర్ అనే వ్యక్తి లేకుంటే తెలంగాణ కుమళ్లీ 9 ఏళ్ల కిందినాటి పరిస్థితే పడుతది . సిఎం కేసీఆర్ ముందు చూపుతో గోదాం లను నిర్మించాలనే ఆలోచన చేయటం వల్ల ఈ రోజు రైతులకు తిప్పలు తప్పినవి. ఈరోజు బాల్కొండ నియోజకవర్గం లో 52 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం లను నిర్మించుకున్నం. తెలంగాణ ఏర్పాటుకు ముందు రైతులకు రైతు బంధు వచ్చేది కాదు..ఇది సీఎం కేసీఆర్ రైతులకు కల్పిస్తున్న ధీమా. ప్రపంచం లనే ఎక్కడ లేని విధంగా రైతు బీమా ను అమలు చేస్తున్న వ్యక్తి కేసీఆర్ ఒక్కరే. ప్రపంచానికి అన్నం పెట్టే రైతుకు అండగా ఉంటున్న కేసీఆర్ కు అందరం మద్దతు తెలపాలని అన్నారు.

## క్యాజువల్ సెలవులు వెంటనే పునరుద్దించాలి

**– లేకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తాం**

**– సీఐటీయూ డిమాండ్**

**శ్రీకాకుళం** నీలం జ్యూట్ మిల్ లో యాజమాన్యం తగ్గించిన రెండు క్యాజువల్ సెలవులు వెంటనే పునరుద్ధరించాలని లేకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి. తేజేశ్వరరావు నీలం జ్యూట్ మిల్ కార్మిక సంఘం అధ్యక్షులు ఎమ్.నాగేశ్వరరావు హెచ్చరించారు. శ్రీకాకుళం మండలం భైరి సింగుపురం వద్ద గల నీలం జ్యూట్ మిల్ యాజమాన్యం తగ్గించిన రెండు క్యాజువల్ సెలవులు పునరుద్ధరించి గతంలో మాదిరిగా ఆరు క్యాజువల్ సెలవులు అమలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శ్రీకాకుళం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డీసీఎల్ ఎస్ డి వి ప్రసాదరావు యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలం జ్యూట్ మిల్ లిమిటెడ్ పరిశ్రమలో 500 మంది కార్మికులు పనిచేస్తున్నారని 1987 పరిశ్రమ ప్రారంభం నుండి కార్మికులందరికీ క్యాజువల్ లీవ్లు 6 యాజమాన్యం అమలుచేస్తూ వస్తున్న విధానానికి భిన్నంగా 2023 జనవరి నుండి కార్మికుల లీవ్ రికార్డులో క్యాజువల్ లీవ్లు-ఆరుకు బదులు రెండు శెలవులు తగ్గించి నాలుగు శెలవులు మాత్రమే యాజమాన్యం నమోదు చేసిందని తెలిపారు. యాజమాన్యం ఏకపక్షంగా కార్మికులకు రెండు క్యాజువల్ లీవ్ లు తగ్గించడం కార్మిక వ్యతిరేకమైన చర్య అని దీనిని కార్మికులంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. యాజమాన్యం తప్పుడు పద్ధతులు అవలంబిస్తూ కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు. కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఇస్తూ తీవ్ర శ్రమ దోపిడీకి గురిచేస్తున్న యాజమాన్యం మరోవైపు ఇస్తున్న సెలవులు తగ్గించడం సరైనది కాదని అన్నారు. సెలవులు తగ్గించిన యాజమాన్య చర్యను వ్యతిరేకిస్తూ క్యాజువల్ సెలవులు ఆరు పునరుద్దరించాలని కోరుతూ కార్మికులంతా సంతకాలు చేసిన వినతిపత్రాన్ని యాజమాన్యంకు అందజేయడం జరిగిందని అన్నారు. కార్మికులు సంతకాలు చేసి యాజమాన్యానికి అందజేసిన కాపీని డీ.సి.ఎల్ కు అందజేసారు.

## రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న కర్నాటక మంత్రి

**కర్నూలు** కర్నూలు జిల్లా, మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ని కర్ణాటక జల వనరుల, చిన్న నీటిపారుదల శాఖ మంత్రి యన్ యస్. బోసు రాజు దర్శించుకున్నారు. వీరికి శ్రీ మఠం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు శేష వస్త్రం కప్పి ఫలమంత్రాక్షితలతో ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహ స్వామి,బిందు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బాక్సర్ హరీష్ కుటుంబానికి తోడుగా బాక్సర్లు



**శ్రీకాకుళం** నగరానికి చెందిన బాక్సర్ హరీష్ ఎంతో మంది విద్యార్థులను బాక్సర్లు గా మలచి జిల్లాకు మంచి పేరు తెచ్చారు. కొన్ని నెలల క్రితం ఘోర రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకుంటూ ఇబ్బందుల్లో ఉన్నారు. వృత్తి రీత్యా బాక్సర్ కావటంతో ఇప్పుడు ఏమి చేయలేని పరిస్థితి. మందులకు, వైద్య పరీక్షలకు కూడా లేక కుటుంబం చాల కష్టాల్లో పడింది. ఇది గమనించిన నగరానికి చెందిన కేన్యు రియో కరాటే చీఫ్ రెడ్డి ఢిల్లేశ్వర్ రావు తోటి బాక్సర్లను, కరాటే, కుంగ్-ఫు మాస్టర్లు సహాయం కోరగా, ముందుకు వచ్చిన తోటి బాక్సర్లు శనివారం 15 వేల రూపాయలను హరీష్ కు అందించారు.

అనంతరం మాట్లాడుతూ హరీష్ కుటుంబానికి ఆదుకోవటానికి ఆంధ్ర తో పాటు తెలంగాణ బాక్సర్లు, కరాటే, కుంగ్-ఫు మాస్టర్లు ముందుకు వస్తున్నారని, మరి కొద్ది రోజుల్లో ఆ మొత్తాన్ని అందిస్తామని, ఇదివరకే హరీష్ కు సాయం చేశామని, ముందు ముందు హరీష్ కు అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తోటి బాక్సర్ కష్టాన్ని అర్థంచేసుకుని, సాయం చేస్తున్న ఆంధ్ర, తెలంగాణ మాస్టర్స్ కి ధన్యవాదాలు తెలిపారు.

## చీమకుర్తిలో వాలంటీర్లకు వందనం

**ఒంగోలు** ప్రకాశం జిల్లా చీమకుర్తి పట్టణంలోని బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి కళ్యాణ మండపంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. వాలంటీర్లు యొక్క సేవ గుణాన్ని మేమందరం గుర్తు చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం వాళ్లకి అవార్డులు ఇవ్వడం తమకెంతో గర్వంగా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ తీసుకువచ్చిన జన్మభూమి కమిటీ లో దోపిడీ దొంగలను ఏర్పాటు చేశారని విమర్శించారు.

జగన్మోహన్ రెడ్డి గ్రామాల్లో స్వచ్ఛంద సేవకులను ఏర్పాటు చేశారని అన్నారు చంద్రబాబు నాయకుడిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తుక్కుతుక్కుగా ఓడించి తీరుతామని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజర్ సుధాకర్ ధ్వజమెత్తారు .ఎమ్మెల్యే టీజర్ సుధాకర్ మాట్లాడుతూ మరలా ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉందని మరోసారి గుర్తు చేస్తున్నా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే వాలంటరీ వ్యవస్థ ఉండదు సచివాలయం వ్యవస్థ ఉండదు మరలా జన్మభూమి కమిటీ అంటూ ఏర్పాటు చేస్తాడు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటరీ వ్యవస్థ ఎంతోమందికి ఉపయోగపడుతుందని వాలంటీర్లు పథకాలు తీసుకుని గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్తుంటే అవ్వ తాత కళ్ళల్లో ఆనందానికి హద్దులు లేవు అని ఎమ్మెల్యే టీజర్ సుధాకర్ బాబు అన్నారు . వాలంటీర్లకు సేవారత్న, సేవా వజ్ర బిరుదులతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు,మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు వైస్సార్ సీపీ నాయకులు మండల అధికారులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉచితాల ఖరీదు ఏడాదికి రు. 50 వేల కోట్లా ?

**– కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుంది మొసళ్ళపండగ**



బెంగళూర్ : కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుంది మొసళ్ళపండగ. ఎందుకంటే ఈమధ్యనే జరిగిన ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలిచిన విషయం తెలిసిందే. గెలుపుకోసం పార్టీ ఏమి కసరత్తు చేసిందో తెలీదు కానీ ఐదు గ్యారెంటీ స్కీముల పేరుతో హామీలిచ్చేసింది. బీజేపీ మీద వ్యతిరేకత బీజేపీలో అంతర్గత గొడవలు కాంగ్రెస్ ఇచ్చిన ఉచిత హామీలు అన్నీ కలిసి హస్తంపార్టీని మంచి మెజారిటీతో అధికారంలోకి తెచ్చాయి. అయితే ఐదు హామీలను అమలుచేయాలంటే ఏడాదికి రు. 50 వేల కోట్లు ఖర్చవుతుందని లెక్కతేలింది.జనాలను ఆకర్షించేందుకు ఏపార్టీ అయినా ఇపుడు అవలంభిస్తున్నది ఉచిత హామీలనే. ఏపీ కర్నాటక తమిళనాడు తెలంగాణా ఏ రాష్ట్రమూ దీనికి మినహాయింపు కాదు. ఏ పార్టీ కూడా ఉచితాలను పక్కనపెట్టి అభివృద్ధి మంత్రంతో గెలుస్తామని చెప్పే పరిస్థితిలేదు. అందుకనే రాష్ట్రాభివృద్ధిని పక్కనపెట్టేసి ముందు అధికారంలోకి వస్తేచాలని అన్నీపార్టీలు ఉచితహామీలపైనే దృష్టిపెట్టాయి. కర్నాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమిటంటే గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్లవరకు ఉచిత విద్యుత్.గృహలక్ష్మి పథకంలో ప్రతి మహిళకు నెలకు రు. 2 వేలు అన్నభాగ్య పథకంలో పేద కుటుంబాలకు నెలకు పదికిలోల బియ్యం యువనిధి కింద గ్రాడ్యుయేట్ నిరుద్యోగికి నెలకు రు. 3 వేలు డిప్లొమా హోల్డర్ కు నెలకు రు. 1500 భృతి. శక్తి పథకంలో మహిళలకు జిల్లాల్లో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. ఉచితాల అమలుకు సంబంధించి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నాయకత్వంలో ఏడాదికి అయ్యే ఖర్చును ఉన్నతాధికారులు లెక్కలేశారు.ఈ లెక్కల్లోనే ఏడాదికి రు. 50 వేల కోట్లవుతుందని తేలింది. అంటే ప్రభుత్వంపై ఇపుడున్న ఖర్చుకు అదనంగా రు. 50 వేల కోట్ల భారమన్నమాట. ప్రభుత్వ ఆదాయంలో అత్యధిక భాగం చితపథకాలు సంక్షేమపథకాలకు ఖర్చయిపోతున్నాయి. ఇక ఉద్యోగుల జీతాలు పెన్షనర్లకు చెల్లించే పెన్షన్ ఎలాగూ తప్పదు. ఇక అభివృద్ధి కార్యక్రమాల అమలుకు నిధులు ఎక్కడినుండి వస్తాయి ? మరీ ఉచితహామీల ట్రెండ్ ఎంతకాలం కంటిన్యు అవుతాయో అంతకాలం అభివృద్ధిగురించి మరచిపోవాల్సిందే.

## ఘటన దురదృష్టకరం..బాధాకరం

**విజయవాడ** ఒడిశా రైలు ప్రమాద ఘటనపై ప్రజాశాంతి పార్టీ అధినేత కే.ఏ పాల్ స్పందించారు. ఘటన చాలా దురదృష్టకరం. వందలాది మంది చనిపోవడం బాధాకరమని అన్నారు. ఘటనకు ప్రధాని మోడీ భాధ్యత వహించాలి. భాధ్యుడిగా మోడీ రాజీనామా చేయాలి. భాద్యులైన అధికారులందరిని విధుల నుంచి తొలగించాలి. రైల్వే శాఖ మంత్రి ఎవరో ఎవర్కి తెలియదు. అన్ని శాఖలను మోడీ గ్రిప్ లో పెట్టుకున్నారు కాబట్టి..ఘటనకు కూడా ఆయనే బాధ్యుడు. ప్రపంచంలో 40 ఏళ్లలో ఇంత ఘోర ప్రమాదం ఎక్కడా జరగలేదు. ప్రమాద మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నానని అన్నారు. ....

### ఉద్యోగుల మచ్చిక కోసమే

## పీఆర్సీ బిస్కెట్లేస్తున్నారా ?

**అమరావతి :** ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే 12వ పీఆర్సీ ఏర్పాటుపై ప్రభుత్వం కసరత్తులు మొదలుపెట్టింది. ఈ ఏడాది జూలైలో కొత్త పీఆర్సీ అమల్లోకి రావాల్సుంది. అయితే వివిధ కారణాలతో జూన్లో పీఆర్సీ కమిటి వేస్తున్న కారణంగా జూలైలో అమలుసాధ్యంకాదు. కొత్త పీఆర్సీని నియమించాలని వెంటనే సిఫారసులను అమల్లోకి తీసుకురావాలని ఉద్యోగుల సంఘాలు ప్రభుత్వాన్ని ఎప్పటినుండో డిమాండ్లు చేస్తున్నాయి. ఈ డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కార్యాలయం అవసరమైన వేదికను సిద్ధంచేస్తోంది.పీఆర్సీ కమిటి ఛైర్మన్ గా రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ సమీర్ శర్మతో పాటు మరికొందరి పేర్లను పరిశీలిస్తున్నారు. ఛైర్మన్ గా ఎవరున్నా ఉద్యోగులకు మేలుజరిగే సిఫారసులు ఉంటాయనే ప్రచారం మొదలైంది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే కమిటి కూడా అవసరమైన సిఫారసులను చేస్తుందనటంలో సందేహంలేదు. జీతబత్యాల విషయంలో ఉద్యోగులకు లబ్దిజరగాలంటే పీఆర్సీ కమిటియే సరైన వేదికని అందరికీ తెలిసిందే.ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే పోయినసారి పీఆర్సీ నివేదికను అమలుచేయటంలో ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాల మధ్య పెద్ద వివాదమే రేగిన విషయం తెలిసిందే. ఉద్యోగులు ఆశించినంత స్థాయిలో జీతాలు పెంచేదిలేదని ప్రభుత్వం చెప్పింది. దాంతో పీఆర్సీ నివేదికలో చెప్పిన సిఫారసుల ప్రకారం జీతాలు పెరగాల్సిందే అని ఉద్యోగసంఘాలు పట్టుబట్టారు.మొత్తానికి ఇదే విషయమై రెండువైపులా భీష్మించుకుని కూర్చోవటంతో పెద్ద గొడవే అయ్యింది. ఇప్పటికీ ఆ వివాదం ముగియలేదనే చెప్పాలి. అది ముగియకుండానే కొత్తగా మరో పీఆర్సీ అంటే పరిస్దితులు ఎలాగుంటాయో తెలీదు.పీఆర్సీ అమలుకావచ్చు జీతాలు మొదటితేదీన ఇచ్చే విషయం కావచ్చు డీఏల్లాంటి అనేక అంశాల కారణంగా ఉద్యోగులు ప్రభుత్వంపై బాగా మండిపోతున్నారు.

మరి ఉద్యోగుల్లోని మంటను చల్లార్చాలంటే కచ్చితంగా వాళ్ళను సంతృప్తిపరిచేట్లుగానే రాబోయే పీఆర్సీ కమిటి సిఫార్సులుండాలని ప్రభుత్వానికి బాగా తెలుసు.కొత్త పీఆర్సీని నియమించాలి కమిటి అధ్యయనం చేయాలి సిఫారసులు చేయాలి. మళ్ళీ వాటిపై ఉద్యోగసంఘాలతో చర్చించి ఫైనల్ చేయాలి. ఇదంతా జరిగేటప్పటికి ఎంతకాలం పడుతుందో ఎవరు చెప్పలేరు. కాకపోతే ఎన్నికల సంవత్సరం కాబట్టి స్పీడుగానే ప్రక్రియ చేపట్టే అవకాశముంది.

## 60 వరకు ఏపీ మృతులు

**విజయవాడ :** ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లా బహనాగా రైల్వే స్టేషన్ లో శుక్రవారం రోజు ఘోర రైలు ప్రమాదం జరిగిన విషయం గురించి అందరికీ తెలిసిందే. అయితే ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించారు. ట్విట్టర్ వేదికగా ప్రమాదంలో ప్రమాద ఘటన తనను తీవ్రగ్భ్రాంతికి గురి చేసిందని వివరించారు. అలాగే రైల్వే అధికారులతో మాట్లాడి ఏపీకి చెందిన బాధితుల వివరాలను సేకరిస్తున్నామని వెల్లడించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. 50 నుంచి అరవై మంది చనిపోయి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ విషయాలు తెలుసుకునేందుకు ప్రభుత్వం ఓ టీంను ఒడిశా పంపించింది. అమర్ నేతృత్వంలోనే బృందం ఒడిశా అధికారులతో మాట్లాడి మృతుల వివరాలు తెలుసుకుంటోంది. కోరమాండర్ ఎక్స్ ప్రెస్ లో ఎక్కి ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన మొత్తం ప్రయాణికుల సంఖ్య 178. అయితే ఇందులో ఫస్ట్ క్లాస్ ఏసీలో తొమ్మిది మంది, సెకండ్ క్లాస్ ఏసీలో 17 మంది, థర్డ్ ఏసీలో 114 మంది, స్లీపర్ క్లాస్ లో 38 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

ఫస్ట్ క్లాస్ంఅ – 9

సెకండ్ క్లాస్ ంఅ – 17

థర్డ్ క్లాస్ ం – 114

స్లీపర్ క్లాస్లో: 38

రాజమండ్రికి చెందిన 21 మంది సేఫ్.. మరో ముగ్గురి కోసం గాలింపు

ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లా బహనాగా రైల్వే స్టేషన్ లో శుక్రవారం రోజు ఘోర రైలు ప్రమాదం జరిగిన విషయం అందరికీ తెలిసిందే. ఈ ఘటనలో షాలిమార్–చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్ ప్రెస్ కూడా ప్రమాదానికి గురైంది. అయితే ఈ ఎక్స్ ప్రెస్ కు చెందిన 15 బోగీలు బోల్తా పడ్డాయి. ఈ రైలులో రాజమండ్రికి వచ్చేందుకు 24 మంది ప్రయాణికులు రైలు ఎక్కినట్లు రైల్వే అధికారులు తెలిపారు. అందులో 21 మంది సురక్షితంగా ఉన్నారని.. మరో ముగ్గురి ఆచూకీ కోసం ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.

ఆ రైలులో రాజమహేంద్రవరానికి చెందిన ప్రయాణికులు ఎవరైనా ఉంటే.. వారి బంధువులు స్థానిక రైల్వే స్టేషన్ లోని హెల్ప్ లైన్ నంబర్లు 08832420541, 08832420543కు సంప్రదించాలని రైల్వే అధికారులు చెబుతున్నారు. మరోవైపు రైలు ప్రమాదం కారణంగా పలు రైళ్లు రద్దు కాగా.. మరికొన్ని రైళ్లను అధికారులు దారి మళ్లించారు. దీంతో రాజమహేంద్రవరం స్టేషన్ కు వచ్చిన ప్రయాణికులతో రైల్వే స్టేషన్ అంతా రద్దీగా మారింది. చాలా మంది రైళ్ల కోసం అక్కడే వేచి చూస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రమాదంపై సమీక్ష నిర్వహించిన సీఎం జగన్... ఓ బృందాన్ని ప్రమాద ఘటన ప్రాంతానికి పంపించారు. పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్ నేతృత్వంలోని బృందం ఒడిశాకు బయల్దేరి వెళ్లింది. ఈ బృందంలో ముగ్గురు ఐఏఎస్‌లు ఉన్నారు. అమర్ వెంట సీనియర్ ఐఏఎస్ అధికారి అరుణ్ కుమార్, శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్ నవీన్ ఉన్నారు.

## హైదరాబాద్‌లో భిన్న వాతావరణం..

**హైదరాబాద్ :** ఎండ కుజడిసి ప్రజలు ఇంట్లోనే ఉండడానికి ఆసక్తిని చూపించారు. దీంతో నగరంలోని అనేక ప్రాంతాలు నిర్మానుష్యంగా మారాయి. ముఖ్యంగా సాయంత్రం 4 గంటల సమయంలో 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత గరిష్ట స్థాయికి చేరుకుందని తెలుస్తోంది. వేసవి కాలంలో భిన్న వాతావరణం చోటు చేసుకుంది. ఓ వైపు అకాల వర్షాలు కురుస్తున్నాయి.. మరోవైపు ఎండలు మండిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రత అత్యధికంగా నమోదవుతుంది. గరిష్ట పగటి ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్ నుంచి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య స్థిరంగా ఉంది.శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ సెలవుదినం కారణంగా పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల సహా శుక్రవారం మూసివేశారు. ఎండ వేడికి జడిసి ప్రజలు ఇంట్లోనే ఉండడానికి ఆసక్తిని చూపించారు. దీంతో నగరంలోని అనేక ప్రాంతాలు నిర్మానుష్యంగా మారాయి. ముఖ్యంగా సాయంత్రం 4 గంటల సమయంలో 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత గరిష్ట స్థాయికి చేరుకుందని తెలుస్తోంది.నగరంలో ఖైరతాబాద్, సెరిలింగంపల్లి, గచ్చిబౌలి పరిధిలోని ప్రాంతాల్లో గరిష్టంగా 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా, ఆ తర్వాత చార్మినార్, రామచంద్రపురం (బీహెచ్ఈఎల్ ఏరియా)లలో గరిష్ట ఉష్ణోగ్రత 41.8 డిగ్రీల సెల్సియస్ నుంచి 41.6 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదైంది. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధిక స్థాయిలో నమోదవుతున్నాయి. నల్గొండలో గరిష్టంగా 46.8 డిగ్రీల సెల్సియస్, ఖమ్మంలో 46.6 డిగ్రీల సెల్సియస్, పెద్దపల్లిలో 46.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ నుంచి 46 డిగ్రీల సెల్సియస్ మధ్య స్థిరంగా నమోదయ్యాయి. కొద్ది రోజుల పాటు తెలంగాణలో విపరీతమైన వేడి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. మరోవైపు హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో అక్కడక్కడ ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. తెలంగాణలో నైరుతి రుతుపవనాలు ప్రారంభమయ్యి జూన్ 14 వరకు కొనసాగుతాయని అంచనా వేస్తున్నారు.

## టీఎస్‌పీఎస్సీ లీకుల కేసులో ఇంకెన్ని అరెస్టులు ?

**హైదరాబాద్ :** మొదట పేపర్ లీక్.. తర్వాత కాపీయింగ్.. తర్వాత మాల్ ప్రాక్టీస్ ఇలా చెప్పుకుంటూ పోతే టీఎస్‌పీఎస్సీ వ్యవహారంలో అనేక కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. దాదాపుగా ప్రతి రోజూ అరెస్టులు చూపిస్తున్నారు. టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయం నుంచే కాకుండా వివిధ పరీక్షా కేంద్రాల నుంచి కూ డా పేపర్లు బయటకు వెళ్లాయని చెప్పి తాజాగా కీలక సూత్రధారిగా విద్యుత్ శాఖ డీఈ రమేష్‌ని అరెస్ట్ చేశారు. ఇప్పుడు ఆయనను కస్టడీకి తీసుకుని అసలు కుట్రను బయటకు లాగాలని అనుకుంటున్నారు. డీఈఈ రమేష్ హైదరాబాద్‌లోని లంగర్ హౌజ్ ప్రాంతానికి చెందిన ఓ పరీక్షా కేంద్రం ఇన్విజిలేటర్‌తో ఒప్పందం కుదుర్చుకుని ఆయన ద్వారా ప్రశ్న పత్రాలను తెప్పించారు. పరీక్ష ప్రారంభమైన ఐదు నిముషాల్లోనే రమేష్‌కు వాట్సాప్ ద్వారా ప్రశ్నపత్రం చేరేదని వెంటనే ఆయన సమాధానాలు సిద్ధం చేసి ఎంపిక చేసిన అభ్యర్థులకు బ్లూటూత్ ద్వారా చేరవేసేవారని సిట్ గుర్తించింది. సమాధానాలు సిద్ధం చేసేందుకు ఆర్టీసీ క్రాస్ రోడ్, మలక్‌పేటలలో రమేష్ రెండు ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నరా?. వాట్సాప్ ద్వారా ప్రశ్నపత్రం చేరవేసినందుకు ఇన్విజిలేటర్ తో రమేష్ ఒప్పందం కుదుర్చుకుని అడ్వాన్స్‌గా కొంత మొత్తం చెల్లించినట్టు గుర్తించారు. పరీక్షలకు హాజరైన 11 మంది అభ్యర్థులకు చెవిలో ఇమిడిపో యేలా బఠాణి గింజంత స్పీకర్ అమర్చి వాటి ద్వారా సమాధానాలను చేరవేసి నట్టు సిట్ గుర్తించింది. పరీక్ష అనంతరం చెవిలో నుండి దాన్ని బయటికి తీసేందుకు మ్యాగ్నటిక్ పరికరాన్ని విని యోగించినట్లు నిర్ధారించారు. ఇప్పటివరకు పేపర్ లీకేజీ కేసులో సిట్ 43 మందిని అరెస్టు చేసింది. పేపర్ లీకేజీ తో సంబంధం ఉన్న 50 మందిని కమిషన్ డిబార్ చేసింది. ప్రశ్నపత్రాల లీకేజీ కేసు దర్యాప్తులో ఎలక్ట్రానిక్ డివైజ్‌ల వినియోగం బట్టబయలు కావడం సంచలనంగా మారింది. ఈ హైటె-క్ వ్యవహారమంతా.. మలక్‌పేట్ కేంద్రంగా కొనసాగినట్లు- సిట్ అధికారులు గుర్తించారు. మలక్‌పేట్ నుంచి పరీక్ష హాల్‌లోని అభ్యర్థులకు మైక్రో వైర్‌లెస్ పరికరం ద్వారా రమేష్ బృందం సమాధానాలు చెప్పారు. రమేష్ ద్వారా ఒకరి నుంచి మరొకరికి మొత్తం 40 మందికి ఏఈ పేపర్ చేరింది. ఈ 40 మంది అభ్యర్థులను గుర్తించే పనిలో సిట్ బృందం పడింది. కొన్ని నెలలుగా విధులకు దూరంగా ఉంట-న్న డీఈ రమేష్‌పై గతంలోనూ పలు రకాల కేసులు ఉన్నట్లు చెబుతున్నారు.అయితే ఇన్ని కోణాలు వెలుగులోకి వస్తూంటే.. అసలు టీఎస్‌పీఎస్సీ కార్యాలయం నుంచి కకయిన కేసు వెనక్కి పోతుందేమో అన్న ఆందోళన కొంత మందిలో వ్యక్తమవుతోంది.

## ఐదు రాష్ట్రాలకు రెడీ అవుతున్న ఎన్నికల సంఘం

**హైదరాబాద్ :** తెలంగాణ సహా ఈ ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల జరిపేందుకు కేంద్రం ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. వచ్చే ఏడాది జనవరి నాటికి తెలంగాణ, మిజోరం, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీల గడువు ముగియనుంది. ఈ ఏడాది చవరి నాటికి ఈ ఐదు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే ఎన్నికల విధుల్లో భాగస్వాములయ్యే అధికారులు బదిలీలు, పోస్టింగులకు సంబంధించి ఆయా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ఎన్నికల ప్రధానాధికారులకు ఈసీ శుక్రవారం సర్క్యులర్ జారీ చేసింది. ఎన్నికల విధుల్లో ప్రత్యక్షంగా పాలుపంచుకునే అధికారులు ఎవరూ తమ సొంత జిల్లాల్లో పని చేయకుండా చూడాలాని ఆదేశించింది. అలాగే గత నాలుగేళ్లలో మూడు సంవత్సరాల నుంచి ఒకే జిల్లాలో పని చేస్తున్న వారిని, 2024 జనవరి 31వ తేదీ నాటికి మూడేళ్లు పూర్తి చేసుకోబోతున్న వారిని సైతం బదిలీ చేయాలని సూచించింది. వచ్చే జూలై 31వ తేదీ లోపు బదిలీల ప్రక్రియను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఒకవేళ ఏదైనా కారణం చేత బదిలీ చేయడం కష్టం అయితే అందుకు కారణాన్ని సీఈఓ ద్వారా తెలియజేస్తే అవసరమైన ఆదేశాలు ఇవ్వనున్నట్లు తెలిపింది. ఎన్నికల విధుల్లో భాగమయ్యే అధికారులు తమకు అభ్యర్థులు, రాజకీయ నేతలతో ఎలాంటి దగ్గరి బంధుత్వం లేదని, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీకి రెండు రోజుల ముందులోగా డిక్లరేషన్ సమర్పించాలని ఆదేశించింది. క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న వ్యక్తులను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని స్పష్టం చేసింది. 2013 డిసెంబల్ 17వ తేదీ వరకు మిజోరం ఎన్నికల గడవు ముగుస్తుండగా.. ఛత్తీస్ గఢ్ వచ్చే ఏడాది జనవరి 3వ తేదీ, మధ్యప్రదేశ్ వచ్చే ఏడాది జనవరి 6వ తేదీ, రాజస్థాన్ వచ్చే ఏడాది 14వ తేదీ, తెలంగాణ వచ్చే ఏడాది జనవరి 16వ తేదీకి ముగియనుంది. ఎన్నికల సంఘం ఇటీవలే కీలక సంస్కరణ వైపు అడుగులు వేసింది. 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, వికలాంగులకు కోసం ఇంటి నుంచి ఓటు సదుపాయం అమలుచేస్తున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ సదుపాయాన్ని కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో అమలు చేశారు. తొలి సారిగా 80 ఏళ్లు పైబడిన వారికి ఎన్నికల సంఘం ఈ సదుపాయం కల్పించగా.. చాలా మందే ఈ అవకాశాన్ని వాడుకున్నారు. ఎన్నికల సిబ్బంది ఫారం-12డితో ఓటర్ల వద్దకు వెళ్తాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. 80 ఏళ్లు పైబడిన వారు పోలింగ్ కేంద్రానికి రావాలని కోరాతమని, అలా రాలేనివారు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.దివ్యాంగుల కోసం సాక్షం అనే ఓ యాప్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు సీఈసీ ఓ ప్రకటనలో తెలిపింది. ఆ యాప్‌లో లాగిన్ అయి ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని ఎంచుకోవచ్చని వెల్లడించింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పేపర్లు, అఫిడవిట్లను సమర్పించేందుకు “సువిధ” అనే యాప్‌ను రూపొందించినట్లు ఈసీ తెలిపింది. ఈ యాప్ నుంచి అభ్యర్థులు తమ ప్రచార ర్యాలీలు, సభలకు అనుమతులు కూడా పొందవచ్చని వెల్లడించింది. కర్ణాటక అసెంబ్లీకి త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. మే 24తో అసెంబ్లీ గడువు ముగియనుంది. ఈలోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అందుకోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తుంది. త్వరలోనే ఎన్నికల తేదీలను ఈసీ ప్రకటించే అవకాశాలున్నాయి. కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి.

## మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా రమేష్ నియామకం



**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా ఎరుకల రమేష్ బాబును నియమించారు.నియామక పత్రాన్ని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు శనివారం అందజేశారు. మంథని మండలం గంగపూరికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల రమేష్ బాబుని మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గా మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో నియామక పత్రాన్ని అందజేశారు.

## ఏడాది పూర్తి చేసుకున్న విక్రమ్ సినిమా..
## నిర్మాతలకు కోట్ల లాభాలు తెచ్చిపెట్టిందిగా..!




సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజున తమిళంలో ఓ సంచలనం జరిగింది. ఆ సంచలనం పేరు విక్రమ్. లోకనాయకుడు కమల్ హాసన్ నటించిన ఈ సినిమా ఏడాది క్రితం విడుదలై బాక్సాఫీస్ దగ్గర సృష్టించిన రికార్డులు అన్నీ ఇన్నీ కావు. రోబో 2.%శీ% తర్వాత ఐదేళ్లకు ఈ సినిమా తమిళ ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఒక్క తమిళంలోనే కాదు విడుదలైన అన్ని భాషల్లోనూ కోట్లు కొల్లగొట్టింది. లోకేష్ కనగరాజ్ టేకింగ్, నటీనటులు ఫర్ ఫార్మెన్స్ కు ప్రేక్షకులు వెర్రెత్తి పోయారు. వందేళ్ళ కోలీవుడ్ సినిమా చరిత్రలో అత్యధిక మంది వీక్షించిన తమిళ సినిమాగా విక్రమ్ మూవీ సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో మలయాళ స్టార్ ఫాహాద్ ఫాజిల్, తమిళ స్టార్ విజయ్ సేతుపతి కీలక పాత్రల్లో నటించారు. సూర్య రోలెక్స్ పాత్రలో 5 నిమిషాలు మెరిసాడు. సూర్య పాత్ర సినిమాకే హైలేట్ అని చెప్పవచ్చు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని రాజ్ కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ఆర్. మహేంద్రన్‌తో కలిసి కమల్ స్వీయ నిర్మాణంలో తెరకెక్కించాడు. శనివారంతో ఈ సినిమా ఏడాది పూర్తి చేసుకుంది. ఫైనల్ రన్ లో ఈ సినిమా ఎన్ని కోట్లు వసూళ్ చేసిందో చూద్దాం. ఫైనల్ రన్ లో విక్రమ్ సినిమా రూ.207 కోట్లు( రూ.426 కోట్ల గ్రాస్) కలెక్ట్ చేసి డిస్ట్రిబ్యూటర్ లకు కళ్లు చెదిరే లాభాలు తెచ్చిపెట్టింది. పదేళ్లకు పైగా హిట్ వాసనే చూడని కమల్ కు విక్రమ్ ఇచ్చిన బూస్టప్ అంతా ఇంతా కాదు. ఇక ప్రస్తుతం కమల్ ఇండియన్-2 తో బిజీగా ఉండగా.. లోకేస్ కనగరాజ్ లియో సినిమాతో బిజీగా ఉన్నాడు.

# ధనుష్‌తో జోడీగా..



అదృష్టం అంటే త్రిషదే అంటున్నారు చెన్నై సినీ జనాలు. కొన్నేళ్ల క్రితం వరుస ఫ్లాపులతో ఈ భామ కెరీర్ ప్రశ్నార్థకంలో పడింది. అయితే 'పొన్నియన్ సెల్వన్' విజయం ఆమెకు కొత్త ఉత్సాహాన్నిచ్చింది. ప్రస్తుతం తమిళంలో ఈ అమ్మడు వరుసగా భారీ చిత్రాల్ని అంగీకరిస్తూ బిజీగా ఉంది. విజయ్ సరసన 'లియో'తో పాటు కమల్‌హాసన్ 234వ చిత్రంలో కూడా త్రిష కథానాయికగా నటిస్తున్నది. ఇటీవలే గౌరవ్ నారాయణన్ దర్శకత్వంలో ఓ మహిళా ప్రధాన చిత్రానికి అంగీకరించింది. తాజా సమాచారం ప్రకారం ధనుష్ సరసన త్రిష ఓ చిత్రంలో నటించబోతున్నట్లు తెలిసింది. స్వీయ దర్శకత్వంలో ధనుష్ నటించనున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించనుంది. ఇందులో త్రిష నాయికగా ఖరారైంది. గతంలో 'కొడి' చిత్రంలో ధనుష్‌తో జోడీ కట్టింది త్రిష. సుదీర్ఘ విరామం తర్వాత ఈ జంట వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమవడం విశేషం. ఈ చిత్రానికి ఏ.ఆర్.రెహమాన్ సంగీతాన్నందిస్తున్నారు.

# పెదకాపు పోరాటం



శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందిస్తున్న తాజా చిత్రానికి 'పెదకాపు' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'ఓ సామాన్యుడి సంతకం' ఉపశీర్షిక. విరాట్‌కర్ణ హీరోగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మిస్తున్నారు. శుక్రవారం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో హీరో విరాట్‌కర్ణ భారీ జనసమూహానికి అభివాదం చేస్తూ కనిపిస్తున్నారు. రాజకీయ, సామాజికాంశాల్ని చర్చిస్తూ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నదని, ఎమోషనల్ సోషల్‌డ్రామాగా ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: చోటా కె నాయుడు, సంగీతం: మిక్కి జే మేయర్, రచన-దర్శకత్వం: శ్రీకాంత్ అడ్డాల.

# ఆదిపురుష్ నుంచి సెకండ్ ట్రైలర్ వచ్చేస్తుంది



రోజు రోజుకు ఆదిపురుష్ సినిమాపై అంచనాలు భారీగా పెరుగిపోతున్నాయి. మరో రెండు వారాల్లో విడుదల కానున్న ఈ సినిమాపై ప్రేక్షకులే కాదు సినీ సెలబ్రెటీలు సైతం అమితాసక్తితో ఎదురు చూస్తున్నారు. రామయణం ఇతిహాసం నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు ఓం రౌత్ దర్శకత్వం వహించాడు. గతేడాది రిలీజైన టీజర్ తో చిత్రబృందం తీవ్రంగా ట్రోల్స్ కు గురైంది. గతేడాది చివర్లో విడుదలైన టీజర్ ఓ రేంజ్‌లో ట్రోల్స్‌కు గురైంది. దాంతో చిత్రయూనిట్ దెబ్బకు ఆరు నెలలు షూటింగ్‌ను వాయిదా వేసి మెరుగైన వీఎఫ్ఎక్స్‌ను తీర్చిదిద్దడంలో మునిగిపోయింది. ఇక ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు తిరుగులేని రెస్పాన్స్ వచ్చింది. టీజర్‌తో వచ్చిన నెగిటీవిటీ అంతా ట్రైలర్‌తో పటా పంచలయింది. మరో రెండు వారాల్లో రిలీజ్ కాబోతున్న ఈ సినిమాపై యావత్ సినీ ప్రేమికులు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ రెండు వారాలు చిత్రయూనిట్ ప్రమోషన్లతో తెగ బిజీ కానున్నట్లు తెలుస్తుంది. ప్రమోషన్లో భాగంగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను జూన్ 6న తిరుపతిలో భారీ ఎత్తులో జరుపనున్నారు. %ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన మరో అప్డేట్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. కాగా ఈ సినిమాకు సంబంధించిన సెకండ్ ట్రైలర్ ను ప్రీ రిలీజ్ వేడుకలో రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ట్రైలర్ కట్ కు సంబంధించిన పనులు కూడా పూర్తయినట్లు సమాచారం. మైథలాజికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రభాస్ రాముడి పాత్ర పోషించగా.. కృతిసనన్ సీతగా కనిపించనుంది. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ లంకాధిపతి రావణాసురుడుగా కనిపించనున్నాడు. రెట్రో ఫైల్స్, టీ సిరీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాకు దాదాపు రూ.500 కోట్లు ఖర్చయింది. ఇక ఇప్పటికే ప్రొడ్యూసర్లకు థియేట్రికల్, నాన్ థియేట్రికల్ రూపంలో మొత్తం ముట్టాయని తెలుస్తుంది.

## రెండు వారాలు తిరక్కముందే ఓటీటీలోకి మెన్ టూ సినిమా.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?





ప్రస్తుతం ఓటీటీల కాలం నడుస్తుంది. వందల కోట్లు కొల్లగొట్టిన సినిమాలు సైతం నాలుగు వారాల్లోనే ఓటీటీలోకి దర్శనమిస్తున్నాయి. ఇక డిజాస్టర్ సినిమాలైతే పట్టుమని పదిహేను రోజులు కాకముందే సందడి చేస్తున్నాయి. ఓటీటీ సంస్థలు కూడా డిజాస్టర్ అయిన సినిమాలను తొందర స్ట్రీమింగ్ చేసేందుకు మేకర్స్ కు మంచి డీల్స్ ఆఫర్ చేస్తున్నాయి. ఇక నష్టాల్లో కొంచెం అయినా భారం తగ్గుతుందని నిర్మాతలు కూడా ఓటీటీ సంస్థలిచ్చే ఆఫర్ లకు టెంప్ట్ అయిపోతున్నాయి. తాజాగా మరో సినిమా పట్టుమని పది రోజులు కూడా పూర్తి కాలేదు విడుదలై.. అప్పుడే ఓటీటీ డేట్ ను ప్రకటించేసింది. బ్రహ్మాజీ, నరేష్ అగస్త్య, మౌర్య సిద్ధవరం, ప్రియాంక శర్మ ప్రధాన పాత్రల్లో నటించిన మెన్ టూ సినిమా గతవారం ప్రేక్షకులు ముందుకు వచ్చింది. రిలీజ్ కు ముందు ప్రమోషన్లు గట్రా చేయకపోవడంతో సినిమా విడుదలైన విషయమే సగం జనాలకు తెలియకుండా వెళ్లిపోయింది. దానికి తోడు చూసిన వారు కూడా నెగెటీవ్ రివ్యూలు ఇవ్వడంతో రెండో రోజు నుంచే సినిమా తేలిపోయింది. పురుషుల కష్టాలపై రూపొందిన ఈ సినిమాకు శ్రీకాంత్ జీ రెడ్డి దర్శకత్వం వహించాడు.

# గుండెపోటుతో
# కన్నడ నటుడు హఠాన్మరణం



బెంగళూరు: కన్నడ సినీ పరిశ్రమలో మరో విషాద ఘటన చోటుచేసుకుంది. కన్నడ నటుడు నితిన్ గోపి గుండెపోటుతో హఠాన్మరణం పాలయ్యాడు. ఛాతిలో నొప్పిగా ఉందన్న ఆయనను కుటుంబసభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా చికిత్సకు స్పందించలేదు. దాంతో ఆయన అప్పటికే మృతిచెందారని వైద్యులు తెలిపారు. దాంతో బెంగళూరులోని ఇట్టెమడులోగల ఆయన స్వగృహానికి నితిన్ గోపి మృతదేహాన్ని తరలించారు. ప్రస్తుతం నితిన్ గోపీ వయసు 39 ఏళ్లు. ఆయనకు ఇంకా వివాహం కాలేదు. ఆయన బాల్యంలో ఉన్నప్పుడు లెజెండరీ హీరో డాక్టర్ విష్ణువర్ధన్‌తో కలిసి 'హలో డాడీ' సినిమాలో ఆయన కొడుకుగా నటించాడు. ఆ సినిమా నితిన్ గోపికి జాతీయ స్థాయిలో మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆ సినిమా ఇచ్చిన ఫేమ్‌తో కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఆయన చాలా సినిమా అవకాశాలు వచ్చాయి. పలు సీరియల్స్‌లో కూడా ఆయన నటిస్తున్నారు.

## నిఖిల్ కొత్త సినిమాకు
## బింబిసార రచయిత మార్పులు



నిఖిల్ లైనప్ చూస్తుంటే ముచ్చటేస్తుంది. సినిమా సినిమాకు వేరియేషన్ చూపిస్తూ అటు ఫ్యాన్స్ ను ఇటు ప్రేక్షకులను తెగ ఆకట్టుకుంటున్నాడు. కార్తికేయ-2తో పాన్ ఇండియా రేంజ్ లో మార్కెట్ సంపాదించుకున్న నిఖిల్.. తన నెక్ట్స్ సినిమాలు కూడా అదే రేంజ్ లో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నాడు. నిఖిల్ లైనప్ చూస్తుంటే ముచ్చటేస్తుంది. సినిమా సినిమాకు వేరియేషన్ చూపిస్తూ అటు ఫ్యాన్స్ ను ఇటు ప్రేక్షకులను తెగ ఆకట్టుకుంటున్నాడు. కార్తికేయ-2తో పాన్ ఇండియా రేంజ్ లో మార్కెట్ సంపాదించుకున్న నిఖిల్.. తన నెక్ట్స్ సినిమాలు కూడా అదే రేంజ్ లో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నాడు. ఈ మధ్యే విడుదలైన స్పై టీజర్ చూస్తుంటే అది వేరే లెవల్ సినిమా అని స్పష్టమవుతుంది. అదే విధంగా రెండు వారాల క్రితం రిలీజైన టైటిల్ గ్లింప్స్ తోనే ది ఇండియన్ హౌజ్ పై తిరుగులేని అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఇలా ప్రతీ సినిమా నిఖిల్ మార్కెట్ ను పెంచేలానే కనిపిస్తున్నాయి. ఇక ఇప్పటివరకు ఒక్క లెక్కైతే నిన్న ప్రకటించిన స్వయంభు ప్రేక్షకుల్లోనే కాదు సినీ సెలబ్రెటీలు సైతం అమితాసక్తి క్రియేట్ చేసింది. ఈ సినిమాలో నిఖిల్ యుద్ధ వీరుడుగా కనిపించనున్నాడు. ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ కు తిరుగులేని రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ సినిమాను భరత్ కృష్ణమాచారి అనే కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్నాడు. ఆయన తమిళంలో పలు సినిమాలకు రచయితగా పనిచేశాడు. ఈ సినిమాతో మెగాఫోన్ పట్టనున్నాడు. కాగా ముందుగా ఈ కథను చోళుల నేపథ్యంలో రాసుకున్నాడట. అయితే ఇటీవలే వచ్చిన పొన్నియన్ సెల్వన్ కూడా చోళుల గురించి ఉండటంతో ఈ కథపై మళ్లీ వర్క్ చేశారట. బింబిసార రచయిత వాసుదేవ్ సహకారంతో స్క్రిప్ట్ లో పలు చేంజేస్ చేశారట. ముందుగా అనుకున్నట్లు చోళుల కనెక్షన్ తీసేసి.. పూర్తిగా ఫిక్షనల్ స్టోరీగా మార్చినట్లు సమాచారం. పక్కాగా స్క్రిప్ట్ ను సిద్ధం చేసుకున్నాకే సినిమాను ప్రకటించారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది.

## వినోదాత్మకంగా
# వెడ్డింగ్ డైరీస్



అర్జున్ అంబటి, చాందిని తమిళరసన్ జంటగా నటిస్తున్న చిత్రం 'వెడ్డింగ్ డైరీస్'. వెంకటరమణ మిద్దె స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'వినోదంతో కూడిన ప్రేమకథ ఇది. రీసెంట్ అండ్ రీస్టార్ట్ అనేది ఈ చిత్రం ట్యాగ్‌లైన్. పెళ్లి తరువాత ప్రేమ తగ్గిపోతుందా? అనే కాన్సెప్ట్ ఆధారంగా రూపొందిస్తున్న ఈ లవ్‌స్టోరీలో ప్రతీ అంశం ఆసక్తికరంగా ఉంటుంది' అన్నారు. చమ్మక్ చంద్ర, జయలలిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: మదీన్ ఎస్‌కే.

# ఫ్లెక్సీ ల పై నిషేధం ఉన్నట్టా లేనట్టా.?

## -ఫ్లెక్సీలు లేకుంటే పాలకులకు విలువ తెలియదా.?

- మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలకు విలువ లేదా.?
- ప్రజా ప్రతినిధులే ఫ్లెక్సీల నిషేధాన్ని ఉల్లంఘిస్తున్నారు
- ఫ్లెక్సీలు లేనిది పండుగ లేదు, పుట్టినరోజు లేవు, ప్రారంభోత్సలేవు, మీటింగ్లు అసలే లేవు
- పర్యావరణానికి హాని చేస్తున్న ప్రజా ప్రతినిధులు
- నిషేధం ఉన్న ఎక్కడ చూసినా ఫ్లెక్సీ లే, నిషేధం ఉత్తిత్తేనా
- మున్సిపల్ శాఖ మంత్రి ఆదేశాలు నీటి మూటలేనా, అమలు ఎక్కడ.?




(ఆర్ కె- ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)



తెలంగాణ వ్యాప్తంగా ఫ్లెక్సీలు ఎక్కడా వేయరాదని దానితో పర్యావరణం దెబ్బతింటుందని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ లెక్చరర్ ఇచ్చి మరి నిషేధ ఆదేశాలు జారీ చేశారు. కానీ ఫ్లెక్సీలు నిషేధం ఎక్కడ అమలు కావడం లేదన్న విషయం మున్సిపల్ శాఖ మంత్రి కి తెలిసి కూడా మౌనం వహించడం వెనక అంతర్యమేమిటి.?

గ్రేటర్ హైదరాబాదులో అధికార పార్టీ నాయకులు విచ్చలవిడిగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రజలకు రోడ్లపై ఇబ్బంది కలిగిస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఎవరైనా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే వాళ్ళపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన అధికార పార్టీ నాయకులే అసలు కేటీఆర్ ఆదేశాలను లెక్క చేయడం లేదు. ఎక్కడ చూసినా ఫ్లెక్సీ లే మరి చలాన్లు వేయవలసిన మున్సిపల్ శాఖ అధికారులు ఎక్కడ పోయారు కనీసం ఫ్లెక్సీలను కూడా తొలగించలేక నెలల కొద్ది ప్రజలకు దర్శనమిస్తున్నాయి అయినా మున్సిపల్ శాఖ అధికారులు కలిసి చలనం లేకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే అధికారులు చూసి చూడనట్టుగా ఉంటున్నారని స్వయాన మంత్రి కేటీఆర్ ఎవరైనా సరే ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పిన మున్సిపల్ శాఖ అధికారులు అధికార పార్టీ నాయకులపై చర్యలు కాదు కదా కనీసం ఫైన్ కూడా వేయకుండా వారికి వత్తాసు పలుకుతున్నారంటే అధికార పార్టీ నాయకులు అంటే మున్సిపల్ అధికారులకు ఎందుకంత భయం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఫ్లెక్సీ ల వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని



పర్యావరణానికి హాని అని తెలిసి కూడా ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు పారేయడం వల్ల జంతువులు వాటిని తినడం వాటి వల్ల ఎన్నో ప్రమాదకరమైన వ్యాధులు, వాతావరణం కాలుష్యం, ఎన్నో సమస్యలు వాటిపల్ల వస్తున్నాయని ప్రభుత్వం నిషేధించిందా లేక ఒట్టి మాటలేనా.? మంత్రులు, ఎమ్మెల్యేలు చిన్నస్థాయి నాయకులు ఫ్లెక్సీలు లేనిదే వాళ్ల కార్యక్రమాలు నిర్వహించుకోవడంలేదని లేకుంటే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోకుంటే వీళ్ళు నాయకులు కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఈ ఫ్లెక్సీలపై కఠిన నిర్ణయం తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఫ్లెక్సీల ఏర్పాటు చేసిన నాయకులపై ప్రభుత్వము కఠిన చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఇంటికో ఫ్లెక్సీ కనపడుతుందని ఫ్లెక్సీలు కట్టినంత మాత్రాన రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు అవుతారా.? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఒకప్పుడు ప్రజలకు సేవ చేయాలని నాయకులు ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకునే వాళ్ళని ఇప్పుడు ఫ్లెక్సీలతో కాబోయే నాయకులం అని వాళ్ల ముఖాలను సెక్సీలో వేసుకొని ప్రజలకు పరిచయాలు చేసుకుంటున్నారని ప్రజలతో సత్సంబంధాలు లేకుండా ఇప్పుడున్న రాజకీయ నాయకులు అంటి ముట్టనట్టుగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొని బస్తీలలో రోడ్లపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకొని మేము నాయకులమని గొప్పలు చెప్పు కోవడానికి ఈ ఫ్లెక్సీలను వాడుతున్నారని ఈ ఫ్లెక్సీల వల్ల చాలా ప్రమాదం ఉందని ఇప్పటికైన ప్రభుత్వము అధికారులు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

### ఇసుక మాఫియా లో నాయకుల, అధికారుల హస్తం
### ఇసుక మాఫియా తో కోట్లు గడిస్తున్న అక్రమార్కులు





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ ఓ ఆలయ సమీపంలో జోరుగా ఇసుక డంపు డంపు చేసిన ఇసుకను వివిధ పట్టణాలకు తరలింపు అధిక రేట్లకు విక్రయింపులు బోధన్ తో పాటు చుట్టుపక్క గ్రామాల్లో ఇసుక మాఫియా దారులు రెచ్చిపోతున్నారా.? పగలు రాత్రి అనే తేడా లేకుండా భారీగా ఇసుక తరలిస్తున్న నిద్రమత్తులో రెవిన్యూ ,ఇతర అధికారులు ప్రతిరోజు రాత్రిపూట నిజాంబాద్ తో పాటు వివిధ పట్టణాలకు టిప్పర్ల ద్వారా భారీగా అధికలోడుతో ఇసుక మాఫియాధాలు ఇసుక బ్రోకర్లే అందరికీ ముడుపులు అందజేత అధికారుల నుంచి పాత్రికేయుల వరకు భారీగా ముడుపులు విషయం బయటపకుండా ఇసుక తరలింపు ఇసుక త్రవ్వకాలు బోధనలో, కొంతమంది చుట్టుపక్క గ్రామాల్లో ఇసుక మాఫియాకు పాత్రధారులు ,సూత్రధారులు వారం లేక ప్రతినెలా అధికారులకు పాత్రికేయులకు భారీగా ముడుపులు అంద చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక వారికి అడ్డు అదుపు ఎవరు జోరుగా ఇసుక తరలింపు, విక్రయాలు భారీగా సొమ్ము చేసుకుంటున్నా వైనం. ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా జోరుగా ఇసుక తరలింపు అధికలోడుతో తరలిస్తున్న సంబంధిత శాఖ అధికారులు నిద్రమత్తులో ఉన్నారంటూ ప్రజలా ఆరోపణలు ఉన్నాయి. షాక్కర్ నగర్ లో ప్రధాన వ్యక్తులు ఇసుక డంపు చేసి వాటిని ఇతర చోట్లకు తరలింపు విక్రయాలు

### బోధన్ పట్టణంలో..

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంతోపాటు చుట్టుపక్క గ్రామాల్లో ఉన్న మంజీరా సరిహద్దు ప్రాంతాల నుంచి ఇస్కా ప్రతిరోజు ఇసుక మాఫియాదారులు ,ఇసుక బ్రోకర్ల ద్వారా ట్రాక్టర్లు జెసిబిల ద్వారా వివిధ పట్టణాలు వివిధ గ్రామాలకు ఇసుక అవసరం ఉన్నవారికి ఇసుక తరలిస్తూ భారీగా ఇసుక మాఫియాధాలు సొమ్ము చేసుకుంటూ వాల్టా చట్టం కు తూట్లు పొడుస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇసుక మాఫియా ప్రతిరోజు మూడు పువ్వులు ఆరుకాయలుగా జరుగుతున్నప్పటికీ వీటిపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోగా ఇసుక మాఫియా దారులు ఇచ్చే మాముల మత్తులో మునిగి అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో నర్సాపూర్ గ్రామ సమీపంలోని ఆలయ సమీపంలో కొంతమంది ఇసుక మాఫియా దారులు ఇసుకను డంపు చేశారు ఈ డంపు చేసిన ఇసుకను వివిధ పట్టణాలు వివిధ పల్లెలకు ఇసుక అవసరం ఉన్నవారికి భారీరేట్లతో విక్రయాలు చేస్తూ ప్రజలకు నిలువునా ముంచుతున్నారు అనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. బోధన్ కు చెందిన కొంతమంది ప్రధాన వ్యక్తులు ఇసుక బ్రోకర్లు ,ఇసుక మాఫియా దారుల అవతారం ఎత్తి ఏ కాలానికి ఆ గొడుగు అన్న చందంగా ఎవరు లైన్లో ఉంటే వారికి వత్తాసు పలుకుతూ, మా వెనుక ప్రధాన బడాబాబులు ఉన్నారంటూ కొంతమందికి భయభ్రాంతులకు గురి చేస్తూ, సంబంధిత శాఖ అధికారులకు మచ్చిక చేసుకుని ఒకవేళ వినకపోతే వారిపై వేటు వేయడానికి కూడా వెనకంజ వేయకుండా నెలనెలా లేక వారం వారం వారికి ముడుపులు భారీగా ఇస్తూ ఇసుక వ్యాపారం జోరుగా చేస్తున్నారని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇసుక తరలింపులో భాగంగా ఏదైనా ప్రాబ్లం వస్తే ఈ ఇసుక బ్రోకర్లు ఇసుక మాఫియా దారులు దాన్ని చూసుకుంటారని చందంగా ఈ ఇసుక తరలింపు జోరుగా కొనసాగుతుందని విమర్శలు సర్వత వినిపిస్తున్నాయి. ఇకపోతే సాలూర మండల రెవెన్యూ కార్యాలయం నుంచి, చెక్పోస్టు సమీపం నుంచి, బైపాస్ మీదుగా లేక పోలీస్ స్టేషన్ కు ఎదురుగా ఇసుక ప్రతిరోజు పగలు రాత్రి అని తేడా లేకుండా జోరుగా తరలిస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వెనక అంతరం ఏమిటని మాముళ్ల మత్తులో మునుగుతున్నారు అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. బోధన్ పట్టణంలోని కొంతమంది ఇసుక మాఫియా దారులు ఇతర మండలంలో ఉన్న ఇసుక మాఫియా దారులు మంజీరా సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న గ్రామాల నుంచి ప్రతిరోజు ఇసుక పగలు రాత్రి అనే తేడా లేకుండా వే బిల్లులు లేకుండా అధికలోడుతో తరలిస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాలురా చెక్పోస్ట్ సమీపంలో ఉన్న మంజీరా సరిహద్దు ప్రాంతం తో పాటు హుంసా మందారనా, కండ్గాం, సిద్దాపూర్, తో పాటు పలు మందిర సరిహద్దు ప్రాంతంలో ఉన్న గ్రామాలనుంచి ప్రతిరోజు ఇసుక తరలించడం వల్ల రోడ్డు ధ్వంసం అవుతున్నాయని ప్రజలకు కంటికి కునుకు లేకుండా పోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోధన్ పట్టణంలోని ఓ బడా అధికారితో పాటు చోట అధికారితో పాటు సాలూరులోని ఉన్న సంబంధిత శాఖ అధికారులు కూడా ఇసుక మాఫియా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కేవలం వారిచే భారీ ముడుపుల మత్తులో మునుగుతున్నారని ప్రజలు మండిపడుతున్నట్టు సమాచారం. వీరి వద్దకు అదేవిధంగా కొంతమంది పాత్రికేయులు మీడియా విలేకరులతో పాటు ఇతరులకు కూడా భారీగా మూడు పూలు ఇస్తున్నారనే విమర్శలు సర్వోత్తరా వినిపిస్తున్నాయి, వీరి వద్దకు ఇసుక బ్రోకర్లు ,ఇసుక మాఫియాధాలు వెళ్లి వారం వారం లేక నెల భారీగా ముడుపులు ఇస్తున్నారని, దీంతో ఇసుక మాఫియా దారులు రెచ్చిపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎవరైనా టిప్పర్ల యజమానులు అదేవిధంగా ట్రాక్టర్ల యజమానులు ఇసుక తరలించాలంటే ముందుగా ఇసుక బ్రోకర్లు, ఇసుక మాఫిదాలకు కలవాల్సిందే వీరికి కలిస్తేనే అన్ని సెటిల్మెంట్ అవుతాయని ఆరోపణలు సర్వ త్రావిపిస్తున్నాయి. ప్రతిరోజు రాత్రి పూట పది గంటల తర్వాత ఇసుక అధిక లోడుతో టిప్పర్ల ద్వారా నిజాంబాద్ తో పాటు ఆర్మూర్తో పాటు ఇతర పట్టణాలకు తరలిస్తున్నప్పటికీ వీటి పై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇసుక మాఫియాధాలు ఇసుక బ్రోకర్ పై చర్యలు తీసుకొని వాల్టా చట్టడానికి తూట్లు పో దవకుండా ఇసుక తరలింపు ఆపాలని ప్రజలు కోరుతున్నారు.

### భారీగా అక్రమ ఇసుక డంపింగ్..

గత వారం రోజుల నుంచి బోధన్ పట్టణం నుంచి ఎడపల్లి వెళ్లే ప్రధాన రహదారి పక్కనున్న వో ఆలయం వద్ద నర్సాపూర్ సమీపంలో కొంతమంది ఇసుకను భారీగా డంపు చేశారు, డంపు చేసిన ఇసుకను రాత్రిపూట ఇసుక అవసరం ఉన్నవారికి లేదా వివిధ పట్టణాలకు అధికరేట్లతో విక్రయిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ గ్రామ సమీపంలో కొంతమంది బడా బాబులు ఉండగానే ఇసుక డంప్ చేసి, డంపు చేసిన వాటిని అధిక రేట్లతో విక్రయాలు చేస్తున్నారని ప్రధాన అనుమానాలు. విమర్శలు వినిపిస్తున్నాయి. వీటిపై చర్యలు తీసుకోవాల్సిన చెందిన వివిధ శాఖలకు చెందిన అధికారులపై ఇసుక మాఫియాను కట్టడి చేయడంలో ఏమైనా ఒత్తిడిలు ఉన్నాయా? లేక భారీగా ముడుపులు అందడం వలనే నిర్లక్ష్యం చేస్తున్నారా అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు దీన్ని క్లారిఫికేషన్ చేయాల్సిన బాధ్యత వివిధ శాఖకు చెందిన అధికారుల మీద ఉందని ప్రజలు కోరుతున్నారు.

## జీవో 58, 59 గడువు పొడిగించండి : ఎం ఆర్ శ్రీనివాసరావు

### తీవ్ర ఎండల కారణంగా ప్రజలు అప్లై చేసుకోలేదు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి ప్రజల పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని జీవో నంబర్ 58 59 గడువు ను తెలంగాణ ప్రభుత్వం పొడిగించాలని టిపిసిసి సెక్రెటరీ ఎం ఆర్ శ్రీనివాసరావు కెసిఆర్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 120 గజాల లోపు ఉన్న ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించుకోవడం కోసం మే 31 వ తారీకు వరకు అవకాశం కల్పించిందని కొంతమంది అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా, ఎండల తీవ్రత దృష్ట్యా , ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వము పెట్టిన మే 31 కటాఫ్ టైం వరకు కొంతమంది మీ సేవలో స్లాట్ నమోదు చేసుకోలేకపోయారు. మీ సేవలో వారి వివరాలు వారి డాక్యుమెంట్లు వివరాలు నమోదు చేసుకోలేకపోయారని సర్వర్ సమస్యలు కూడా ఏర్పడ్డాయని కావున 58 59 జీవో ను మరొక 30 రోజులపాటు కొనసాగింపు చేయాలని ప్రభుత్వాన్ని కోరతామన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలను తమరి నోటీసులో ఉంచి తమరు పెద్ద మనసుతో మరొక 30 రోజుల గడువు పొడిగించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇది చివరి అవకాశం గా 30 రోజులు పాటు గడువు పొడిగించాలన్నారు.

## ఒడిశా రైలు ప్రమాద మృతుల కుటుంబాలకు మంత్రి కేటీఆర్ సంతాపం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఒడిశా రైలు ప్రమాద ఘటనపై తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఆ దుర్ఘటనలో 233 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన షాక్ వ్యక్తం చేశారు. రైలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. ప్రమాద బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. రైలు ప్రమాదాన్ని నివారించే యాంటీ కొలిజన్ డివైస్‌లు ఏమైనట్లు మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. ప్రమాద తీవ్రత చాలా ఊహించని రీతిలో ఉందని, ఈ విషాదం జరగాల్సింది కాదు అని ఆయన తన ట్విట్టర్‌లో తెలిపారు.

## తెలంగాణ ఉద్యమంలో ఇలాంటివి చాలా చూశా..
## నోటీసులకు భయపడను: బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** రోజుకు రూ.2 కోట్ల ఆదాయం వచ్చే ఓఆర్ఆర్ టోల్ గేటు కాంట్రాక్టును రూ.66 లక్షలకు ఎందుకు కట్టబెట్టారని ప్రశ్నించినందుకు తనకు నోటీసులు జారీ చేశారని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఇలాంటివి చాలా చూశానని చెప్పారు. ఈ రోజు వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో తిరుమల శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. తర్వాత ఆలయం బయట మీడియాతో మాట్లాడారు."తెలంగాణ ఆస్తులకు నష్టం జరుగుతున్నప్పుడు.. ప్రజల గొంతుకగా మాట్లాడాను. నోటీసులిస్తేనో, కేసులు పెడితేనో ఎవ్వరూ భయపడరు. రోజుకు రూ.2 కోట్ల ఆదాయం వచ్చే ఓఆర్ఆర్ టోల్ గేటు కాంట్రాక్టును రూ.66 లక్షలకు ఎందుకు కట్టబెట్టారని ప్రభుత్వాన్ని ప్రశ్నించాను. అంతే తప్పు.. నేనెవరినీ వ్యక్తిగతంగా దూషించలేదు" అని అన్నారు."తెలంగాణ ఉద్యమంలో పని చేసిన నాలాంటి వ్యక్తికి కోర్టులు, నోటీసులు కొత్త కాదు. 'ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేంగే' అని ఆనాడే చెప్పిన వాళ్లం. ఐఆర్బీ సంస్థ నన్ను ఇబ్బంది పెట్టలేదు. కోర్టు కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటాం" అని రఘునందన్ తెలిపారు.

## ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు:గడ్డం సాయికిరణ్

- కుటుంబ పాలనతో దాచుకొని దోచుకున్నందుకా ఉత్సవాలు



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రం సిద్ధించి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల లో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ డీమార్ట్ వద్ద టి ఆర్ వై ఎఫ్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి ఆర్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సాయి కిరణ్ విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం ఎందరో అమరులు తమ ప్రాణాలను బలిదానం చేశారని విద్యార్థులు యువకులు నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మా బతుకులు బాగుపడతాయని తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన యువత ఉద్యోగాలు లేకుండా నిరుద్యోగులై ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తున్న యువకులకు కెసిఆర్ ప్రభుత్వం ఏమి చేసిందని దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నారని తెలంగాణ వచ్చి 9 సంవత్సరాలు గడిచి పదవ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న సందర్భంలో తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను జరపడం ఒకింత సంతోషం గాను ఒకింత దుఃఖంతో ఉండే పరిస్థితి ఉందన్నారు. ముఖ్యమంత్రి అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, మూడు ఎకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, బీసీ కార్పొరేషన్ నిధులు, కేజీ నుండి పీజీ విద్య, గిరిజన బంధు మరెన్నో హామీలు ఇచ్చి 9 ఏండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు కేవలం కమీషన్ల మీద, అవినీతి ఆదాయం మీద, కుటుంబ ఎదుగుదల మీద పెట్టిన శ్రద్ధ రాష్ట్ర ప్రజలపై లేదని అన్నారు..మరి ముఖ్యంగా ఉప్పల్ నియోజకవర్గంలో నీటి, వాయు, భూగర్భ జలాల కాలుష్యం వంటివి అనూహ్యంగా పెరుగుతున్న కారణంగా ప్రజలు పలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని వీటిపై దృష్టి పెట్టని ప్రభుత్వం కేవలం కొత్త కొత్త నిర్మాణాలు చేపడితే మాత్రమే అభివృద్ధి జరిగింది అనుకోవడం కాకుండా ప్రజల ఆరోగ్యం కూడా అభివృద్ధిలో భాగమని తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గంలో సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని గడ్డం సాయికిరణ్ తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588